మనం

వరంగల్ అర్బన్ | వరంగల్ రూరల్ | జనగామ | జయశంకర్ | మహబూబాబాద్

గురువారం | 4 | జనవరి | 2018 | పేజీలు : 16

చదువుతో పాటు ఆరోగ్యంగా ఉండాలి


- కేజీబీవీలు దేశంలోనే ఆదర్శం
- వేడి నీళ్లు అందించాలని అధికారులకు ఉపముఖ్యమంత్రి కడియం



సమావేశంలో మాట్లాడుతున్న ఉపముఖ్యమంత్రి కడియం

వరంగల్‌రూరల్‌జిల్లాప్రతినిధి,మనంన్యూస్ :

విద్యార్థులు చదువు తోపాటు ఆరోగ్యంగా ఉండాలని ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి అన్నారు. బుధవారం వరంగల్‌రూరల్‌జిల్లాలోని పర్వతగిరి కస్తూర్బాగాంధీ గురుకుల పాఠశాలలోని విద్యార్థినీలకు ఉచితహెల్త్‌కిట్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు ఆరోగ్యకరంగా ఉండాలనే ఉద్దేశ్యంతో ఉచిత కిట్ల పంపీణీ కార్యక్రమం చేపట్టినట్లు వివరించారు. ఈకిట్‌లో 15 రకాల వస్తువులు ఉంటాయని అన్నారు.రాష్ట్రంలోని కేజీబీవీలు దేశంలోనే అత్యుత్తమంగా కొనసాగుతున్నాయన్నారు. వీటిని మరింత బలోపేతం కోసం ప్రభుత్వం సిద్దంగా ఉందన్నారు. రాష్ట్రంలోని ఎస్సీ, బిసి, మైనార్టీ పేద విద్యార్థుల మిగతా 2లో..



'మనం' దినపత్రిక క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఉపముఖ్యమంత్రి కడియం

కార్మికులే సమిధలు

- పేరుకే కార్మిక సంఘాలు
- ఇష్టారాజ్యంలో ఏజెన్సీ కాంట్రాక్టర్లు
- కార్మికశాఖ ఉన్నా లేనట్టే !
- జిల్లాలో పలు శాఖల్లో గందరగోళం

వరంగల్ అర్బన్ జిల్లా ప్రతినిధి, జనవరి 3, మనం న్యూస్ ః '' అండగా ఉండాల్సిన వారు, అండగా ఉన్నామని చెప్పుకునే వారు అందరూ అందరూ కుశలమే. ఎటు తిరిగీ సమిధలుగా మిగులుతుంది మాత్రం కార్మికులే''. జిల్లాలో కార్మికులు, కాంట్రాక్టు సిబ్బంది పక్షాన నిలువాల్సిన కార్మికశాఖ అధికారులు, ఉద్యోగ కార్మికుల హక్కుల కోసం ఉద్యమిస్తున్నామని చెప్పుకుంటున్న కార్మిక సంఘాలు నామమాత్రంగా మారాయి. దీంతో పలు ఏజెన్సీలు, కాంట్రాక్టర్ల ఇష్టారాజ్యానికి అడ్డూ అదుపులేకుండా పోతోంది. ఏజెన్సీల నిర్వాహణను పర్యవేక్షించి కార్మిక చట్టాలు అమలు జరిగేటట్లు చూడాల్సిన ఉన్నతాధికారులు నిమ్మకునీరెత్తినట్లుగా వ్యవహరించడమే కాకుండా ఏజెన్సీలకు కొమ్ముకాసున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఉద్యోగ, కార్మికుల హక్కుల కోసం ఉద్యమిస్తున్నామని నిత్యం జపం చేసే కార్మిక సంఘాలు, యూనియన్లు పలు శాఖలో ఉద్యోగ, కార్మికులు, కాంట్రాక్టు సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలపై స్పందించక పోవడం అనుమానాలకు తావిస్తోంది. నగరంలో మిగతా 2లో..

కమలం వర్సెస్ గులాబి

- కార్పొరేటర్ కోసం పోటీ
- ముమ్మర ప్రచారంలో నేతలు

వరంగల్, జనవరి 3, మనం న్యూస్ (బ్యూరో) ః నగరంలోని 44వ డివిజన్‌లో కార్పొరేటర్ స్థానాన్కి జరుగుతున్న భైఎలక్షన్ ప్రచారం ముమ్మరంగా సాగుతోంది. కమలం, గులాభి మధ్య హోరాహోరి పోటీ నెలకొంది. ఇరు పార్టీల నేతలు ముమ్మర ప్రచారంలో మునిగి తేలుతున్నారు. అధికార గులాభి పార్టీకి చెందిన అభ్యర్థి అనిశెట్టి సరితను సానుభూతి వరిస్తోందిని అందుకనుగుణమైన ప్రణాళికతో అధికార పార్టీ నేతలు ప్రణాళికలు రూపొందించి ముందుకుసాగిన విషయం విధితమే. అన్ని పార్టీలను ఒప్పించి అసలు పోటీనే లేకుండా ఏకగ్రీవం చేయాలని అధికార పార్టీ నేతలు, ప్రజాప్రతినిధులు తీవ్రకృషి చేసినప్పటికీ కమలం అభ్యర్థితో పాటు మరో నలుగురు స్వతంత్ర్య అభ్యర్థులు పోటీలో ఉన్న విషయం తెలిసిందే. దీంతో అధికార పార్టీ ఎత్తుగడ బెడిసికొట్టినట్లైంది. అసలు పోటీ అనుకున్న కాంగ్రెస్ మానవతా దృక్పథంతో పోటీ నుంచి తప్పుకుంది. టిడిపి కూడా ఇదే దారిలో అధకార పార్టీ అప్పిల్‌ను స్వాగతించింది. అయినప్పటికీ మిగతా 2లో..

BJP | TRS

ఏఎన్ఎంలకు రెక్కలు





- ఏఎన్ఎంలకు ద్విచక్రవాహనాలు
- రెక్కలు అనే నూతన పథకానికి శ్రీకారం
- సబ్సిడిపై ప్రభుత్వం అందజేత
- వాహనాల బుకింగ్ ప్రారంభం

వరంగల్‌రూరల్, జిల్లాప్రతినిధి, మనం న్యూస్; ఏఎన్ఎంలు సొంత వాహనాల పైసమయానికి డ్యూటీకి చేరుకునే రోజులు దగ్గరలో ఉన్నాయి. అంతేగాకుండా ప్రజలకు వైద్య సేవలు మరింత అందుబాటులోకి తీసుకొచ్చేలా వారికి వాహనాలు సమకూర్చలని రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ నిర్ణయించింది.

నూతన పథకానికి శ్రీకారం..

గ్రామీణ ప్రాంతాలు, తండాల్లో పనిచేసే ఏఎన్ఎంలు సమయానికి డ్యూటీకి వెళ్లాలంటే అష్టకష్టాలు పడాల్సిందే. బస్సులు, ఆటోలు సమయానికి మిగతా 2లో..

ఏఎన్ఎంలకు రెక్కలు

మొదటిపేజీ తరువాయి

లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉదయం 9గంటలకు విధులకు హాజరుకావాల్సి ఉండగా...ఒక్కోసారి డ్యూటీ ముగిసే సమయానికి వెళ్లే పరిస్థితులు కనిపిస్తున్నాయి.అయితే, ఇకపై అలాంటి సమస్యలు ఉండబోవని ప్రభుత్వం భరోసా ఇస్తుంది. ఏఎన్ఎంలకు టూవీలర్లు ఇచ్చేందుకు రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ రెక్కలు అనే నూతన పథకానికి శ్రీకారం చుట్టింది.

17కేంద్రాల్లో 200 పైగా మంది..

జిల్లా వ్యాప్తంగా ఉన్న 17 ఆరోగ్య కేంద్రాల్లో 200 లకు పైగా ఏఎన్ఎంలు విధులు నిర్వహిస్తున్నారు. అందులో ఒక్కో ఏఎన్ఎంకు 3నుంచి 4 గ్రామాలు ఉంటాయి. ఆయా గ్రామాల్లో తిరుగుతూ ప్రజలకు వైద్యసేవలు అందించడంతో పాటు వైద్య ఆరోగ్యశాఖ ప్రవేశపెట్టే పథకాలపై అవగాహన కల్పించాల్సి ఉంటుంది. అయితే ఇంతకాలం ఏఎన్ఎంలు తమ పరిధిలో ఉన్న గ్రామాల్లో తిరిగేందుకు వారి కుటుంబ సభ్యుల సహకారమో..లేక ఆటోలను ఆశ్రయించేవారు. అయితే రెక్కల పథకం అమలులో వారికి రవాణా సమస్యలు తీరనున్నాయి. ఇప్పటికే జిల్లాలో ఈ పథకం కింత 100కు పైగా మంది ఏఎన్ఎంలు వాహనాల బుకింగ్‌ను సైతం చేసుకున్నారు.

పథకం అమలు..

రాష్ట్రం వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ కమిషనర్, ఒక్కో ఏఎన్ఎంకు రూ, 10 వేల సబ్సిడీ అందిస్తున్నారు. టూవీలర్లు ఇచ్చేందుకు సుజుకి,యమహా, హీరోహోండా, టీవీఎస్ కంపెనీలు ముందుకురాగా..రుణ సౌకర్య కల్పించేందుకు బ్యాంకులు సిద్ధమయ్యాయి...దీంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడంతో ఏఎన్ఎంలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

కమలం వర్సెస్ గులాబి

మొదటిపేజీ తరువాయి

బీజెపి అభ్యర్థి పోటీలో ఉండటం, మరో నలుగురు స్వతంత్ర్య అభ్యర్థులు పోటీలో ఉండటంతో అధికార పార్టీకి పని పెట్టినట్లైంది. తగ స్థానిక ఎన్నికల్లో అధికార టిఆర్ఎస్‌కు ఇదే డివిజన్‌లో పోటీని ఇచ్చిన బీజెపి అభ్యర్థి మళ్లీ ఈ బైఎలక్షన్‌లో పోటీలో నలువడం అధికార పార్టీని కొంత కలవరపెడుతుందని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మారిన రాజకీయ సమీకరణల నేపథ్యంలో అధికార పార్టీకి ప్రతిష్టాత్మకంగా బైఎలక్షన్ ముందుకు వచ్చింది. అభివృద్ధిపై ఆరోపణలు నగరంలోని కాంగ్రెస్‌కు, టిఆర్ఎస్‌కు తీవ్ర స్థాయిలో జరిగాయి. కాంగ్రెస్‌కు సైతం కొత్త బలం (కొత్త నేతల చేరికతో) చేకూరింది. అయినప్పటికీ గత ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఈ డివిజన్‌లో పోటీ చేస్తే గెలిచే పరిస్థితి లేదనుకుందో ఏమో కానీ అధికార పార్టీ అఫ్లిన్‌ను స్వీకరించి పోటీ నుంచి తప్పుకుంది. ఇక ఇదే డివిజన్‌లో కాంగ్రెస్ కంటే బిజెపి కే గతంలో ఓట్లు ఎక్కువ రావడం, దీంతో ఈ ఎన్నికలో గెలుపు ఖాయమనే ధీమాతో బిజెపి ముందుకు సాగడం అధికార పార్టీలో అభద్రతాభావాన్ని కలిగిస్తోందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఈ ఇరు పార్టీలతో పాటు మరో నలుగురు పోటీలో ఉండటం కూడా అధికార పార్టీ నష్టమేననే విశ్లేషణలు వినిపిస్తున్నాయి. ఈ నలుగురు స్వతంత్ర్య అభ్యర్థులు పోటీలో ఉండటం బిజెపి అభ్యర్థికి ప్లెప్ అవుతుందని, అధికార పార్టీకే చెందిన ఓట్లు సైతం చీలి బిజెపి గెలుపు సుగమమం అవుతుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. దీంతో అధికార పార్టీ ఏకగ్రీవం కోసం చేసిన ప్రయత్నాలు ఫలించకపోవడం, పోటీగా గతంలోనే పోటీ చేసిన బిజెపి అభ్యర్థి ప్రత్యర్థిగా నిలువడం అధికార టిఆర్ఎస్ పార్టీకి బైఎలక్షన్ పరీక్షగా మారిందనడంలో సందేహం లేదు.

చదువుతో పాటు ఆరోగ్యంగా ఉండాలి



మొదటిపేజీ తరువాయి

కోసం తెంగాణ ప్రభుత్వం కేజి నుండి పిజి వరకు ఉచిత విద్య అందివడం కోసం, 544 (కెజిబివి) కొత్త గురుకుల విద్యాలయాలను ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రభుత్వం పాఠశాలలో సుమారు 8లక్షల మంది పేద, మధ్య తరగతి విద్యార్థులు నాణ్యమైన విద్యను అభ్యసిస్తున్నారని వీరికి విద్యతో పాటు, ఆరోగ్య భద్రత, పౌష్టిక ఆహారం, మౌళిక సదుపాయాలపై ప్రత్యేక శ్రద తీసుకుంటున్నట్లు తెలిపారు.దాంతో పాటు వారం రోజుల్లో సోలార్‌పినిసింగ్ ఏర్పాటు, టివి, మరో ఆర్‌వోఆర్‌ప్లాంట్ ఏర్పాటు చేస్తానని హామీనిచ్చారు. తెలంగాణ రాష్ట్రం బంగారు తెలంగాణ కావాలంటే మానవవనరులతోనేని, అది విద్యార్థుల వల్లనే సాధ్యమవుతుందన్నారు. అందుకు విద్యార్థులు శ్రద్ధతో చదివి ఉన్నత స్థాయికి ఎదగలన్నారు. దాంతో పాటు ఈ ఏడాది నూతన సంవత్సర కానుకగా అన్ని గురుకులాల్లో ఒకే రకమైన భోజనపట్టికను అమలు చేస్తున్నామని వెల్లడించారు. ఉదయం 6 గంటలకు పాలు, ఆ తర్వాత అల్పాహారం, మధ్యాహ్నం భోజనం, సాయంత్రం అల్పాహారం, రాత్రి భోజనం అందిస్తున్నామని చెప్పారు. నెలకు నాలుగుసార్లు చికెన్, రెండుసార్లు మటన్, ప్రతిరోజు గుడ్డు, నెయ్యి కూడా పెడుతున్నట్టు వివరించారు. శాస్త్రీయంగా పోషకవిలువలు కూడిన భోజనాన్ని విద్యార్థులకు అందజేస్తున్నట్లు తెలిపారు. పదోవత రగతి తరగతి పరీక్షలను దృష్టిలో పెట్టుకుని మంచిగా చదువుకోవాలని హితభోద చేశారు. అంతేగాకుండా తన స్వగ్రామం కావడంతో చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేశారు.

కష్టపడి చదివితేనే నేను ఈరోజు ఈస్థాయిలో ఉన్నానని విద్యార్థులకు వివ రించారు. ఈకార్యక్రమంలో ఎమ్మె ల్యే అరూరి రమే ష్, జాయింట్ కలెక్టర్ హరిత, ఆర్‌డివో మహేం దర్‌జీ, డిఈవో నారాయణరెడ్డి, ఎంపీపీ రంగుర జిత, వర్ధన్నపేట ఎంపీపీ మార్నెని రవీందర్‌రావు, జడ్పీటీసీ మాదాసి శైలజ, సర్పంచ్ గొనె విజయ, తహశీల్దార్ పవన్‌కుమార్, ఎంపి డివో కృష్ణయ్య, ఎంఇవో ఆజీమ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

'మనం' క్యాలెండర్ ఆవిష్కరణ

ఆవిష్కరించిన ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి

హన్మకొండ టౌన్, జనవరి 3, మనంన్యూస్: 'మనం' తెలుగు దినపత్రిక 2018 క్యాలెండర్‌ను ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి ఆవిష్కరించారు. ఎంతో అందంగా అనేక అంశాలతో రూపొందించిన 'మనం' తెలుగు దినపత్రిక యాజమాన్యం, సిబ్బందిని అభినందించారు. బుధవారం తన నివాసంలో 'మనం' దినపత్రిక వరంగల్ అర్బన్ జిల్లా సిబ్బంది కలిసారు. ఈ సందర్భంగా కడియం శ్రీహరి చేతుల మీదుగా 2018 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించి పత్రిక నాణ్యతను ప్రశంసించారు. కొత్త తరహా వార్తలతో రాష్ట్ర ప్రజలను ఆకర్షించేలా అనతికాలంలోనే ప్రజాధరణ పొందిన పత్రిక 'మనం' దినపత్రికగా ఆయన పేర్కొన్నారు. కీలకమైనటువంటి వార్తసేకరణలో 'మనం' సిబ్బంది అంకితభావంతో పనిచేస్తున్నారని కితాబిచ్చారు. రానున్న కాలంలో మరింత అభివృద్ధి దిశగా 'మనం' దినపత్రిక ముందుకు సాగాలని వారు ఆకాంక్షించారు.

ఇప్పటికే అనేక అంశాలను మిళితం చేస్తూ ప్రభావిత వార్తలను 'మనం' దినపత్రిక అందిస్తోందని అభినందించారు. సోషల్‌మీడియా విస్తృతంగా చలామణిలో ఉందని, నేడు పత్రికలు సైతం విస్తారంగా పెరిగిపోయాయని, వీటన్నింటి పోటీలో 'మనం' దినపత్రిక అనతికాలంలోనే గుర్తింపు పొంది రాణించడం పత్రిక యాజమాన్యం, సిబ్బంది కృషికి నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో 'మనం' దినపత్రిక వరంగల్ జిల్లా బ్యూరో చీఫ్ ఎం.రజనీకాంత్, వరంగల్ ఎసిఎం మట్టెవాడ సురేందర్, హన్మకొండ ఆర్‌సి అంకేశ్వరపు కొమ్మాలు తదితరులు పాల్గొన్నారు.

కార్మికులే సమిధలు

మొదటిపేజీ తరువాయి

పలు శాఖల్లో కార్మిక చట్టాలు నిర్లక్షనీయంగా కాలరాయబడుతున్నాయి. ఏజెన్సీ, కాంట్రాక్టర్ల తీరుతో పలు శాఖలలో సిబ్బంది రోడ్డున పడుతున్నారు. ఉదాహరణకు నగరంలోని చందాకాంతయ్య మెమోరియల్ ప్రసూతి ఆసుపత్రి(సికెఎం)లో 50 ఏండ్లు నిండాయనే నేపంతో ఏజిల్ ఏజెన్సీ కాంట్రాక్టర్ ఐదుగురు సానిటేషన్ సిబ్బందిని నిబంధనలకు విరుద్ధంగా తొలగించారు. ఇదే ఏజెన్సీ హన్మకొండలోని ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిలో మరో ఇద్దరు సిబ్బందిని తొలగించారు. ఏజిల్ ఏజెన్సీ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తోందని అనేక సార్లు కార్మికశాఖకు విన్నవించినప్పటికీ ఎలాంటి ప్రయోజనం లేకపోవడం గమనార్హం. గతంలో మనస్థాపం చెందిన ఓ సిబ్బంది కుటుంబంలో ఒకరు చనిపోయిన సందర్భం కూడా ఉందని బాధిత సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్వయంగా జిల్లా కలెక్టర్‌కు విన్నవించినా ఏజిల్ ఏజెన్సీ వ్యవహారం పట్ల ఎలాంటి చర్యలు లేకపోవడం, కనీసం పరిశీలన కూడా చేపట్టకపోవడం పట్ల పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఏజెన్సీ కాంట్రాక్టర్లకు అధికారుల ఆశీస్సులు ఉండటంతో అడ్డూ అదుపు లేకుండా బహిరంగంగా సిబ్బంది శ్రమను సొమ్ము చేసుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎంజిఎం ఆసుప్రతిలో సైతం ఔట్ సోర్సింగ్ సిబ్బందికి చెందిన ఇఎస్ఐ, పిఎఫ్ జమచేయాల్సిన డబ్బులు ఏజిల్ ఏజెన్సీ యధేచ్ఛగా కాజేశారనే ఆరోపణలు నగరంలో చర్చా నీయాంశంగా మారింది. ఏజిల్ ఏజెన్సీ కాంట్రాక్టర్ ఎంజిఎం సిబ్బందికి సంబంధించిన ఇఎస్ఐ, పిఎఫ్ డబ్బులు నెలకు సుమారు ఐదు లక్షల మేరకు సొమ్ము చేసుకుంటున్నారనేది బహిరంగ చర్చగా మారింది. అయితే ఇంత జరుగుతున్నా కార్మికశాఖ కనీసం పర్యవేఓఇంచకపోవడం అనుమానాలకు తావిస్తోంది. ఏజెన్సీకి, కార్మికశాఖ అధికారులకు రహస్యపు ఒప్పందం ఏమైనా ఉందా అనే అనుమానాలు వ్యక్తయవుతున్నాయి. నిత్యం ఉద్యోగ, కార్మికుల కోసం ఉద్యమిస్తున్నామని చెప్పుకునే కార్మిక సంఘాలు, యూనియన్లు బోర్డులకే పరిమితం కావడం గమనార్హం. చట్టాలను అమలు చేయాల్సిన అధికారులు, చట్టాల అమలు కోసం పోరాడాల్సిన ఉద్యోగ, కార్మిక సంఘాలు, యూనియన్లు నామమాత్రంగా మారడంతో పలు శాఖల్లో ఉద్యోగులు, కార్మికులే సమిధలవుతున్నారు. ఏజెన్సీలు ఇష్టారాజ్యాంగా వ్యవహరిస్తున్నారు. ఓరుగల్లులో ఇలాంటి పరిస్థితి అధికారులు, చట్టాల అమలు కోసం పోరాడే సంఘాల స్థితి ఎలా ఉందో చెప్పడానికి సాక్ష్యం.

బీటి రోడ్లకు రూ. 18 కోట్లు మంజూరు చేసిన మంత్రి

టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు నాగ మల్లేశ్వర్‌రావు

కొత్తగూడ,మనం న్యూస్: ఉమ్మడి కొత్తగూడ పరిధిలో రూ.18 కోట్లు బిటి రోడ్లకు మంత్రి చందూలాల్ రూ .18 కోట్లు మంజూరు చేసినట్లు గంగారం టిఆర్ఎస్ పార్టీ ఆధ్యక్షుడు నాగమల్లేశ్వర్‌రావు తెలిపారు.బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఉమ్మడి కొత్తగూడ అభివృద్ధిపై మంత్రి ప్రత్యేక దృష్టి పెట్టిన ట్లు తెలిపారు.ఇప్పటికే ప్రభుత్వం నుండి అనేక అభివృద్ధి పనులను పూర్తి చేయగా మళ్ళి రూ 18 కోట్లను బిటి రోడ్లకు కేటాయించినట్లు ఆయన వివరించారు.దీంతో ఉమ్మడి కొత్తగూడలో ప్రతి గ్రామానికి రావాణ సౌకర్యం కలిగినట్లు అవుతుందన్నారు.రహదారులు మంజూరు చేసినందుకు మంత్రి చందులాల్‌కు మండల ప్రజల తరుపున ఆయన కృతజ్ఞతలు తెలిపారు.మొత్తం 13 రహదారులకు గాను రూ.18 కోట్లు మంజూరు అయినట్లు ఆయన వివరించారు. ఈ సమావేశంలో నాయకులువద్ది సుధాకర్,సారంగపాణి,రాదారపు మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

మంజూరైనా రహదారులు ఇవే...:

1,చెరువు ముందుతండా నుండి దోరవారి వెంపల్లి రూ.3.80 లక్షలు.
2,కొత్తపల్లి నుండి రౌతుగూడెం మీదుగా భీమునితండా వరకు రూ. 2 కోట్ల 70 లక్షలు.
3,తిమ్మాపూర్ నుండి ఆదిలక్ష్మీపురం వరకు రూ. 2 కోట్ల 65 లక్షలు.
4,భీముని తండా నుండి వేలుబెల్లి వరకు రూ.96 లక్షలు.
5,లడాయి గడ్డ నుండి దుర్గారం వరకు రూ.65 లక్షలు.
6,కిష్టాపూర్ నుండి బక్కచింతలపల్లి వరకు రూ .76 లక్షలు.
7,ఆర్అండ్ బి రోడ్ నుండి వెంకమ్మగుంపు వరకు రూ.60 లక్షలు
8,జెడ్‌పి రోడ్ నుండి మాసంపల్లి వరకు రూ.53 లక్షలు.
9,ఆర్అండ్‌బి రోడ్ నుండి బొత్తవాని గూడెంకు రూ.63 లక్షలు.
10,మామిడి గూడెం నుండి తాళ్ళగుంపు వరకు రూ.70 లక్షలు.
11,అందుగుల గూడెం నుండి మహదేవుని గూడెం వరకు రూ.99 లక్షలు.
12,జెడ్‌పి రోడ్ నుండి అందుగుల గూడెం వరకు రూ.70 లక్షలు.
13,పిడబ్ల్యూడి రోడ్ నుండి రంగాపురంగూడెం వరకు రూ.1 కోటి 10 లక్షలు.

మహిళా హక్కుల సాధనకై పోరాటాలు : 'టీ' మాస్

బచ్చన్నపేట, జనవరి 3, మనం న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో మహిళా హక్కులకై వారి సమస్యల పరిష్కారంకోసం 'టీ'మాస్ నిరంతరం పోరాడు తుందని మండల నాయకులు ఎండీ మహబూబ్ అలీ,వేముల సంధ్యారాణి, రంగు బాలకృష్ణలు తెలిపారు. బుధవారం స్థానిక ఆదర్శ పాఠశాలలో సావిత్రీ బాయి పూలే'187'వ జయంతిని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ బ్రాహ్మనవాద కట్టుబాట్లను,అదిపత్య వర్గాలను ధిక్కరించి జ్యోతిబా పూలే సహకారంతో భారతదేశంలో మొట్టమొదటి ఉపాధ్యాయురాలైన పూలే 4 సంవత్సరాల కాలంలో 20పాఠశాలలను ప్రారంభించారు. స్త్రీలను గౌరవించడానికి 1852లో సేవామండల్ అనే మహిళా సమాఖ్యను ఏర్పాటు చేశారన్నారు. బాల్య వివాహాలను,మూఢనమ్మకాలను, సతీసహగమనాన్ని వ్యతిరేకంగా వితంతు పునర్వివాహాల కోసం బలమైన ఉధ్యమాలు చేశారు అలాగే వితంతు శిరో మండలంను వ్యతిరేకించారు.1873లో సత్యశోధక సమాజ్ మహిళా విభాగం స్థాపించి అనేక సేవలు చేశారు. మహిళా చదువుల పట్ల విధ్యారంగాన్ని బలోపేతం చేయాలని జనవరి 3ను మహిళాదినోత్సవంగా గుర్తించాలని కోరారు. కార్యక్రమంలో మేడోజు భాగ్య,సందెల రాము,సెవాస్ కుమార్,రామగళ్ల బాబు, ప్రిన్సిపాల్ కృష్ణవేణి, జానరి, ఫర్విన్, కవిత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



సావిత్రబాయి పూలేకు నివాళులర్పించిన టీమాస్ నాయకులు

'టీఎస్‌యూటీఎఫ్' క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరణలో ఉపాధ్యాయులు

బచ్చన్నపేట, జనవరి 3, మనం న్యూస్ : ప్రభుత్వ విధ్యారంగాన్ని కాపాడు కోవడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైందని మండల ఎంఈఓ ముత్తయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మండలశాఖ అధ్యక్షులు కృష్ణమూర్తి అధ్యక్షతన 2018 వసంవత్సరం డైరీ,జీఓల పుస్తకం, క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యాక్షులు పి.చెంద్రశేఖర్ రావు మాట్లాడుతూ విద్యా రంగాన్ని అభివృద్ధి పరచడానికి ప్రభుత్వం వెంటనే 'విధ్యామిషన్'ను ప్రకటించి అందరికి నాన్యమైన విధ్యను అందజేసేలా విస్తరంపచేయాలన్నారు. అనంతరం ప్రధాన కార్యదర్శి జి.కనకయ్య ఫిబ్రవరిలో తమ సంఘం ఆధ్వర్యంలో విద్యా సదస్సులు నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎస్.ప్రకాష్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ఎం.వెంకటేశ్, ఉపాధ్యక్షులు బి.శ్రీధర్, శ్రీనివాస్, రామ్మోహన్ రెడ్డి, మహేందర్, ఆహ్మద్ పాషా, శ్రీనివాస్, చంద్రకళ, అనిత, సంధ్యారాణి, ప్రభాకర్, ఉప్పలయ్య, శ్రీనివాస్, ఎం.నవీన్, శాంతి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు దుప్పట్ల వితరణ



పంపిణీ చేస్తున్న బ్లాంకెట్లు

బచ్చన్నపేట, జనవరి 3, మనం న్యూస్ : మండల కేంద్రానికి చెందిన అందె సత్తమ్మ వెంకటరాజయ్య కుమారుడు చైల్డ్ వెల్ఫేర్ కమీటీ మెంబర్ 'రాజు' పేద విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేసినట్లు గ్రామ సర్పంచి పుష్ప బాకిషన్ గౌడ్ తెలిపారు. బుధవారం గ్రామపంచాయితీ ఆవరణలో ఇందిరానగర్ పాఠశాల విద్యార్థులకు దుప్పట్లు పంపీణీ చేశారు. అనంతరం రాజు మాట్లాడుతూ వృత్తి రిత్యా హైదరాబాదులో స్థిరపడినాకాని ఊరుమీద మమకారంతో పేద విద్యార్థులకు ఏదోఒక సహాయం చేయాలని ఎప్పుడూ కోరుకుంటానని అందులోని భాగంగానే ఈ సహాయం చేస్తు న్నట్లు తెలిపారు. అలాగే అనాథలు ఉన్నచో వారికి చదువుతో పాటు ఉద్యోగా వకాశాలు కల్పించడానికైన నేను ముందుంటానని తెలిపారు. పేద విద్యార్థులు లేదా ఆర్థిక పరిస్థితులవల్ల 10 వరకు చదివి ఆ తరువాత చదివించలేక పోయిన వారికైన సరే ఒకేషనల్ కోర్సులలో చేర్పించి వారికి మంచి భవిష్యత్‌ను చూపించ గలనని తెలిపారు. ఎంపీడీఓ పనస అనిత మాట్లాడుతూ ఎంత సంపాదించినా సరే ఇతరులకు సేవ చేయాలనే అలోచన చాలా ఉత్తమమైనదిని ఇలాంటి బిడ్డను కన్న తల్లిదండ్రులకు మనం కృజ్ఞత తెలుపాలని అలాగే ఊరుమీద ప్రేమను ఇలా పంచుకొని అందరికి అదర్శంగా నిలిచాదని కొనియాడారు. ఎంఈఓ ముత్తయ్య మాట్లాడుతూ రాజు చిన్నప్పటి నుండే ఒకరికి సేవచేసే తత్వం కలిగి ఉండేవాడని అది నజమని ఇప్పుడు అర్థం అయిందని తెలిపారు. కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయురాలు, ఉపాధ్యాయులు రవీందర్, కృష్ణమూర్తి పురుషోత్తం, గ్రామ వార్డు మెంబర్లు, పంచాయితీ సిబ్బంది మంజుల, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

దళితులను మోసం చేసిన కేసీఆర్

- రాష్ట్ర పొలిట్‌బ్యూరో

మెంబర్ సోమారపు వెంకన్న మాదిగ

కొడకండ్ల, జనవరి 3, మనం న్యూస్ : పార్లమెంటు సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి ఏబీసీడీ వర్గీకరణ చేపట్టాలనీ ఎమ్మార్పిఎస్ పొలిట్ బ్యూరో మెంబర్ సోమారపు వెంకన్న మాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని ఉపవాస దీక్షలు ప్రారంభించి ఆయన మాట్లాడుతూ ఎస్సీలను ప్రభుత్వం మోసం చేస్తుందనీ, ఎస్సీ వర్గీకరణను జాప్యం చేస్తే రానున్న రోజుల్లో మాదిగలంతా ఏకమై తగిన బుద్ధి చెప్తారనీ ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వల్లూరి మధుమాదిగ, ఎడవెల్లి సోమశేఖర్ మాదిగ, బాకి నవీన్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

టీఆర్ఎస్ ఆధ్వర్యంలో క్యాలండర్ ఆవిష్కరణ



క్యాలండర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

గుండాల, జనవరి 3, మనం న్యూస్: నూతన సంవత్సర క్యాలండర్‌ను మండల కేంద్రంలో బుధవారం రోజున టీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ సంగి వేణుగోపాల్,జడ్పీటీసీ మందడి రామకృష్ణరెడ్డి, జిల్లా నాయకులు చిందం ప్రకాశ్‌లు మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరం అందరికీ సంతోషాన్ని కలిగించాలనీ,మండల ప్రజలకు వారు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆకునూరి యాదగిరి,అన్నెపర్తి అనసూర్య, కోఆప్షన్ మహ్మద్ షర్పొద్దిన్,ఆల్డా జిల్లా డైరెక్టర్ ఇమ్మడి ధశరథ, మాదరబోయిన రాంమల్లు,అన్నెపర్తి భిక్షం,కెక్కెర్ల నర్సయ్య, చిప్పలపల్లి నర్సింహా, ఏలే కృష్ణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

గుండాల, జనవరి 3, మనం న్యూస్ : సావిత్రిబాయి పూలే 182వ జయంతి సందర్భంగా మండలంలోని పెద్దపడిశాల గ్రామంలో యూత్ ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళ్ళు అర్పించారు. ఈ కార్యక్రమంలో గడ్డం వీరస్వామి, గడ్డం శ్రీకాంత్, కందుకూరి చందు, గడ్డం ప్రసాద్, గడ్డం ప్రశాంత్,అల్వాల యాకస్వామి, నాయకులు దుర్గయ్య, రవి తదితరులున్నారు.

హెడ్ కానిస్టేబుల్ నుంచిఏఎస్సైగా పదోన్నతి

కురవి, జనవరి 3, మనం న్యూస్ : మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా పని చేస్తున్న బానోత్ తారాచంద్ ఏఎస్సైగా పదోన్నతిని పోందారు.బుధవారం జిల్లా ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి చేతుల మీదగా పదోన్నతిని అందుకోని ఏఎస్సైగా తిరిగి కురవి పోలీసు స్టేషన్‌లోనే విధుల్లో చేరారు. గతంలో కాజీపేట,ములుగు, సంగెం, ఖానాపూర్, రాయపర్తి, మరిపెడ మండలల్లో కానిస్టెబుల్‌గా విధులలో అంకిత భావంతో పనిచేసి 2001లో హెడ్ కానిస్టెబుల్‌గా పదోన్నతి పోంది కురవి పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తు ఏఎస్సైగా పదోన్నతిని పోందటం ఎస్పీతో పదోన్నతి అందుకోవడం అనందంగా ఉందేని తారాచంద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయనను ఎస్సై నాగభూషణం,పోలీసు సిబ్బంది అభినందించారు.

జనగామ

రాజకీయ శిక్షణా తరగతులు : టీఎమ్మార్పీస్



వాల్ పోస్టర్‌ను విడుదల చేసిన టీఎమ్మార్పీస్ నాయకులు


బచ్చన్నపేట, జనవరి 3, మనం న్యూస్ : టీఎమ్మార్పీస్ కమిటీ పిలుపు మేరకు ఈ నెల 6,7 తారీఖులలో రాజకీయ శిక్షణా తరగతులను నిర్శహిస్తున్నట్లు మండల అధ్యక్షులు కళ్లెం రమేష్ తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో వారు మాట్లాడుతూ ఈ శిక్షణా తరగతులను నాగార్జున సాగర్‌లో నిర్శహిస్తున్నట్లు గోడ పత్రికలను ఆవిష్కరించారు. మాదిగలకు ఈ శిక్షణ ఎంతో ప్రాముఖ్యతను కలిగిస్తుందని, దీనిపై అందరు అవగహన కల్పించుకోవాలి కావున అందరు పాల్గోనాలని కోరారు. ఈ శిక్షణా తరగతులకు రాష్ట్ర నాయకులు యాతకుల భాస్కర్, వంగపల్లి శ్రీనివాస్,ప్రజా యుద్ధ నౌక గద్దర్, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గోని ప్రసంగిస్తారని తెలిపారు. పోస్టర్ ఆవిష్కరణలో యువసేన జిల్లా కార్యదర్శి గాదెపాక దిలీప్, నాయకులు నరేష్, యాదగిరి, భాస్కర్, జంగ నర్సయ్య, సామేలు, యాదగిరి, ఎల్లయ్య, నర్సయ్య, చాదయ్య, రామచంద్రయ్య, కర్రె నర్సయ్య, నరేష్‌లు పాల్గొన్నారు.

ధర్నాకు తరలిన టీఎమ్మార్పిఎస్ నాయకులు

గుండాల, జనవరి 3, మనం న్యూస్ : డప్పు, చెప్పు కార్మిక మాదిగలకు రెండు వేల పింఛన్ కల్పించాలనీ డిమాండ్ చేస్తూ మండలం నుండి టీఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షులు నత్తి కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో కలెక్టర్ ఎదుట ధర్నా చేయుటకు జనగామకు తరలారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు వేల పింఛన్ మంజూరి చేయకుంటే భారీ ఎత్తున ఉద్యమిస్తామనీ అన్నారు. ఆయన వెంట టీఎమ్మార్పిఎస్ నాయకులు పందుల వెంకన్నమాదిగ, నత్తి సోమయ్యమాదిగ, గడ్డం బుచ్చిరాములు మాదిగ, జెజగం బాలమల్లు మాదిగ, రాములు మాదిగ, అయిలయ్యమాదిగ, లింగయ్యమాదిగ తదితరులు ఉన్నారు.

కేసీఆర్‌తోనే బంగారు తెలంగాణ సాధ్యం

గుండాల, జనవరి 3, మనం న్యూస్ : కేసీఆర్‌తోనే బంగారు తెలంగాణ సాధ్యం అనీ టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బండ రమేష్‌రెడ్డి అన్నారు.బుధవారం మండల కేంద్రంలో మండల కేంద్రానికి చెందిన గంగపుత్ర సంఘం జిల్లా కార్యదర్శి మైస బాలకృష్ణ,మండల అధ్యక్షులు మైస వెంకటనారాయణ,కోశాధికారి రాసకచ్చుల నీలయ్య,పిట్టల రాములు టీఆర్ఎస్‌లో చేరారు.అనంతరం కేసీఆర్ వ్యవసాయానికి 24గంటల కరెంటు ఇస్తున్న నేపథ్యంలో టీఆర్ఎస్ ఆధ్వర్యంలో కేసీఆర్ చిత్రపటానికి పాలబీషేకం చేశారు.తదనంతరం కొమ్మాయిపల్లి గ్రామానికి చెందిన బూడిద వెంకన్నకు సీఎం రిలీఫ్ ఫండ్ నుండి విడుదల అయిన 20వేల చెక్కును అందజేశారు.ఈ కార్యక్రమాలలో ఎంపీపీ సంగి వేణుగోపాల్,ఇమ్మడి ధశరథ,షర్ఫొద్దిన్,చిందం ప్రకాశ్,వంగూరి మల్లేశ్,రాంమల్లు,నర్సింహా,లింగస్వామి,కెక్కెర్ల నర్సయ్య,పాల అబ్బులు తదితరులు పాల్గొన్నారు.



కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

వరంగల్ గ్రామీణం

రాష్ట్రస్థాయి పూలే అవార్డ్ అందుకున్న గజ్జి ధయాకర్



దుగ్గొండి, జనవరి 3, మనం న్యూస్ : సామాజిక సేవలో చురుగ్గా పాల్గొంటూ ప్రజల మన్ననలను పొందుతున్న ప్రతీ ఒక్కరికి తప్పనిసరి గుర్తింపు లభిస్తుందని సావిత్రిబాయి ప్రజాసంక్షేమ సంఘం ముఖ్యకా ర్యవర్గ సభ్యులు మరుకంటి.వాసుధాస్, జంపాల.క్రిష్ణమూర్తి అన్నారు. బుధవారం ఒక ప్రకటనలో (మనం న్యూస్) తో వారుమాట్లాడుతూ మండలకేంద్రానికి చెందిన గజ్జి.ధయాకర్ ఇటీవల ఎన్నో సామాజిక సేవల్లో పాల్గొన్న దాకలాలు ఉన్నందున ఆయనకు సావిత్రిబాయి పూలే జయంతి సందర్బంగా దయాకర్‌ను గుర్తించి రాష్ట్రస్థాయి పూలే అవార్డు ను హన్మకొండలోని అంభేధ్కర్ ఆడిటోరియంలో ప్రధానం చేయడం జరిగిందన్నారు.నన్ను నాసేవలను గుర్తించి పూలే అవార్డుకు ఎంపిక చేసిన ప్రతీఒక్కరికి పేరుపేరున తలవంచి కృతజ్ఞతలను తెలుపుతున్నాని గజ్జి. ధయకర్ అన్నారు.పలుకళాశాలల్లో మోటివేషనల్ ట్రైనర్‌గా వ్యక్తి త్వం వికాసం పైన ఎంతో మంది విధ్యార్థులకు ఉచిత బోదన చేసినం దుకు ప్రతిఫలంగా ఈ అవార్డుకు అర్హుడనైనానని ఆయన అన్నారు.

'మనం' క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎంపీడీఓ పల్లవి



దుగ్గొండి, జనవరి 3, మనం న్యూస్ : ప్రజలకు ప్రజాప్రతినిధుల కు అధికారులకు మద్యవారధిలా నికార్సయిన నిజాలను సరైన సమాచారాలను చేరవేస్తున్న (మనం న్యూస్) దినపత్రిక సేవలు ఎప్పటికి మరుపురానివని మండల ప్రజాపరిషత్ అభివృద్ధి అధికారిణి గుంటి. పల్లవి అన్నారు. బుధవారం మండలకేంద్రంలోని మండపరిషత్ కార్యాలయంలో నూతన యంపిడివొ పల్లవి ఇదివరకు ఇంఛార్జ్ యంపిడివోగా సేవలనందించిన యల్.భాస్కర్ సంబందిత అధికారుల చేతుల మీదుగా (మనం) 2018 సంవత్సర నూతన క్యాలండర్‌ను ఘనంగా ఆవిష్కరించారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ, అన్ని వర్గాల ప్రజలకు సంబందిత ఆయాశాఖల అధికారులకు, ఆయా పార్టీల ప్రజాప్రతినిధులకు రోజువారిగా ప్రచురించే వాస్తవమైన నిజాలతో, మనంపత్రిక అతితక్కువ రోజుల్లోనే వారి హృదయాలను దోచుకుంటూ ఎంతో దగ్గరయిందని వారన్నారు.ప్రభుత్వాన్ని ప్రజల కోసం ప్రశ్నించి ఆసమస్యలపై వాస్తవాలను తెలుపే విధంగా మనం దిన పత్రిక ఎంతగానో రాతపూర్వక సేవలను అందిస్తున్నదని మనం పత్రిక పాఠకులు వారి అబిప్రాయాలను నిస్సందేహంగా తెలుపుతున్నారు. క్రమేపి రానున్నరోజుల్లో మనం పత్రికకు మరింతప్రజాధరణ పెరుగుతుందని సంబందిత ఆయాశాఖ అధికారులు వారివిశ్వాసాన్ని వెల్లడిస్తున్నారు. ఈకార్యక్రమంలో ఇఓపిఆర్‌డి యండి ఖాజామైనోద్దీన్, ఐకెపి ఎపియం గుజ్జుల.రాజ్‌కుమార్,ఎపివొ రమేష్,జూనియర్ అసిస్టెంట్ భాసక్కర్, మండల మనం విలుకరి రౌతు.హరికృష్ణ పాల్గొన్నారు.

కేసిఆర్,పెద్దిల చిత్రపటాలకు పాలాభిషేకం

నర్సంపేట, జనవరి 3 మనం న్యూస్ : నర్సంపేట మండలంలోని నాగుర్లపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్, రాష్ట్ర సివిల్‌సప్లైయ్‌శాఖ చైర్మన్ పెద్దిసుదర్శన్‌రెడ్డిల చిత్రపఠాలకు బుదవారం పర్షనాయక్ తండాలో పాలాభిషేకం చేశారు. గత ప్రభుత్వాలు రైతులకు చేయని విధంగా రైతాంగం కన్నీళ్లు తుడవడం కోసం 24 గంటల నిరంతర విద్యుత్‌ను ఇవ్వడం ఆయన పనితానికి గుర్తని ఎస్టీసెల్ జిల్లా కార్యదర్శి గవర్‌సింగ్ అన్నారు. రైతుల పాలిట బందువుగా కేసిఆర్ వ్యవహరిస్తూ వారి కన్నీళ్లు తుడుస్తున్నట్లు తెలిపారు. ఈసమావేశంలో మండల రైతు మహిళాలు, రైతు సమన్వయ సమితి మండల కమిటి సభ్యులు కోర్ర రుక్మా, కొర్ర వీరన్న, రవిందర్, లచ్చిరాం పాల్గొన్నారు.

ఒంటెత్తు పోకడలను అనుసరిస్తున్న ప్రభుత్వం

– మాజీ పీసీసీ చీఫ్ పొన్నాల లక్ష్మయ్య



సమావేశంలో మాట్లాడుతున్న పొన్నాల లక్ష్మయ్య

తరిగొప్పుల, జనవరి 3, మనంన్యూస్ః తెలంగాణ ప్రభుత్వం ఒంటెద్దు పోకడ అనుసరిస్తుందని మాజీ పిసిసి చీఫ్ పొన్నాల లక్ష్మయ్య విమర్శించారు. తరిగొప్పుల మండలకేంద్రంలో జరిగిన తరిగొప్పుల, నర్మెట్ట మండలాల కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొని మాట్లాడారు. అంతకుముందు మండలకేంద్రంలో కార్యకర్తలతో భారీ ర్యాలీ నిర్వహించి, ప్రధాన చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పొన్నాల లక్ష్మయ్య మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీయేనని, ప్రజల పాలిట సోనియాగాంధీ దేవత అని కొనియాడారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన ప్రాజెక్టులలో నీళ్లు నింపి జబ్బలు చరుచుకోవడమే తప్ప కనీసం ఒక్క కాలువ కూడా పూర్తి చేయలేదన్నారు. తెలంగాణ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను అనుసరిస్తోందని, ఈ ప్రభుత్వం ఏర్పాటు చేసిన నాటినుండి 3500మంది రైతులు ఆత్మహత్యలు చేసుకోవడం వారి పరిపాలనకు నిదర్శనమని అన్నారు. ఫామ్‌హౌస్ ముఖ్యమంత్రి ఎకరానికి కోటి సంపాదిస్తున్న తన నియోజకవర్గంలో ఒక చెరువును కూడా నింపకపోవడం శోచనీయమని అన్నారు. కేసిఆర్ మెడిపండు లాంటి వాడని మాటల వరకే పరిమితమయ్యారే తప్ప చేతలు మాత్రం లేవన్నారు. మార్కెట్లో కనీసం మద్దతు ధర రైతులకు లభించడం లేదని మా హయాంలో మద్ధతు ధర అందించమన్నారు. కేసిఆర్ ప్రభుత్వ నిర్ణయాలను హైకోర్టు 52సార్లు మొట్టికాయలు వేసిందని గుర్తుచేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత మొదటి ముఖ్యమంత్రిని దళితుడిని చేస్తానని చెప్పి మాట తప్పిన వ్యక్తిగా చరిత్రలో నిలిచి పోతారన్నారు. ఇప్పటికైనా కల్లబొల్లి మాటలు కట్టి పెట్టి ప్రజలకు ఉపయోగపడే పనులు చేయాలని, రాబోయే రోజుల్లో ప్రజలు సరైన గుణపాఠం చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నియోజకవర్గ ఇన్‌చార్జ్ చెంచారపు శ్రీనివాసరెడ్డి, మేడ శ్రీనివాస్, ధర్మపురి శ్రీనివాస్, కొమురవెల్లి దేవస్థానం చైర్మన్ గొల్లపల్లి కుమారస్వామి, ఎస్టీ సెల్ చైర్మన్ ముడవత్ సంపత్, మండల నాయకులు, ఎంపిటిసి చిలువేరు సంపత్, ముడికె కుమార్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు అర్జుల మదుసూదన్‌రెడ్డి, తల్లపెల్లి పోశయ్య, లుకా, కనకయ్య, పోశయ్య, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మరుగుదొడ్లను పరిశీలించిన నగరపంచాయితి చైర్మన్



మరుగుదొడ్లను పరిశీలిస్తున్న నగరపంచాయతీ బృందం



మిడ్‌డే మిల్స్‌ను పరిశీలించిన నగరపంచాయితీ చైర్మన్

పరకాల టౌన్, జనవరి 03, మనంన్యూస్ : పట్టణంలోని మాదారం కాలనీకి చెందిన ప్రజలు మరుగుదొడ్లను నిర్మించుకున్న తీరును బుధవారం నగరపంచాయితీ చైర్మన్ రాజభద్రయ్య కమీషనర్ జోనా, పరిశీలించారు. వీరితో పాటు ఢిల్లీకి చెందిన ప్రత్యేక బృందం మరుగుదొడ్ల నిర్మాణం తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా నగరపంచాయితీ చైర్మన్ రాజభద్రయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛభారత్‌లో భాగంగా ప్రతి ఒక్క కుటుంబం తప్పని సరిగా మరుగుదొడ్లను నిర్మిచుకోవాలని ఆదేశంతో ప్రభుత్వం ఇచ్చిన నిధులతో మరుగుదొడ్లను నిర్మించుకొని ఓడిఎఫ్‌గా పరకాల పట్టణాన్ని ప్రకటించడం జరిగిందని అన్నారు. అనంతరం పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్నాం భోజనం తీరును పరిశీలించి సూచనలను ఇచ్చారు. ఈ సందర్భంగా మధ్యాహ్నాం భోజనం విద్యార్థులకు అందించే వంట మనుషులు వంట గది, గ్యాస్ లేక పోవడంతో తీవ్ర ఇబ్బంది పడాల్సివస్తుందని చెప్పడంతో ప్రభుత్వం నుండి వెంటనే నిధులను కేటాయించేలా చొరవచూపుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో నగరపంచాయితీ సిబ్బందితోపాటు వార్డు కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

లయన్స్‌క్లబ్‌లో 200 మందికి బ్లాంకెట్ల పంపిణీ



నర్సంపేట, జనవరి 3 మనం న్యూస్ : నర్సంపేట పట్టణంలో రోడ్లు ఊడ్చేవారికి, దివ్యాంగులైన 200 మందికి బ్లాంకెట్(రగ్గులు)లను లయన్స్‌క్లబ్ ఆద్వర్యంలో బుధవారం అందజేసినట్లు లయన్స్‌క్లబ్ గవర్నర్ సంపత్‌రెడ్డి తెలిపారు. నర్సంపేట లయన్స్‌క్లబ్‌ఆద్వర్యంలో నిర్వహాఇంచిన ఈ సమావేశానికి గవర్నర్ సంపత్ రెడ్డి ముఖ్య అతిదిగా పాల్గొని మాట్లాడుతూ వరంగల్ ఉమ్మడి జిల్లాలో నర్సంపేట లయన్స్‌క్లబ్ అనేక కార్యక్రమాలను చేపట్టడం ఎంతో అనందంగా ఉందన్నారు. పట్టణంలోని దివ్యాంగులకు, వృద్దులకు, కంటి ఆపరేషన్లు చేయించడంతో పాటు వారికి ఉచితంగా కంటి ఆద్దాలను కూడా అందించడం జరుగుతుందని ఆయన వివరించారు. ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన సమావేశంలో నర్సంపేట లయన్స్‌క్లబ్ ఆద్యక్షుడు డాక్టర్ ఎం భరత్‌రెడ్డి మాట్లాడుతూ నిరుద్యోగ యువతియువకులకు స్వయం ఉపాధి కల్పన కోసం వారికి ఉచితంగా కంప్యూటర్‌లో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, ఇప్పటికి 70 మందికి శిక్షణ ఇవ్వడం జరిగిందని, అర్టీసీ బస్‌పాస్‌లను విద్యార్దులకు అందించి వారికి ఉపాధి పథకాలలో శిక్షణ ఇస్తున్నామన్నారు. ప్రాంతీయ ఆసుపత్రరిలో ఆపరేషన్లు చేయించుకున్న వారికి ఉచితంగా కళ్ల అద్దాలు, అందించామన్నారు. స్థానిక కేఎస్‌ఆర్ కళాశాలలో ఏర్పాటు చేసిన స్త్రీ స్వశక్తికరణ సదస్సు నిర్వహించారు. నర్సంపేట లయన్స్‌క్లబ్ చేపడుతున్న అనేక సేవాకార్యక్రమాలను ఈ ప్రాంతం వాసులకు న్యాయంగానే సేవలు అందుతున్నట్లు తెలిపారు.ప్రపంచంలోని 400 దేశాలలో లయన్స్ క్లబ్ సేవలను అందిస్తున్నట్లు తెలిపారు.ఈ క్లబ్ ప్రపంచ ఆరోగ్య సంస్థ మన్ననలను పొందడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో లయన్స్‌క్లబ్ నాయకులు మోతె సమ్మిరెడ్డి, లక్ష్మినర్సింహరావు, శ్రీధర్,జాన్‌బెన్నీ, నాగేశ్వర్‌రావు, ప్రసాద్, శ్రీనువాస్,పిబాస్కర్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

పద్మశాలి ట్రస్ట్ బోర్డు క్యాలెండర్ ఆవిష్కరణ



పరకాల రూరల్, జనవరి 03, మనంన్యూస్ : పద్మశాలి సేవా సంఘం ట్రస్ట్ బోర్డు ఆధ్వర్యంలో బుధవారం పద్మశాలి భవన్‌లో పద్మశాలి సంఘం నాయకులు ఏపీసీవో మాజీ చైర్మన్ వీరస్వామి క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పోపా అధ్యక్షులు డాక్టర్ రాజేశ్వర్ ప్రసాద్ మాట్లాడుతూ ట్రస్ట్ బోర్డు ఆధ్వర్యంలో అనేక సామాజిక సేవా కార్యక్రమాలను చేపట్టాలని అన్నారు. ఈ నెల 20వ తేదీన మార్కేండేయ జయంతిని ఘనంగా నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు ఉప్పలయ్య, దేవేందర్, డాక్టర్ కాశయ్య, లక్ష్మీ నారాయణ, పోరండ్ల సంతోష్, నిరంజన్, శ్రీనివాస్, కందకట్ల రాజు, సాంబశివుడు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో భారీ చేరికలు

తరిగొప్పుల, జనవరి 3, మనంన్యూస్ః మండలంలోని వివిధ గ్రామాల నుంచి మాజీ పిసిసి చీఫ్ పొన్నాల లక్ష్మయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి సుమారుగా వందమంది కార్యకర్తలు చేరారు. కాంగ్రెస్ పార్టీలోకి చేరిన కార్యకర్తలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న అందుకే విసుగుచెంది కాంగ్రెస్ పార్టీలోకి వచ్చామని అన్నారు. పార్టీలోకి చేరిన వారు జాటోతు సమ్మయ్య, లాడియా భీమా సింటెక్ వెంకటేశ్వర్లు , కలకుంట్ల రాజు, కలకుంట్ల రాకేష్, చిలువేరు సతీష్ తదితరులు చేరారు.



భారత చరిత్రలో ధృవతార సావిత్రిబాయి పూలే

నర్సంపేట, జనవరి 3 మనం న్యూస్ : భారతదేశంలో స్వాతంత్ర్యానికి పూర్వం తొలిఆదర్శ ఉపాధ్యాయురాలు బ్రిటిష్ పాలన నాటి ప్రజల స్థితిగతుల విద్య, సాంఘిక, దురాచాలు, సతీ సహగమనం, బాల్య వివాహాలు,వంటి అనేక సాంఘీక దురాచాలను సావిత్రిబాయిపూలేను కదిలించాయని వాటిని రూపుమాపడానికి అనేక పోరాటాలు చేసిందని పిడిఎస్‌యు డివిజన్ అధ్యక్షుడు గుర్రం అజయ్ అన్నారు. నర్సంపేట పట్టణంలోని రామకృష్ణ జూనియర్ కలాశాలలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో పూలే చిత్రపఠానికి వారు పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని, పిలుపునిచ్చారు. మహారాష్ట్రంలోని పూణేలో 1831 లో జన్మించినట్లు పేర్కొన్నారు. బాలికల పాఠశాల లో సావిత్రిబాయి పూలేను చేర్పించివిద్యభ్యాసాన్నినేర్పించారు. బాలికల చదువును ప్రోత్సహించాలని నినాదించడంతో నాటి విద్యాభివృద్ధి కి సహకారం అందించడంతో ఆమెను ఘనంగా సన్మానించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో నాయకులు విక్రమ్, రాకేష్, బాస్కర్,రవి, రాజ్‌కుమార్, అమూల్య, నవ్య, మౌనిక, ప్రవళిక, కావ్యలు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో :

సావిత్రిబాయిపూలే ఆశయసాధనను కొనసాగించాలని వరంగల్ రూరల్ జిల్లా ఎస్ఎఫ్ఐ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్ అన్నారు. సావిత్రిబాయిపూలే 187వ జయంతి సందర్భంగా బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లులర్పించారు. దేశంలో మహిళలకు చదువు, చెప్పించాలని మొట్టమొదటిగా పోరాటం చేసిందన్నారు. సమాజాభివృద్ధితో పాటు స్త్రీ చదువు కూడా ఎంతో ముఖ్యమన్నారు. నేడు ప్రపంచమే మహిళల చదు వుపట్ల శ్రద్ధను తీసుకుంటూ వారి చదువుకు అనేక రీతులుగా సహకరిస్తుందన్నారు. ఈకార్యక్రమంలో ఎనుగుతుల నరేష్, దండెం రాజశేఖర్, ప్రవళిక, రవళి,తో పాటు పలువురు పల్గొన్నారు.

పరామర్శించిన దొంతి



నెక్కొండ,జనవరి3,మనంన్యూస్;నెక్కొండ పట్టణానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు కాలాచర్ల సత్యనారాయణ అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మృతదేహంపై పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బక్కి అశోక్, నాయకులు పాష, హరిప్రసాద్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

టీఆర్ఎస్ పార్టీ క్యాలెండర్ ఆవిష్కరణ..

నెక్కొండ, జనవరి3,మనంన్యూస్; చంద్రుగొండ ఉపసర్పంచ్ సంగని సూరయ్య ముద్రించిన టీఆర్ఎస్ పార్టీ క్యాలెండర్‌ను ఎంపీపీ గటిక అజయ్‌కుమార్ అవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రజలకు రోజువారి తేదీలను తెలియజేయడం కోసం క్యాలెండర్‌ను మద్రించడం ఎంతో సంతోషకరమన్నారు. ఈకార్యక్రమంలో వైస్ ఎంపీపీ దొనికెన సారంగపాణి, సర్పంచ్ పరకాల బిక్షం, ఉపసర్పంచ్ సంగని సూరయ్య, టీఆర్ఎస్ నాయకులు మారం రాము, తాటిపల్లి శివకుమార్, పుండరీకం తదితరులు పాల్గొన్నారు.



ఈపాస్ యంత్రాల ద్వారా ఎరువుల కొనుగోలు



ఈపాస్ యంత్రాన్ని ప్రారంభిస్తున్న గ్రామ సర్పంచ్



వాటర్‌ట్యాంక్ నిర్మాణ పనులకు భూమిపూజ చేస్తున్న బిక్షపతి)

వర్ధన్నపేట, జనవరి 3, మనంన్యూస్‌ః మండలకేంద్రంలోని నల్లబెల్లి గ్రామంలో మార్కెట్ కమిటీ సీఓ వెంకన్న ఆధ్వర్యంలో ఈపాస్ యంత్రాల ద్వారా ఎరువుల కొనుగోలు కార్యక్రమాన్ని ప్రారంభించారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ సంపత్, మండలాధ్యక్షుడు బిక్షపతి పాల్గొని మాట్లాడారు. ఈపాస్ యంత్రాల ద్వారా ఎరువుల కొనుగోలు చేసే పద్ధతిని రైతులకు వివరించారు. అనంతరం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో, 12వ వార్డులో వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కేసీఆర్ అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలి

తహసీల్దార్‌కు వినతిపత్రం



తహశీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

నర్సంపేట, జనవరి 3 మనం న్యూస్ : ఎస్సీ వర్గీకరణ కోసం తెలంగాణ రాష్ట్రముఖ్యమంత్రి కేసీఆర్ అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలని, మంద కృష్ణమాదిగను భేషరత్‌గా విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ నాయకులు బుధవారం నర్సంపేట తహశీల్దార్ పూల్‌సింగ్ చౌహన్‌కు మెమోరాండం అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి కల్లెపల్లి ప్రణయదీప్‌మాదిగ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వర్గీకరణ కోసం రాష్ట్రముఖ్యమంత్రి కేసీఆర్ అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలన్నారు. గత ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వం ఎన్కి మ్యానిఫెస్టోలో అధికారంలోనికి వచ్చిన 100 రోజుల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెడుతామని ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు ,బండారు దత్తాత్రేయ, సుశ్మీతా స్వరాజ్‌లు ధర్మయుద్ధ సభలో ప్రకటించారని ఆయన గుర్తు చేశారు. అయినప్పటికి నేడు రాష్ట్ర ప్రభుత్వంగాని, కేంద్ర ప్రభుత్వం గాని ఎస్సీ వర్గీకరణ కోసం ఏమాత్రం పట్టించుకోవడంలేదని ఆయన ఆరోపించారు. ఎస్సీ వర్గీకరణ ఉద్యమనాయకుడైన మందకృష్ణమాదిగను న్యాయపోరాటం చేస్తున్న అక్రమంగా జైలు పాలు చేయడం సరైంది కాదని, ఆయనను బేషరత్‌గా విడుదల చేయాలని ఆయన డిమాండ్‌చేశారు.ఈకార్యక్రమంలో తడుగుల విజయ్, మైసీ శోభన్, కొమ్ము వీరస్వామి, సుధాకర్, మాదాసి బాబు, వేల్పుగొండ రాజు,ఎర్రకట్టయ్య, యాకుబ్, సతీష్, రామ్, రాజు, స్వామి, శ్రీనులతో పాటు పలువురు పాల్గొన్నారు.

వరంగల్ గ్రామీణం

కలెక్టర్ సేవలు మరువలేనివి...



కలెక్టర్‌కు బొకే ఇస్తున్న ఎంపీపీ

నెక్కొండ, జనవరి 3,మనంన్యూస్ : గత కొన్ని నెలలుగా వరంగల్‌రూరల్‌జిల్లా కలెక్టర్‌గా విధులు నిర్వహించిన ప్రశాంత్ జీవన్‌పాటిల్ సేవలు రూరల్‌జిల్లా సేవలు మరువలేనివని ఎంపీపీ గటిక అజయ్‌కుమార్ అన్నారు. ఇటీవలే బదిలీపై వెళ్లిన ప్రశాంత్‌జీవన్‌పాటిల్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అంతేగాకుండా మండల అభివృద్ధికి సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.ఆయనతో పాటు జిల్లా కోఆప్షన్‌మెంబర్ అబ్దుల్ నబి, నాయకులు సూరం రాజిరెడ్డి, ఉన్నారు.

శిఖం కబ్జాను ఆపాలి



శాయంపేట, జనవరి 3, మనంన్యూస్‌ః మండలంలోని వసంతాపూర్ గ్రామానికి చెందిన మొద్దులచెరువు శిఖం భూమిని గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు అక్రమ కబ్జాకు పాల్పడుతున్నారని, శిఖం కబ్జాను అడ్డుకుని ఆయకట్టు రైతులకు న్యాయం చేయాలని కోరుతూ పలువురు రైతులు తహశీల్దార్ వెంకటభాస్కర్‌కు వినతిపత్రం సమర్పించారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రైతులు తహశీల్దార్‌తో మాట్లాడుతూ అక్రమ కబ్జాల మూలంగా చెరువులో నీరు తగ్గిపోయి రైతులు పంటలు నష్టపోవడం జరుగుతుందని తహశీల్దార్ దృష్టికి తీసుకువెళ్లారు. అంతేకాకుండా చెరువు తూము పూర్తిగా ధ్వంసం కావడం మూలంగా చెరువు నీరు నిరుపయోగంగా వెళ్లిపోతుందని, చెరువు తూమును మరమ్మత్తులు చేయాలని, కబ్జాదారుల కోరల నుండి శిఖం భూమిని కాపాడాలంటూ తహశీల్దార్‌కు విన్నవించారు. దీంతో సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళుతానని తహ శీల్దార్ వెంకటభాస్కర్ హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైనాల వీరస్వామి, ఇటుకాల పాపారావు, అబ్బోజు వెంకట్రానర్సయ్య, ఎండి.ఉస్మాన్, అప్పాడి రఘుపతిరావు పాల్గొన్నారు.

పార్టీ నుంచి బండి శివ సస్పెండ్..

నెక్కొండ, జనవరి 3, మనంన్యూస్; నెక్కొండ పట్టణానికి చెందిన టీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు బండి శివను బహిష్కరిస్తున్నట్లు టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గుంటుక సోమయ్య ఒక ప్రకటనలో తెలిపారు. గత కొంత కాలంగా పార్టీకి వ్యతిరేఖ కార్యకలాపాలు సాగిస్తున్నాడని అన్నారు. దాంతో పాటు పార్టీలోని పెద్దలను అగౌరవపరిచే విధంగా ప్రవర్తిస్తున్నారని అన్నారు. ఇక నుంచి పార్టీ నుంచి శివకు ఏలాంటి సంబంధం లేదన్నారు...

ఆత్మహత్య చేసుకున్న రైతుకు నివాలి అర్పించిన ప్రముఖులు

నల్లబెల్లి జనవరి 3 మనం న్యూస్: అప్పుల బాధలు భరించలేక మనోవేధనకు గురై మంగళవారం ఆత్మహాత్య చేసుకున్న మండలం లోని కన్నారావుపేట గ్రామానికి చేందిన రైతు పలనాటి నారయణ మృతదేహానికి బుదవారం అంత్యాక్రియలు నిర్వహించారు.నారయణ మృతదేహాన్ని నర్సంపేట ఎమ్మెల్యే మాధవరెడ్డి మరియు టిజేఎసి రాష్ట్ర నాయకుడు అంబాటి శ్రీనివాస్‌లు వెరువెరుగా సందర్శించి మృతదేహానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పించారు. ఈసంధర్బంగా వారు మాట్లాడుతు నారయణ కుటుంబానికి ప్రభుత్వం వేంటనే 10 లక్షల ఎక్స్‌గ్రేషియా అందించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో టిజేఎసి జిల్లా కో ఆర్డినేటర్ జావిద్,బోట్ల పవన్.రవిందర్,నర్సంపేట బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షుడు హింగే మురళి, కాంగ్రేస్ బ్లాక్ యూత్ అధ్యక్షుడు వైనాల కార్తీక్, మండలపార్టి అధ్యక్షుడు చిట్యాల తిరుపతి రెడ్డి,మండలయూత్ అధ్యక్షుడు వైనాల అశోక్,మునిందర్,వీరన్న పాల్గోన్నారు.

వాహ్...వాహ్....గులాబీ గొర్రెలు



శాయంపేట, జనవరి 3, మనంన్యూస్ః ప్రభుత్వం గొర్లకాపర్ల సంక్షేమం కోసం సబ్సిడీ గొర్రెల పంపిణీ చేస్తున్న విషయం విదితమే. ఇటీవలికాలంలో మండలంలోని పెద్దకోడెపాక గ్రామానికి చెందిన కొమ్ము కుమార్ అనే గొర్లకాపరికి సబ్సిడీ గొర్రెలు మంజూరు కాగా టిఆర్‌ఎస్‌పై తన అభిమానాన్ని దాచుకోలేని జంపయ్య ఇలా గొర్రెల మెడలకు గులాబీ కండువాలు చుట్టి మెతకు తరలిస్తున్న దృశ్యం బుధవారం 'మనం' కంట పడింది. గ్రామస్తులు కుమార్ అభిమానాన్ని చూసి వాహ్...వాహ్...గులాబీ గొర్రెలు అని ముచ్చటించుకోవడం విశేషం.

మంచినీటి ట్యాంక్‌కు మరమ్మతులు చేయించిన సర్పంచ్

– 'మనం' వార్తకు స్పందన



ఖానాపూర్, జనవరి 3, మనంన్యూస్ః మండల కేంద్రంలోని మండలానికి, పోలీస్‌స్టేషన్ పక్కనే ఉన్న ఫిల్టర్‌వాటర్‌ట్యాంక్ పైపులు విరిగిపోయి నెలలు గడుస్తున్నాయని 'మనం' దినపత్రిక ప్రచురించిన కథనానికి మండల హెడ్‌క్వార్టర్ సర్పంచ్ తక్కళ్లపల్లి రమేష్ బుధవారం ఫిల్టర్‌ట్యాంక్‌కు పైపులు అమర్చి ఫిల్టర్ నీటిని కాలనీవాసులకు అందించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ 'మనం' దినపత్రికలో వచ్చిన వార్తలకు అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి సమస్యలను పరిష్కరించడం ఒక 'మనం' దినపత్రికే చేస్తుందని అన్నారు.

ఆకేరువాగు వంతెనపై ధర్నా

వర్ధన్నపేట, జనవరి 3, మనంన్యూస్ః మండలకేంద్రంలోని స్థానిక ఆకేరువాగు వంతెనపై బుధవారం మంద కృష్ణమాదిగ అరెస్టుకు వ్యతిరేకంగా వర్ధన్నపేట నియోజకవర్గస్థాయి ఎమ్మార్పీఎస్ నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్ ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి బిర్రు మహేందర్‌మాదిగ మాట్లాడుతూ మంద కృష్ణపై కక్షసాధింపుచర్యగా ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ నిమిత్తం మంద కృష్ణ నిర్వహించిన శాంతియుత ఉపవాసదీక్షను నిరాకరించి దౌర్జన్యంగా ప్రభుత్వం కుతలరాజకీయాలను అవలంభిస్తూ చేస్తున్న విధ్వంసానికి నిరసనగా ధర్నా నిర్వహించామని చెప్పారు. వెంటనే మంద కృష్ణమాదిగను విడుదల చేయనిపక్షంలో ఉద్యమాన్ని మరింత ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుధాకర్, సురేందర్, విజయ్, రమేష్, నాగరాజు, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రియుడితో కలసి భర్తను చంపిన భార్య

హత్యకేసులో నిందితుల ఆరెస్ట్
భర్త మరణం సహజ మరణంగా చిత్రీకరించే యత్నం



విలేకరుల సమావేశంలో మాట్లాడుతూన్న ఎస్పీ

కురవి, జనవరి 3, మనం న్యూస్ః మండలంలోని బలపాల గ్రామ శివారు లింగ్యా తండాకు చెందిన బానోతు రవి(38) హత్య కేసును పోలీసులు ఎట్టకేలకు చెధించారు. ఎన్నో అనుమానాల మధ్య జరిగిన ఈ హత్యలో పోలీసులు తమదైన శైలిలో దర్యాప్తు చెపట్టి అతి తక్కువ కాలంలోనే నిందితులను పట్టుకొన్నారు. కట్టుకున్న భార్య సునిత పథకాం ప్రకారం ప్రియుడితో కలసి హత్యకు పాల్పడిన్నట్లు పోలీసులు నిర్ధారించారు. బుధవారం మండలకేంద్రంలోని పోలీసు స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి పాల్గోని నిందితులను ఆరెస్ట్ చూపుతు వివరాలను వెల్లడించారు. ఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం మృతుడు బానోతు రవికి ఇద్దరు భార్యలు సునిత, ప్రమీలలు ఉండగా గత మూడు సంవత్సారల క్రితం జీవనోపాధి కోసం హైదారాబాద్‌లోని షాపూర్ నగర్‌లో ఒక హోటల్‌లో పని చేస్తు హోటల్ సమీపంలోనే నివాసం ఉంటున్నారు. ఈ క్రమంలో వారు పని చేస్తున్న హోటల్‌లోనే మాస్టర్‌గా పని చేస్తున్న ఒరిస్సాలోని కటక్ ప్రాంతానికి చెందిన సిరాజ్ అలియాస్ అఖిల్‌తో పెద్ద భార్య అయిన సునితతో అక్రమసంబంధం ఏర్పడింది.ఈ క్రమంలో సునిత, సిరాజ్‌లు కలుసుకోవడం రవికి తెలియడంతో ఇరువురి మధ్య గోడవులు పెరుగడంతో సునిత తన తల్లి గ్రామం అయినటువంటి డోర్నకల్ మండలంలోని చిలుకోడు గ్రామా శివారు తెల్లబోడు తండాకు వెళ్ళడంతో రవి ఇటివలే రవి పెద్ద మనుషులతో వెళ్ళి సునితతో కాపురానికి ఒప్పించి లింగ్యాతండాకు తీసుక వచ్చినట్లు ఆయన తెలిపారు.పది రోజులకే భార్య భర్తల మధ్య గొడువలు రావడంతో పెద్ద భార్య సునిత ప్రియుడు సీరజ్ తో కలసీ హత్య చేసేందుకు పథకం పన్ని సహజ మరణంగా చిత్రిరించేందుకు పథకం పన్నినట్లు ఆయన తెలిపారు. ఈ క్రమంలో భార్య గత నెల 25 అర్ధరాత్రి సీరజ్‌ను గ్రామంకు రావాలని కోరడంతో సిరజ్ తెల్లవారు జామునా కారులో గ్రామానికి చేరుకొని ఇద్దరు కలసి మద్యం మత్తులు గాఢ నిద్రలో ఉన్న రవిపై చెద్దర్లు వేసి గొంతు నులుముతుండగా మృతుడు రవి ప్రతిఘటించడంతో గ్రామంలోని చుట్టు ప్రక్కల నివాసులు రవి ఇంటికి చేరుకొవడంతో నిందుతురాలు సునిత ప్రియున్ని మంచం క్రింద దాచిపెట్టి చుట్ట ప్రక్కల వారితో పొంతనలేని సమాధానం చెప్పినట్లు ఆయన తెలిపారు.రవి మృతి చెందిన సంగతి తెలుసుకున్న సిరాజ్ వెళ్ళి పోవడంతో తెల్లవారు జామునా సహజమరణంగా చనిపోయాడనే నమ్మిచేందుకు ప్రయత్నించినప్పటికి రవి మోహంపై గాట్లు ఉండటంతో మృతుడి భార్యసునిత పిల్లలతో పారారు అయినట్లు ఆయన వివరించారు.బలపాల పెద్దమనుషుల సమక్షంలో నిందుతులు ఇరువురు లొంగిపోయారని వారిపై కేసులు నమోదు చేసి రిమాండ్‌కు తరలించనున్నట్లు ఆయన తెలిపారు.నిందుతులనుండి రెండు సెల్‌ఫోన్‌లు,మూడు చెద్దర్లు స్వాదీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు.ఈ సమావేశంలో డిఎస్పీ నరేష్‌కుమార్,సిఐ ముత్తిలింగయ్య,ఎస్సై నాగభూషణం,సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

జోరుగా గుట్కా దందా....!

– వ్యాపారుల ఇష్టా రాజ్యం
– పట్టించుకోని అధికార యంత్రాగం

పరకాల, జనవరి 3, మనంన్యూస్ : పరకాల పట్టణంలో గుట్కా దందా రోజు రోజుకు మూడు పువ్వులు ఆరు కాయలుగా విస్తరిస్తున్న అధికార యంత్రాంగం పట్టించుకోవడంలో నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తుందని ప్రజలు చర్చించుకుంటున్న సంఘటనలు లేకపోలేదు. ప్రధాన వ్యాపారస్థులు ఒక ఏజెంట్‌తో కుమ్మక్కై గుమస్తాతో అంబర్, గుట్కా ప్యాకెట్లను సప్లయిచేస్తూ సొమ్ముచేసు కుంటున్న వారి పై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంలో ఆంతర్యం ఏమిటో అని చర్చించుకుంటున్నారు. పాన్‌షాపు, టీ స్టాల్ సెంటర్లలో, గల్లీలోని చిన్న చిన్న కిరాణ కొట్టులో జోరుగా గుట్కాలను అధిక ధరలతో అమ్ముతుండడం సంబంధిత అధికారులకు, సిబ్బందికి తెలిసి అటువైపు తనిఖీలు చేయడం సంఘటనలు లేనేలేవు. ప్రధాన సెంటర్లలోని పాన్ షాపుల్లో టేబుల్ల క్రింద డబ్బాలలో, కవర్లలో పెట్టి మారు పేర్లతో గుట్కా ప్రియులకు అమ్మేస్తూ ఎదేచ్ఛగా వ్యవహరించడం విధితమే గుట్కాను అరికట్టడంలో పోలీసు ఉన్నత అధికారులు ఎంత బందోబస్తు ఏర్పాటుచేసినా వారి కండ్లకు గంతలు కప్పి అర్ధరాత్రుల్లో, పట్టపగల్లో వాహనాల ద్వారా సంబంధిత వ్యాపారస్థుల ఇండ్లలో, వారి బంధువుల ఇండ్లలో, గుమాస్తా ఇండ్లలో డంప్ చేసి అవసరం మేరకు కూరగాయ సంచుతో తెలిసిన కొనుగోలుదారులకే గుట్కాలను విక్రయిస్తున్నారు. ఇప్పటికైన అధికార యంత్రాంగం గుట్కాను పాన్ షాపుల్లో, గల్లీలోని కిరాణం కొట్టుల్లో, టెల్ల పై దారులు చేస్తే గుట్కా నియంత్రన తగ్గుముఖం పట్టడానికి అలాగే వ్యాపారులు ఎంచుకున్న గుమాస్తాల పై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

నడికూడలో చోరి

పరకాల క్రైమ్, జనవరి 3, మనంన్యూస్ : మండలంలోని నడికూడ గ్రామంలో మంగళవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు చింతలపల్లి భీమ్‌రావు ఇంటి తాళాలు పగలగొట్టి దొంగతనం చేసిన సంఘటన చోటుచేసుకుంది. ఈ సంఘటనను బుధవారం బాధితుడు భీమ్‌రావు పోలీసులకు సమాచారం ఇవ్వగా సంఘటన స్థలానికి ఏసీపి సుదీంద్ర కుమార్, సీఐ జానినర్సింహులు, ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి బృందంతో చేరుకొని చోరి జరిగిన సంఘటనను పరిశీలించి బాధితుడి కథనం ప్రకారం ఇటీవల తన తండ్రి అనారోగ్యంతో మృతి చెందడంతో 15 రోజులు కీడు ఉందని ఇల్లు వదిలిపెట్టి ప్రక్కనే చిన్న గుడిసె వేసుకొని ఒక్కడే ఉంటుండగా అదునుచూసి గుర్తు తెలియని దుండగులు ఇంటి తాళాలు పగలగొట్టి ఇంట్లో ఉన్న తులంనర బంగారం, ఐపాడ్, ఎత్తుకెల్లి ఇళ్లు చిందర వందర చేసినట్లు తెలిపారు. వీటి విలువ సుమారు 80 వేలు ఉంటుందని తన భార్య అమరికాలోని తన కూతురు డెలివరికి వెల్లగా కొడుకూ బెంగుళూరులో ఉద్యోగం చేస్తుండడంతో ఒంరిగా ఉంటున్నానని తెలిపారు. ఇతన ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకొని దర్యప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు.

ఇసుక రవాణాను అడ్డుకున్న పోలీసులు

వర్ధన్నపేట, జనవరి 3, మనంన్యూస్ః ఐనవోలు మండలంలోని నందనం గ్రామం నుండి నిత్యం జరుగుతున్న ఇసుక అక్రమ రవాణాను పోలీసులు బుధవారం అడ్డుకున్నారు. రెవెన్యూ అధికారులు తెలిపిన వివరాల మేరకు జాతర ప్రారంభం కానున్న నేపథ్యంలో ఇసుక అక్రమ రవాణాకు ప్రయత్నిస్తున్నట్లు తెలిసింది. దీంతో ఐనవోలు ఎస్సై అశోక్‌కుమార్ స్పందించి 7టిప్పర్లు, 8 ట్రాక్టర్ల ఇసుకను అక్రమ రవాణా చేస్తున్న వాహనాలను స్వాధీనం చేసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు.

నేడు రైతుల స్థితిగతులపై జేఎసీ ఆధ్వర్యంలో సర్వే

భీమదేవరపల్లి, జనవరి 3, మనం న్యూస్ః రాష్ట్ర జెఎసి పిలుపు మెరకు మండల జెఎసి ఆధ్వర్యంలోనేడు కొత్తకొండ గ్రామంలో రైతుల స్థితిగతులపై ఆధ్యాయన సర్వే చేపడుతున్నట్లు జెఎసీ మండల కన్వీనర్ డ్యాగల సారయ్య, తెవివే జిల్లా నాయకులు డాక్టర్ ఎదులాపురం తిరుపతి, ఉప్పుల కుమారస్వామి ఒక ప్రకటనలో తెలిపారు.


రైలు ఢీకిని వ్యక్తికి గాయాలు



గార్ల జనవరి 3 మనంన్యూస్ :రైలు ఢీకిని వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన బుదవారం గార్ల రైల్వేస్టేషన్ సిగ్నల్ వద్ద చోటుచేసుకుంది.స్థానికుల వివరాల ప్రకారం ఖమ్మం సారథినగర్‌కు చెందిన పోట్ల నాగేశ్వరావు ఖమ్మం నుండి వరంగల్ వెళ్ళేక్రమంలో గోల్కోండ అనుకొని గోరక్‌పూర్ ఎక్కగా విషయం తెలుసుకున్న నాగేశ్వరావు గార్ల రైల్వేస్టేషన్ వద్ద సిగ్నల్ ఇవ్వకపోవడంతో ట్రైన్ దిగి ఫోన్ మాట్లాడుతూ డౌన్ ట్రాక్ దాటుతుండగా అటు నుండి వచ్చిన ఎక్స్‌ప్రెస్ రైలు ఢీకొనడంతో తీవ్ర గాయాలైయ్యాయి.వెంటనె స్థానికులు 108 కు సమాచారం అందించగా ఘటనా స్థలానికి చెరుకున్న సిబ్బంది ప్రధమ చికత్స అనంతరం మెరుగైన చికిత్స నిమిత్తం మహబుబాబాద్ ప్రభుత్వ హస్పటల్‌కు తరలించారు.

విద్యుదాఘాతంతో కాడెద్దు మృతి

వర్ధన్నపేట, జనవరి 3, మనంన్యూస్ః ఐనవోలు మండలంలోని పంథని గ్రామంలో బుధవారం ఎల్లయ్య తన వ్యవసాయ బావి వద్ద ప్రమాదవశాత్తు విద్యుత్ తీగ తగిలి కాడెద్దు మృతిచెందింది. ఎద్దు విలువ సుమారు 70వేల రూపాయలు ఉంటుందని రైతు ఎల్లయ్య తెలిపారు. విద్యుత్ వైర్ తగలడంతో తనకు అన్నం పెట్టే కాడెద్దు మృతిచెందిందని, అంతేకాకుండా తనకు తృటిలో ప్రాణాపాయం తప్పిందని రైతు ఎల్లయ్య చెప్పారు. దీనికి కారణం విద్యుత్‌శాఖ ఉద్యోగులేనని ఎల్లయ్య ఆరోపించారు.



విద్యార్థులు ఉన్నతలుగా ఎదగాలి

– పాఠశాల విద్యార్థులకు కెనారా బ్యాంక్ పారితోషికం

కమలాపూర్, జనవరి 3, మనం న్యూస్: విద్యార్థులు అవకాశాలను వినియోగించుకోని ఉన్నతలుగా ఎదగాలని యంపిపి లాండిగే లక్ష్మన్‌రావు, జజ్‌పిటిసి నవీన్‌కుమార్ పిలుపునిచ్చారు.బుధవారం కెనరా బ్యాంక్ సర్క్యూట్ హౌజ్ వారు మండలంలోని గూడూరు ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాలలో ఎస్సీ విద్యార్థినులకు తరగతిలో ప్రథమ స్థానం నిలిచిన 4వ తరగతి నుండి 9వ. తరగతిలోని ఎస్సీ బాలికలకు ఉపకారవేతనం అందించారు. జిల్లా పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల గూడూరులో ప్రధానోపాధ్యాయుడు మహేందర్ రెడ్డి అధ్యక్షతన యంపిపి లాండిగే లక్ష్మన్‌రావు. జడ్‌పిటిసి మారపెల్లి నవీన్‌కుమార్ ముఖ్యతిథిగా హాజరై తరగతిలో ఉత్తమ ఫలితాలను సాధించిన కాంపెల్లి మౌనిక 4వ. తరగతి, గాజుల మమత 5వ. తరగతి,కుమ్మరి వైష్ణవి 6వ. తరగతి,కుమ్మరి దివ్య


ఉపకారవేతనం పొందిన విద్యార్థులు

7వ. తరగతిలో ప్రథమ స్థానంలో ఉన్న వారికి 2500 రూపాయలను ఉపకారవేతనం అందించారు, అలాగే గోల్కొండ అర్చన 8వ.తరగతి, కుమ్మరి పూజిత 9వ. తరగతిలో ప్రథమ స్థానం సాధించినందుకు గాను ఐదు వేల రూపాయలు అందించారు అనంతరం వారు మాట్లాడుతూ కెనారా బ్యాంక్ వారు పాఠశాల విద్యార్థినిలకు పారితోషికం అందించడం హార్షనీయం అన్నారు. విద్యార్థులు ఇట్టి అవకాశాన్ని వినియోగించుకోని ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరారు. జడ్‌పిటిసి నవీన్‌కుమార్ మాట్లాడుతూ ఉపకార వేతనం పొందిన విద్యార్థులను ఆదర్శంగా తీసుకోని తోటి విద్యార్థులు కూడా తరగతి లో అత్యధిక మార్కులు పొంది ఉపకార వేతనం అందుకునేందుకు కృషిచేయాలన్నారు. పాఠశాలకు కావలసిన వసతుల కొరకు కృషి చేస్తామన్నారు. అనంతరం కెనరా బ్యాంక్ ఎజియమ్ పి.వి. రావు మాట్లాడుతూ విద్యార్థులు అంది పుచ్చుకున్న సదావకాశాన్ని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ అంకతి విజయ సాంబయ్య, ఉపసర్పంచ్ పాక కుమారస్వామి, ఎస్‌యంసి చైర్మన్ బి. కుమారస్వామి, ఎస్‌యంసి కో ఆప్షన్ మెంబరు ఎ. సాంబయ్య, కెనకా బ్యాంక్ డియం. సత్యనారాయణ, డియం వాసు, వీరన్న, ప్రాథమికపాఠశాల ప్రధానోపాధ్యాయులు టి. శ్రీనివాస్, ఉపాధ్యాయులు సువరణ, మమత,సురేందర్, సుధర్శన్‌రావు, పాల్గొన్నారు.

టీటీయు మండల శాఖ అధ్యక్షులుగా సాంబమూర్తి


సాంబమూర్తి


అమరేందర్

భీమదేవరపల్లి, జనవరి 3, మనం న్యూస్ః

తెలంగాణ టీచర్స్ యూనియన్ (టి.టి.యు.) భీమదేవరపల్లి మండల శాఖ అధ్యక్షులుగా కర్రె సాంబమూర్తి, కార్యదర్శులుగా మంగ అమరేందర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా హాజరైన టిటియు రాష్ట్ర కార్యదర్శి గుడిపెల్లి రమేష్ మాట్లాడుతూ 2004 లో కాంట్రీబ్యూటరీ పెన్షన్ స్కీం (సి.సి. పాస్) అమలులలోకి తీసుకువచ్చి ఉపాధ్యాయులకు తీరని అన్యాయం చేసిందన్నారు. పాత పెన్షన్ విధానం పునరుద్ధరించి ఎన్నో వేల ఉపాధ్యాయ కుటుంబాల్లో జీవితాల్లో వెలుగులు నింపాలన్నారు. ఈ సందర్భంగా కమిటీని ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి డి.శ్రీనివాస్, నాగవెల్లి సారయ్య పాల్గొనగా అసోసియేట్ అధ్యక్షులుగా బత్తిని తిరుపతి, గుర్రం సాంబయ్య, ఆర్. సునంద, శివకుమార్, అంజన్‌కుమార్, ఉపాధ్యక్షులుగా శ్రీనివాస్, వెంకటస్వామి, సమ్మిరెడ్డి, బిక్షపతి, రాజయ్య, మాధవి, కార్యదర్శులుగా అనిత, రాజయ్య, శ్రీనివాస్, విజయ్, సత్యనారాయణ , రవికుమార్‌లు పాల్గొన్నారు.

టీజాక్‌లో చేరిన 25 కుటుంబాలు

నర్సంపేట, జనవరి 3 మనం న్యూస్ : నర్సంపేట మండలంలోని ఇటుకాలపెల్లి గ్రామానికి చెందిన 25 కుటుంబాలు తెలంగాణ జాయింట్‌యాక్షన్ కమిటి(టిజాక్)లో చేరినట్లు టిజాక్ రాష్ట్ర స్టీరింగ్ కమిటి సభ్యుడు అంబటి శ్రీనువాస్ తెలిపారు. ఉద్యమ అకాంక్షల సాధన కోసం ఒకే గ్రామానికి చెందిన 25 కుటుంబాల సభ్యులు చేయడం ఎంతో అభినందనీయమని టిజాక్ చైర్మన్ కోదండరామ్ అన్నట్లు శ్రీనువాస్ తెలిపారు. పాలకులపై ఒత్తిడిపెంచి తెలంగాణ సాధించిన నాయకులు కోదండరామ్ అడుగులో అడుగువేస్తు అయనకు మద్దతు పలికిన వారందరికి ఆయన ఎల్లపుడు సేవకునిగానే ఉంటారని ఆయన పేర్కొన్నారు. ఇటుకాలపెల్లిలో టిజాక్ కమిటిని ఎకగ్రీవంగా ఎన్నిక చేసినట్లు ఆయన ప్రకటించారు.

ఢిల్లీకి అఖిలపక్షాన్ని పంపించాలని నిరసనలు

– తహాశీల్దార్‌కు వినతి పత్రం

భీమదేవరపల్లి, జనవరి 3, మనం న్యూస్ః సత్వరమే ఎస్సీ వర్గీకరణ జరిపించేలా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరుతూ ఢిల్లీకి అఖిల పక్షాన్ని పంపేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలంటు ఎంఆర్‌పియస్ ఆధ్వర్యంలో బుధవారం నాడు తహాశీల్దార్ పూజారి కిరణ్‌కుమార్‌కు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పియస్ మండల ఇంచార్జి మాట్ల వెంకటస్వామి, మండల అధ్యక్షులు నాగిళ్ళ చందర్, అధికార ప్రతి



నిధి పార్నందుల సురేష్, ప్రభాకర్, ప్రవీణ్, పాపక్క, క్రిస్టోఫర్, సతీష్, మహేష్ పాల్గొన్నారు.

గోడపత్రిక ఆవిష్కరణ



భీమదేవరపల్లి, జనవరి 3, మనం న్యూస్ః ఈ నెల 6,7 నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్‌లో జరగన్ను టిఎంఆర్‌పిఎస్ రెండు తెలుగు రాష్ట్రాల రాజకీయ శిక్షణా తరగతులు జయప్రదం చేయాలని కోరుతూ గోడపత్రిక ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి అంబాల చక్రపాణి, మండల అధ్యక్షులు నల్లగొండ నాగరాజు, గౌరవ అధ్యక్షులు మాడుగుల వెంకట్రాజం, నాయకులు మాడుగుల వీరస్వామి, కొమ్ముల రవిందర్, చిట్టంపెల్లి స్వామి, కొమ్ముల నగేష్ తదితరులు పాల్గొన్నారు.

సంపత్ ప్రతిభ అమోఘం

భీమదేవరపల్లి, జనవరి 3, మనం న్యూస్ః చిత్రమేదైన రూపమేదైన సజీవంగా కళ్ళముందు సాక్షాత్కరించేలా చిత్రీకరించడంతో ఉప్పుల సంపత్‌కుమార్ అంధివేన చేయిఅని కావేరి సీడ్స్ అధినేత గుండవరం భాస్కర్‌రావు అన్నారు.బుధవారం నాడు గట్లనర్సింగాపూర్ గ్రామంలోని స్వర్గీయ గుండవరం శ్రీనివాసరావుసత్యవతి దేవి ఛాయా చిత్రాలను పాఠశాలలో భాస్కర్‌రావు ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా సంపత్ పాఠశాలలో వివేకనందుడు, డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ చిత్రపటాలను గీసిన ప్రతిభను పలువురు మెచ్చుకున్నారు. ఈకార్యక్రమంలో ఎంపిపి సంగ సంపత్, ఎంపిడివో నర్సింహరెడ్డి, ఉపసర్పంచ్ రాంగోపాల్‌రావు,ప్రధానోపాధ్యాయులు కుమారస్వామి,శోభ తదితరులు పాల్గొన్నారు.


చిత్రపటాన్ని ఆవిష్కరిస్తున్న భాస్కర్‌రావు

మహిళా సాధికారతతోనే గ్రామాలు అభివృద్ధి

కమలాపూర్, జనవరి 3, మనంన్యూస్: మహిళా సాధికారతతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతుందని కోఆర్డినేటర్ సదానందం పిలుపునిచారు.మండలంలోని శనిగరం గ్రామంలో బుధవా రం జిపిడిపిపై గ్రామపంచాయితి కార్యాచరణ కమీటీలకు సిబిఓలకు స్వశక్తి మహిళలకు, సాక్షార భారత్ సమన్వయకార్యకర్తలకు కోఆర్డినేటర్ నద్దునూరి సదానందం శిక్షణ కార్యక్రమం నిర్వ హించారు. గ్రామపంచాయితి కార్యాలయంలో సర్పం చ్ క్రిష్ణమూర్తి ప్రతి ఒక్కరు వ్యక్తిగత మరుగుదోడ్లను నిర్మించుకోని వాటిని వాడుకో వాలని మన ఇంటి చుట్టు పరిసారాలు, వీదులను పరిశుభ్రంగా ఉంచుకోవాలని నగదురహిత లావాదేవిలపై అవగాహన కార్యక్రమం కల్పించారు.

వరంగల్ అర్బన్

ఐఎన్‌టీయుసీ డైరీని ఆవిష్కరించిన కాంగ్రెస్ నేత నాయిని రాజేందర్‌రెడ్డి



డైరీని అవిష్కరిస్తున్న కాంగ్రెస్ నేత నాయిని రాజేందర్‌రెడ్డి,పలువురు

హంటర్‌రోడ్డు, జనవరి 3, మనం న్యూస్ ః ఐఎన్‌టియుసి అనుబంధ తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసీటీ ఎంప్లాయీస్ యూనియన్- 327 రూపొందించిన 2018 డైరీని బుధవారం హంటర్‌రోడ్డులోని విష్ణుప్రియా గార్డెన్‌లో ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు నాయిని రాజేందర్‌రెడ్డి చేతుల మీదుగా అవిష్కరించారు. ఎంతో విలువైన సమాచారంతో డైరీని రూపొందించారని అభినంధించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి ఈ. వి శ్రీనివాసరావు, యూనియన్ నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

శబరిమలకు తరలిన అయ్యప్పస్వాములు



కాజీపేట, జనవరి 3, మనంన్యూస్ః కాజీపేట రైల్వే దేవాలయ సముదాయంలోని అయ్యప్పస్వామి దేవాలయంలో 41రోజులు దీక్ష తీసుకున్న అయ్యప్పస్వాములు శ్రీధర్మశాస్త్ర అయ్యప్ప నెలవైన శబరిమలకు దీక్ష పూర్తి చేసుకుని బుధవారం దేవాలయం సముదాయంలో గురుస్వాములు బుర్ర జనార్ధన్‌గౌడ్, బంగారి కుమారస్వామి, పొగాకు లక్ష్మినారాయణగౌడ్, పిల్లల కుమారస్వాముల ఆధ్వర్యంలో ఇరుముడ్లు కట్టుకుని తమ 41రోజుల దీక్ష ఫలితాలను ఇరుముడిలో భద్రపరచుకుని స్వామికి తమ ముడుపులు అప్పగించేందుకు దాదాపు 200మంది అయ్యప్పస్వాములు గురుస్వామి బుర్ర జనార్ధన్‌స్వామి ద్వారా పాట్నా నుండి కొట్టయం వెళ్లే స్పెషల్ రైలులో బుధవారం బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా కాజీపేట అయ్యప్పస్వామి దేవాలయంలో భక్తుల సందడి నెలకొంది. అయ్యప్పలకు, భక్తులకు అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించారు.

జాతర ఏర్పాట్లను పరిశీలించిన ఎసీపీ సత్యనారాయణ


వివరాలు తెలుసుకుంటున్న ఎసీపీ

భీమదేవరపల్లి, జనవరి 3, మనం న్యూస్ః జనవరి 10 నుండి కొత్తకొండ బ్రహ్మోత్సవాలు ప్రారంభం జరగన్ను నేపథ్యంలో బుధవారం నాడు ఖాజీపేట ఎసిపి సత్యనారాయణ వీరభద్రస్వామి ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా తీసుకోవాల్సిన బందోబస్తుపై వివరాలు అడిగి తెలసుకున్నారు. ఈ సమావేశంలో ఎంపిపి సంగ సంపత్, ఆలయ చైర్మన్ మార్పాటి మహేందర్ రెడ్డి, వేలేరు, ఎల్కతుర్తి, ముల్కనూర్ ఎస్సైలు వీరభద్రరావు, వివేక్, డి.రమేష్, డైరెక్టర్లు గడ్డం మోహన్, రజనీచారి తదితరులు పాల్గొన్నారు.

మసీదుల్లో సీసీకెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి



ముస్లీం మతపెద్దలకు సూచనలు ఇస్తున్న ఎస్సై

కురవి,మనంన్యూస్: మండలంలోని సీరోలు పోలీస్‌స్టేషన్ పరిధిలో గ్రామాల్లోని ముస్లీంలకు ఎస్సై రమేష్‌బాబు మసీద్‌ల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. బుధవారం ముస్లీం మత పెద్దలతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మత సామరస్యాలకు అతీతంగా మెలగాలని, మస్జీద్‌ల ఎదుట అనుమానిత వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. అన్ని కులమతాలు మమేకంగా కలిసి ఉండాలని సోదరభావంతో మెలగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉస్మాన్‌పాష, అమీర్, యాకుబ్‌జానీ, జిలానీ, ఎస్.మహబూబ్‌పాష, దస్తగిరి, అఫ్జల్‌పాష, ఎస్కె .సలీం, ఎస్కె.యాకుబ్ తదితరులు పాల్గొన్నారు.

10/10

- విద్యార్థులపై అదనపు భారం
- సెలబస్‌నూ పూర్తి చేయటంలో వెనుకబడిన ప్రభుత్వ పాఠశాలలు
- విద్యార్థులకు మెరుగైన శిక్షణకై ప్రైవేట్ పాఠశాలలు
- డీగ్రేడ్ విద్యార్థులపై దృష్టి సారించాని వైనం
- ఉపాధ్యాయులలో టెన్షన్
- తీవ్రమైన చలిలో ప్రత్యేక తరగతులు
- చోద్యం చూస్తున్న విద్యాశాఖ అధికారులు

పదిలో పదికి టార్గెట్

మహబూబాబాద్, జనవరి 03, మనం న్యూస్: విద్యార్థి తన జీవితంలోనే పదోవతరగతి కీలకం ఇందులో మంచి గ్రేడ్ తెచ్చుకుంటేనే గుర్తింపుతో పాటు కేరీర్ పరంగా ఉపయోగపడుతుంది. అందు కోసం ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు పదవతరగతిలో మంచి ఉత్తీర్ణత శాతం కోరకు విద్యార్థులపై తీవ్ర ఒత్తిడి పెంచడంతో పాటు అదనపు తరగతులను నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఉదయం 9గంటల నుంచి సాయంత్రం గంటల 5.30నిమిషల వరకు, అదే ప్రైవేట్ పాఠశాలలో ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు అదనపు తరగతులను నిర్వహిస్తు ఎక్కవ మంది విద్యార్థులకు పదికి పదికి జీపీఏ పాయింట్లు సాధించేలా కృషి చేస్తున్నారు. మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలలు 260 ఉండగా ఇందులో బాలు ర 4704 విద్యార్థులు,బాలికలు4853 మంది విద్యార్థినులు మొత్తం జిల్లా వ్యాప్తంగా ఈ విద్యాసంవత్సరంలో 9557 మంది పదవ తరగతి విద్యార్థు లు పబ్లిక్ పరీక్షల కు సిద్దమవు తున్నారు. తొమ్మిదో తరగతి వరకు స్వేచ్ఛ జీవులుగా ఉండే విద్యార్థులు పదో తరగతిలోకి అడుగుపెట్టేటంతోనే పబ్లిక్ పరీక్షల భయం పుట్టుకొస్తుంది. విద్యా సంవత్సరంలో డిసెంబరు నాటికే సిలబస్ పూర్తి చేసి జనవరి నుంచి మార్చి వరకు యాక్షన్ ప్లాన్ అమలు చేసే పనిలో విద్యాశాఖ అధికారులు నిమగ్నమయ్యారు. విద్యాహక్కు చట్టం ప్రకారం విద్యార్థులపై అదనపు భారం పెరగకుండా పాఠశాలల సమయంలోనే తరగతులు, స్టడీ అవర్లు నిర్వహించవల్సి ఉంది. కాని నిర్ణీత సమయంలో కొన్ని ప్రభుత్వ పాఠశాలలో సిలబస్‌ను పూర్తి చేయకపోవడంతో విద్యార్థులపై తీవ్ర భారం పడుతుంది.

ప్రైవేట్ పాఠశాలలో నిర్ణీత సమయనికి పదవతరగతి విద్యార్థుల సెలబస్‌ను పూర్తి చేసి, పదవ ఫలితాలలో అత్యధికంగా పదికిపది జీపీఏలు రావలనే ధ్యేయం గా విద్యార్థులకు ప్రైవేట్ పాఠశాలలో ఉదయం 7గంటలను నుంచి సాయంత్రం 6గంటల వరకు అదనంగా స్టడీ అవర్స్‌ను నిర్వహించడంతో విద్యార్థులు తీవ్ర ఒత్తిడికి గురై అనారోగ్యం చెందుతున్నారు. ప్రైవేట్ పాఠశాలలకు సూదుర ప్రాంతలను నుంచి వచ్చే విద్యార్ధులు ఉదయం 7గంటల వరకు పాఠశాలలకు రావలంటే తీవ్ర మనోవేదనతో పాటు శారీరకంగా, మానసికంగా ఇబ్బందులు పడుతున్నారు.

కార్పొరేట్ స్కూల్స్ తీరుతో విద్యార్థులు నరకం అనుభవిస్తున్నారు. పదవ తరగతి సిలబస్ పూర్తికాలేదని కొన్ని పాఠశాలలు, ర్యాంకు కోసం మరికొన్ని పాఠశాలలు చేస్తున్న ప్రయత్నాలు సాధారణ విద్యార్థులకు శాపంగా మారుతున్నాయి. అధిక మొత్తంలో ఫిజుల వసూళ్ళు చేస్తున్న కార్పొరేట్ పాఠశాలలు మెరుగైన విద్యార్థులపై పెట్టే శ్రద్ధ డీగ్రేడ్ విద్యార్థులపై పెట్టకపోవడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ఆయా పాఠశాలలో పదవ తరగతి ఫలితాలు తక్కువ వచ్చిన ఆ పాఠశాలకు ఒక్క ర్యాంక్ వస్తే చాలు చదువులోనే మా పాఠశాల దిబెస్ట్ అని ప్రచారలు చేసుకుంటాయి కాని చదువులో వెనుకబడిన విద్యార్థుల పరిస్థితి ఏమిటి.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంపై ప్రత్యేక శ్రద్ధను వహించడంతో పాటు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యాన అందించాలనే లక్ష్యంగా చర్యలు తీసుకుంటుంది. అందులో భాగంగానే పదవ తరగతిలలో అత్యధికంగా ఫలితాలు రాబట్టి ప్రభుత్వ పాఠశాలలకు పూర్వకళను సంతరించాలనే ద్యేయంగా విద్యాశాఖ పని చేస్తుంది. జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో సిలబస్ పూర్తి కాకపోవడంతో ఉపాధ్యాయులలో టేన్షన్ మొదలైయింది.

తీవ్రమైన చలిలో అదనపు తరగతులు.. తీవ్రమైన చలి గాలుల్లోనే ఉదయం ఏడు గంటల నుంచే నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులకు పడరాని పాట్లును విద్యార్థులు పడుతున్నారు. పాఠశాల యాజమాన్యం నుంచి ఎదురమ్యే ఒత్తిడిని తట్టుకోలేక తల్లిదండ్రులు పిల్లలను తరగతులకు పంపుతున్నారు. సూదూర ప్రాంతల నుంచి పాఠశాలకు వెళ్లే విద్యార్థులకు రవాణ సౌకర్యాలు లేకపోవడం, ప్రత్యేక తరగతులకు విద్యార్థు లు హాజరు కావాలంటే ఇంటి నుంచి కనీసం గంట ముందే బయలుదేరాల్సి ఉంది. విద్యార్థులు తిరిగి సాయంత్రం గంట ఆలస్యంగా ఇంటికి వెళ్లుతున్నారు. విద్యార్థుల దూరాన్ని బట్టి సయమం పెరుగుతుంది. ఉదయం చలిలో, మంచులో ఇబ్బం ది పడుతూ అదనపు తరగతులకు పంపు తున్నామని, దింతో వారి ఆరోగ్యంపై ప్రభావం పడుతుందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పదివ తరగతి పరీక్షలు సమయం దగ్గర పడుతున్న తరుణంలో పాఠశాలల యాజమాన్యుల గుండేల్లో రైలు పరిగేడుతున్నాయి. పరీక్షల సమయం అసన్నమవుతున్న కొద్ది విద్యార్థులపై అధిక ఒత్తిడి గురుచేస్తున్న సంబంధిత విద్యాశాఖ అధికారులు మాత్రము నిమ్మకునీరెత్తన్నట్లు వ్యవహరిస్తున్నరు. జిల్లాలోని పాఠశాలలో పదవ తరగతికి సంబంధించిన కార్యచరణను సరిగా అమలు చేస్తున్నారా.. లేదా..అని పర్యవేక్షణ చేయకపోవటం,పాఠశాలల సమాచారం కేవలం కాగితలకే పరిమితి కావడంతో జిల్లాలో విద్యాశాఖ పని తీరు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారింది. ఇప్పుటికై సంబంధిత అధికారులు మేల్కొని పదవ తరగతి విద్యార్థుల పై పడుతున్న పెనూ భారం తగ్గించే విధంగా చర్యలు తీసుకోవాలని విద్యార్ధుల తల్లిదండ్రులు కోరుతున్నారు.



ప్రభుత్వ పాఠశాలలో స్టడీ అవర్స్‌లో విద్యార్థులు

తెలంగాణ పీఆర్‌టీయూ డైరీ ఆవిష్కరణ

భూపాలపల్లి జనవరి 3,మన న్యూస్: భూపాలపల్లి పట్టణ కేంద్రంలో బుదవారం నాడు స్పీకర్ మదూసూదనా చారి తెలంగాణ పీఆర్‌టీయూడైరీ ఆవిష్కరించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ దేశ భవిష్కత్‌ను నిర్ధారించేది ఉత్తమమైన మానవ వనరులను తీర్చిదిదేది ఉపాధ్యాయులే అని అలాంటి భావిభారత పౌరులను తయారు చేసే భాద్యత ఉపాధ్యాలదే అన్నారు.సక్రమమైన విధి నిర్వహణలో హక్కుల్లకై పోరాటం చేస్తూ మంచి సమాజ నిర్మాణానికి ఉపాధ్యాములు ముందుండాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అద్యక్షురాలు వాంకుడోత్ జ్యోతి,ప్రధాన కార్యదర్శి గౌస్,అసోసియోట్ అద్యక్షులు రాచర్ల శ్రీనివాస్,ఉపాధ్యక్షులుపున్నం చందర్, సంతోష్, రంజిత్, గిరిబాబు, రాష్ట్ర భాద్యులు నేతి మహేందర్,రమేష్, తాడి చెర్ల రవి, మహిపాల్‌రెడ్డి, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.



డైరీ ఆవిష్కరిస్తున్న స్పీకర్

ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

మహిళలు,అమ్మాయిలు సావిత్రి భాయ్ పూలే ను ఆదర్శంగా తీసుకోవాలి

ములుగు, జనవరి 03, మనం న్యూస్ : మహిళలు, అమ్మాయిలు సావిత్రి భాయ్ పూలే ను ఆదర్శంగా తీసుకోవాలని ఆమె 187 వ జయంతి సందర్భంగా డివైఎఫ్ఐ , జై భీమ్ యూత్ ఇండియా ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం రత్నం ప్రవీణ్, బొట్ల ప్రశాంత్ జిల్లా నాయకులు మాట్లాడుతూ పూర్వకాలం నుండి మహిళ అత్యున్నతికి కృషి చేసిన ఇప్పటి వ రకు మహిళలకు తోడ్పాటు లేకుండా పోయిందని 18 వ శకంలోనే మహిళలకు విద్యా అవసరమని ఆ కాలంలోనే రాత్రి బడుల ద్వారా మహిళలకు విద్యను అందించడం జరిగిందన్నారు. ప్రభుత్వాలు మహిళలకు అన్ని రంగాల్లో అవకాశం కల్పిస్తున్నారన్నారు కానీ ఆచరణలో పెట్టడం లేదన్నారు. సావిత్రి బాయ్ పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించేందుకు కృషి చేయాలని వారుపిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుమ్మరి సాగర్ (ఎస్ఎఫ్ఐ), రత్నం రాజేందర్, స ంద్యారాణి, వెన్నెల, విద్యార్థులు శ్రీకాంత్ , నరేందర్, సుమన్, తదితరులు పాల్గొన్నారు.



పెద్దవంగరలో

సావిత్రిబాయి పూలేను స్ఫూర్తిగా తీసుకోవాలి

, మనం న్యూస్: సావిత్రిబాయి పూలే చేసిన మహిళల ఉద్యమాలను దేశ మహిళలందరూ స్ఫూర్తిగా తీసుకోవాలని కొరిపల్లి ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సురేందర్ అన్నారు. బుధవారం పాఠశాలలో జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవంలో భాగంగా ఉపాధ్యాయనిలు మాధవి, కల్పనలను పూలమాలలతో విద్యార్థులు సత్కరించారు. అనంతరం పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో సురేందర్ మాట్లాడారు. బడుగు బలహీన వర్గాల ప్రజలకు పాఠాలు చెప్పిన తొలి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే, స్త్రీ ఇంటి నుంచి బయటకు రాకుండా అగ్రవర్ణాల ఆధిపత్యం ఉండే వ్యవస్థ ఉన్న కాలంలోనే మహిళల కోసం ప్రత్యేక విద్యాసంస్థలను నెలకొల్పిన మహనీయురాలని కొనియాడారు. మహిళల జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయురాలన్నారు. అనంతరం ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి నివాళలర్పించారు. విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రభాకర్, లింగమూర్తి, మోతీరాం పాల్గొన్నారు.



కొరిపల్లిలో ఉపాధ్యాయనిలను పూలమాలతో సత్కరిస్తున్న విద్యార్థులు

మరిపెడలో

సామాజిక విప్లవకారిణి సావిత్రిభాయిపూలే

స్త్రీ సమానత్వం కోసం పోరాడిన సామాజిక విప్లవ కారిణి సావిత్రిభాయి పూలే అని టీమాస్ జిల్లా స్టీరింగ్ కమిటీ నాయకులు అల్వాల వీరయ్య, ఎల్‌హెచ్‌పీఎస్ డోర్నకల్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్య రాంమూర్తినాయక్‌లు అన్నారు. బుధవారం మండలంలోని తాళ్ళఊకల్, బురహన్‌పూరం, గుండెపుడి, మరిపెడ గ్రామాలతో పాటు మండల కేంద్రంలోని భార్గవ ఫంక్షన్‌హాల్‌లో సావిత్రిభాయిపూలే 187వ జయంతిని ఘనంగా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ భారత దేశంలో మొట్టమొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిభాయి కావటం గర్వకారణం అన్నారు. అనాటి కాలంలో అనాధాలకు, దళితులకు, పాఠశాలలను ఏర్పాటు చేశారని, అనాధ పిల్లలకు, అనాద శరణాలయాలను ఏర్పాటు చేయటం గొప్ప విషయమన్నారు. ఆనాటి ఆచరాల ప్రకారం స్త్రీవిద్య మహాపాపం అయినప్పటికి సావిత్రిభాయిపూలే పట్టుదలతో బాలికలకు విద్యను నేర్పించేందుకు అనేక ప్రయత్నాలు చేసి విజయం సాధించిందని అన్నారు. బడుగు బలహీన వర్గాలు, హారిజన స్త్రీలకు విద్యను భోదించి స్త్రీలను చైతన్యం చేయటమే ఆమెకు ఘన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ డోర్నకల్ ఇంచార్జ్ ఎడెల్లి వెంకన్న, జిల్లా బీసీ సబ్‌ప్లాన్ కార్యదర్శి మేన బిక్షపతి, వ్యకాస మండల కార్యదర్శి బాణాల రాజన్న, భవన నిర్మాణ మేస్త్రీ కొండయ్య, పుల్లూరు దేవయ్య, సీఐటీయూ మండల నాయకులు అనంతాచారి, కేవీపీఎస్ నాయకులు బాణాల ఎల్లయ్య, భూపతి వెంకటేశ్వర్లు, శ్రీను, గంగరాజు తదితరులు పాల్గొన్నారు.



డోర్నకల్‌లో

స్త్రీ విముక్తికి విద్యనే సరైన మార్గం



కుల వ్యవస్థ నిర్మూలన, సమాజంలోని అసమానతలకు ధీటుగా క్షుద్రులను జ్ఞానవంతులుగా తీర్చిదిద్దేందుకు వడికట్టిన మహానీయురాలు బాయిపూలేన ని ఆమె ఆలోచన విధానం ఆచరణ పలువురికి ఆధర్శప్రాయంగా నిలిచిందని పలువురువక్తలు అన్నారు సావిత్రిభాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జడ్పీఎస్ఎస్ పాఠశాలలో వరలక్ష్మి అధ్యక్షతన ఏర్పాటైన సావిత్రిబాయి జయంతి ఉత్సవాల సందర్భంగా ఎంఈఓ ఐలయ్య , ఎంపీపీ రమ్య, జడ్పీటీసీ స్వరూప, సర్పంచ్ లావణ్య, వివిధ ఉపాధ్యాయ సంఘాలకు చెందిన గ్లోరీ, మాధవరావు, సీతారాములు, జేవీఆర్ తదితరులు పాల్గొని మాట్లాడుతూ సావిత్రిభాయి త్యాగాలను వివరిస్తూ విద్యద్వారానే పురుషాదిక్యత నుండి స్త్రీకి విముక్తి, దురాచారాల నిర్మూలన విద్యాద్వారానే పరిష్కారం అవుతాయన్నారు. అందుకు నాంది పలికి దేశంలోనే మొదటిసారిగా బాలికల పాఠశాలను ప్రారంభించిందని తెలిపారు. అగ్రవర్ణాల దోపిడి ఎదురొడ్డి అనేక కార్యక్రమాలు చేపట్టిన పూలే ఆలోచనలను కొనసాగించాలని కోరారు.

నెక్కొండలో

నెక్కొండ మండల కేంద్రంలో సావిత్రిబాయిపూలే జన్మదిన వేడుకులు ఘనంగా చేశారు. ఆమెచిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈకార్యకర్యక్రమంలో మండల ఇంచార్జీ మాసాని రమేష్, దేవేందర్, బిర్రు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



చిత్ర పటానికి పూలమాల వేస్తున్నస్వేరోస్ నాయకులు

శాయంపేటలో

మండలంలోని పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో బిసి సంఘాలు, ప్రభుత్వ కార్యాలయాలలో ఘనంగా సావిత్రిబాయి పూలే 187వ జయంతోత్సవాలు నిర్వహించారు. మండలంలోని పెద్దకోడెపాక, మండలకేంద్రంలోని సాయిత్రిబాయి పూలే బాలికల గురుకుల పాఠశాలలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. దేశంలో ప్రథమ ఉపాధ్యాయురాలిగా మహిళలను విద్యావంతులను చేయడం కోసం, వితంతువు పునర్వివాహాలు, మూఢనమ్మకాలపై ప్రజల్లో అవగాహన కల్పించడం కోసం ఆమె చేసిన సేవలు ఆదర్శనీయమని పేర్కొన్నారు. మండలకేంద్రంలోని నవదయ పాఠశాల ప్రిన్సిపాల్ మామిడి శరత్, పెద్దకోడెపాక శ్రీవేద పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు అయిలి విజేందర్ సావిత్రిభాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.



చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఉపాధ్యాయులు



ఉపన్యాసిస్తున్న విద్యార్థినీ

కాజీపేటలో

తెలంగాణ బిసి బహుజన సంక్షేమ సంఘం మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు ఆకారపు లలిత ఆధ్వర్యంలో కాజీపేట చౌరస్తాలో బుధవారం సావిత్రిబాయి పూలే 187వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానిక ముఖ్యఅతిథిగా వచ్చిన రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు బయ్య పద్మావతి మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే వివాహం కాకముందు 3వ తరగతి వరకు చదివి, వివాహమైన తరువాత చదువును కొనసాగించి మొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా గుర్తించబడ్డారని అన్నారు. మహిళలపై జరుగుతున్న వివక్షతను గుర్తించి మహిళలకు విద్య ఎంతో అవసరమని, మహిళలను చైతన్యపరచి మొదటి బాలికల పాఠశాల 1848 జనవరి 1వ తేదీన పూణేలో స్థాపించారని కొనియాడారు. దీనిని అందరూ మహిళలు స్ఫూర్తిగా తీసుకుని నేడు జరిగే వివక్షతలను వ్యతిరేకించాలని మహిళాలోకాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సరిత, స్వర్ణలత, సరోజన, లక్ష్మమ్మ, సులోచన తదితరులు పాల్గొన్నారు.



బహుజన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతోత్సవాలు

భీమారంలో

వరంగల్ అర్బన్ జిల్లా హసన్‌పర్తి మండలం భీమారం గ్రామంలోని 57వ డివిజన్ హనుమాన్‌నగర్ ఫేజ్-1 కాలనీ వద్ద సావిత్రిబాయి పూలే 187వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాలనీసభ్యులు శంకర్, నారాయణ, మనోహర్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, సారంగం, రాంబాబు, సదానందం, వెంకన్న, రఘుపతి తదితరులు పాల్గొన్నారు.





నగరాన్ని స్వచ్ఛ్ సర్వేక్షన్‌లో అత్యుత్తమంగా నిలపాలి

- స్వచ్ఛ్ సర్వేక్షన్‌లో ప్రజల భాగస్వామ్యం ముఖ్యం
- 5కె రన్‌లో కలెక్టర్ ఆమ్రపాలి

హన్మకొండ టౌన్, జనవరి 3, మనంన్యూస్‌: స్వచ్ఛ్ సర్వేక్షన్‌లో వరంగల్ మహానగరాన్ని దేశంలోనే అత్యుత్తమ పారిశుద్ధ్య, ప్రజల భాగస్వామ్యంతో మహానగరంగా తీర్చిదిద్దుటకు జిల్లా కలెక్టర్ ఆమ్రపాలి పిలుపునిచ్చారు. బుధవారం వరంగల్ మహానగర పాలర సంస్థ ఆరోగ్య విభాగం, ఎన్‌ఎస్ఎస్ సంయుక్త ఆధ్వర్యంలో హన్మకొండ నిట్ కళాశాల నుండి పబ్లిక్‌గార్డెన్ వరకు నిర్వహించిన స్వచ్ఛ్ సర్వేక్షన్ 5కె రన్‌ను జిల్లా కలెక్టర్ ఆమ్రపాలి ముఖ్యఅతిథిగా పాల్గొని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వచ్ఛ్ సర్వేక్షన్-2018 ద్వారా కేంద్రప్రభుత్వం దేశంలోని 4041 పట్టణాలను పారిశుద్ధ్య, ప్రజల భాగస్వామ్యం అనే అంశంపై స్వచ్ఛ్ సర్వేక్షన్ పోటీలలో నగర ప్రజలు అందరూ భాగస్వాములై వీధులను శుభ్రంగా ఉంచుకుని సమస్యలు ఉన్న చోట తమ స్మార్ట్‌ఫోన్‌ల ద్వారా యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని ఫోటోలను కార్పొరేషన్ అధికారులకు అప్‌లోడ్ చేయడం ద్వారా 24గంటలలోనే పారిశుద్ధ్య కార్యక్రమాన్ని నిర్వహించి సమస్య పరిష్కారానికి దోహదపడుతుందని అన్నారు. స్వచ్ఛ్ సర్వేక్షన్ యాప్ డౌన్‌లోడ్ చేసుకుని సమస్యలను కార్పొరేషన్ వారికి తెలియజేసిన 24గంటలలోనే ఆ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటారని చెప్పారు. ఈ యాప్ డౌన్‌లోడ్ ద్వారా పారిశుద్ధ్య సంబంధిత సమస్య పరిష్కారంతోపాటు స్వచ్ఛ్ సర్వేక్షన్‌లో వరంగల్ కార్పొరేషన్ దేశంలోనే అత్యుత్తమ ర్యాంక్‌ను కైవసం చేసుకోవడానికి దోహదపడుతుందని తెలిపారు. 1969 టోల్‌ఫ్రీ నెంబర్ ద్వారా మన సిటీ స్వచ్ఛతను తెలియజేయవచ్చని చెప్పారు. నగరంలోని 432పాఠశాలలకు 250పాఠశాలల్లో విద్యార్థులతో స్వచ్ఛత కమిటీలను ఏర్పాటు చేశామన్నారు. రానున్న రెండురోజుల్లో స్వచ్ఛత కమిటీలు ఏర్పాటు చేసి శుభ్రతపై పారిశుద్ధ్యం గురించి వివిధ రకాల కార్యక్రమాల ద్వారా విద్యార్థినీ, విద్యార్థులకు ముఖ్యంగా పారిశుద్ధ్యంపై, మరుగుదొడ్ల నిర్వహణపై అవగాహన కల్పించాలని అన్నారు. నగరంలో ప్రతిరోజు తమ అవసరాలకు వచ్చే ప్రజల నిమిత్తం పబ్లిక్ టాయిలెట్స్ నిర్మించడం జరిగిందని, నగరంలోని ప్రతి పెట్రోల్‌బంక్‌లో మరుగుదొడ్లు ఉన్నాయని, బహిరంగ మలవిసర్జన లేకుండా ఈ మరుగుదొడ్లను వినియోగించుకుని సహకరించాలని కోరారు. వరంగల్ మహానగరాన్ని ఇప్పటికే బహిరంగ మలవిసర్జనరహిత నగరంగా ప్రకటించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మహా నగర పాలక సంస్థ పారిశుద్ధ్య సిబ్బంది, నగరంలోని వివిధ పాఠశాల, కళాశాలల విద్యార్థినీ, విద్యార్థులు నిట్ కళాశాల నుండి పబ్లిక్ గార్డెన్ వరకు జరిగిన 5కె రన్‌లో ఉత్తమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన వారికి బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో నగర అదనపు కమిషనర్ నాగేశ్వర్‌రావు, మున్సిపల్ ఆరోగ్య అధికారి రాజారెడ్డి, లక్ష్మారెడ్డి, లింగమూర్తి, వివిధ విభాగాల అధికారులు, సమాచార పౌరసంబంధాలశాఖ ఉపసంచాలకులు డి.ఎస్. జగన్, జిల్లా పర్యాటక శాఖ అధికారి శివాజీలు పాల్గొన్నారు.

రాజ్యాధికారం కోసం టీమాస్

గూడూరు,మనంన్యూస్: అణగారిన వర్గాల అభివృద్ధి, సామాజిక న్యాయంకై రాజ్యాధికారం కోసం పోరాటాలు చేయాని టీమాస్ జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు వెంకన్ననాయక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన రౌండ్‌టేబుల్ సమావేశంలోఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి నాలుగు సంవత్సరాలు కావస్తున్న కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. సామాజిక తెలంగాణ సమాగ్రాభివృద్ధికై టీమాస్ పోరాటాలు నిర్వహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కందిక సుమన్, మల్లయ్య, కుమ్మరి సంఘం నాయకులు పి.వెంకన్న, పూల్యానాయక్, అజ్మీర తేజ్యానాయక్, మల్లేషం, పుల్లయ్య, దాసు తదితరులు పాల్గొన్నారు.

మంగళారిపేట రైతులకు గోదావరి జలాలు

ఖానాపురం, జనవరి 3, మనం న్యూస్: గోదావరి జలాలను మూడు సంవత్సరాలలోనే మంగళారిపేట ఏజెన్సీలోని ఆయా తండాలలోని రైతాంగానికి అందచేస్తామని రాష్ట్ర సివిల్ చైర్మన్ పెద్ది సుదర్శ న్‌రెడ్డి, నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత పెద్ది సుదర్శ న్‌రెడ్డి రైతులకు హామీ ఇచ్చారు.

పల్లెల్లోని నెలకొన్న సమస్యలను పరిష్కరించి తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమన్నారు. మండలంలోని మంగళరి పేట లోని నాజితండాల్లో , యాపశెట్టి తండా, రేవతండా, మార్నా టగిబొడు తండా, బద్రుతండా, కొడ్తిమాడు తండ , గొల్లగూడెం తండా, మంగళారిపేట బుదరా వుపేట , మనుబోతులగడ్డ, బండమీదివామిడి తండా లలోని బుధవారం ఉదయం నుండి సాయంత్రం వరకు పల్లె ప్రగతి కార్యక్రమం నిర్వహించారు.

పల్లెల్లోని సమస్యలను గుర్తించి పరిష్కరించడమే లక్ష్యం

ప్రతీ పల్లెలోని సమస్యలను ప్రజలు అడగక ముందే ప్రజలకు వారికి ఉన్న సమస్యలను తీర్చడానికి పెద్ది ప్రతీ ఇంటింటికి తిరుగుతూ సమస్యలను అడిగి తెలుసుకుంటూ పల్లె ప్రగతి కార్యక్రమాన్ని నిర్వహించారు. మంగళారిపేట శివారు తండాలో మం చినీటి ఎద్దడి ఉందని పెద్ది దృష్టికి స్థానికులు తీసుకు రాగా సర్పంచ్ మంజుల పూల్యానాయక్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మంచినిటిని తండావాసు లకు అందించడంలో సర్పంచ్ విఫలమయ్యారని అ న్నారు. తక్షణమే కొర్తిమాట్ తండాలో మంచినీటి అవసరాలను తీర్చడానికి 5లక్షల రూపాయలు మంజూరు చేశారు.

ఆరునెలల్లో కృష్ణా జలాలను అందిస్తాం

మండలంలోని అన్ని గ్రామాలకు , తండాలకు మిషన్ భగీరథ ద్వారా 400 కిలోమీటర్ల నుండి స్వచ్ఛమైన నీటిని 6నెలల్లోపు ప్రతీ ఇంటికి ఉచితంగా నల్లా బిగించి ప్రతీ మనిషికి 100 లీటర్ల మంచినీటిని అందిస్తామని తెలిపారు. దీనితో మంచినీటి సమస్య పూర్తిగా పోతుందని తెలిపారు. నీళ్లకోసం కోట్లాటలు ఉండవన్నారు.

మూడు సంవత్సరాలలో గోదావరి జలాలను మంగళారిపేటకు అందిస్తాం

మండలంలోని మంగళారిపేట గ్రామాంతోపాటు ఆయా తండాలలో మూడు సంవత్సరాలలోపు రైతుల పంటలకు కాలువలద్వారా, పైపుల ద్వారా పాకల సరస్సుకు గోదావరి జలాలను అందిస్తామని బీడు భూములను సారవంతమైన పంటభూములుగా పండిస్తామన్నారు. 3సంవత్సరాల కంటే ముందు ఏపార్టి వారైనా , ఏనాయకుడైనా వారిని స్వాగతిసాతమన్నారు. చేప్పేది చేసి చూపించడమే టిఆర్ఎస్ లక్ష్యమని ఆచరించడం నాలక్ష్యమని తెలిపారు.

ఏజెన్సి గ్రామాలలో పట్టాలు ఇప్పిస్తా

ఏజేన్సీ గ్రామాలలో ఎక్కడా పట్టాలు లేవని ఇనామ్ భూములు, జాగిర్దార్ భూములు ముస్లిం నవాబుల పేరుతో పట్టాలు ఉన్నాయని ప్రభుత్వం , రై తుల పేరుమీద పట్టాలు లేవని ప్రభుత్వ పథకాలు అందడంలో కొంత ఆలస్యం అవుతుందని ఈసమ స్యకు పరిష్కార మార్గం ఏజెన్సి గ్రామాలలోని రైతుల భూముల మొత్తం ప్రభుత్వం నూతనంగా సర్వే చే యి ంచి ఆర్డిఓ ద్వారా, కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి త్వరలో పంపుతామని పరిష్కారం చూపుతామని తెలిపారు.

ముందస్తు పెట్టుబడి ఏజెన్సీ గ్రామాలకు వర్తిస్తుంది

తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎకరాకు 4వేల ముందస్తు పెట్టుబడి రైతుల ఖాతాలో జమజేయడం పట్టాలు ఉన్న రైతులతో పాటు ఏజెన్సీ రైతులకు కూడా కెసిఆర్ పెట్టుబడి అందేవిదంగా చూస్తుందన్నారు. వారికి కూడా 8వేల రూపాయలు ఇస్తుందన్నారు.

ప్రతీ తండాకు , గ్రామానికి సీసీ, బీటీ, కమ్యునిటీ హాళ్లు

మండలంలోని ప్రతీ గ్రామానికి, తండాకు సిసి, బిటి, కమ్యునిటీ హాళ్లను దశల వారిగా మంజూరు ఇస్తామని ప్రతి పల్లెలో , తండాల్లో మహిళలందరు మంగళహారతులతో, బతుకమ్మలు, బోనాలు, ఒగ్గు కళాబృందంతో అడుగడుగునా నిరాజానాలు పలుకుతూ బ్రహ్మరథం పట్టారు. ఈసందర్భంగా పెద్ది మాట్లాడుతూ ప్రతీ పేదవారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.

ప్రజలంతా ఆత్మగౌరవంగా, బతకాలి

మండలంలోని 9గ్రామాలలోని, ఆయా తండా లలోని ప్రజలందరు ఆత్మగౌరవంతో బతకాటలని పెద్ది సుదర్శణ్‌రెడ్డి తెలుపుతూ మరుగుదొడ్డి లేని ప్రతీ ఇంటికి మరుగుదొడ్డిని నిర్మించుకోవాలని మరుగు దొడ్డిని నిర్మించుకున్న మరుక్షణమే 12వేల రూపా యలు జమ అవుతుందన్నారు.

మండలాన్ని ఆదర్శ వంతంగా తీర్చిదిద్దాలని ఆయన తెలిపారు. ఈకార్య క్రమంలో టిఆర్ఎస్ మండల పార్టి అద్యక్షుడు వేము ల పల్లి ప్రకాశ్‌రావు, నాయకులు బత్తిని శ్రీనివాస్, ఎంపిటిసిలు బోడ పూలూనాయక్, దేవినేని జ్యోతి వేణుగోపాల్‌రావు, సర్పంచ్‌లు జాటోతు మంజుల పూల్యానాయక్, జెర్రిపోతుల వెంకటేశ్వర్లు, షేక్ సుబాన్‌బీమౌళానా, మండల బిసి సెల్ అద్యక్షుడు వా ల్లెపు శ్రీను,బాదావత్ బాలకిషన్, మేడిద మల్లయ్య, బాలునాయక్, రవి, గ్రామపార్టి అద్యక్షులు బోల్ల బిక్ష పతి, సుదాకర్, లచ్చయ్య, యాదగిరి, దూడయ్య, ఆర్యవైశ్య సంఘం డిప్యూటి కోఆర్డినేటర్ కర్నాటి వెంకటేశ్వర్లు, వీరితో పాటు తదితరులు ఉన్నారు.

వేరు శనగ ధర తగ్గిందని రైతుల ఆందోళన

పరిస్దితి ఉద్రిక్తం, పోలీసుల రంగప్రవేశం

కేసముద్రం,జనవరి 3,మనంన్యూస్: కేసముద్రం వ్యవసాయ మార్కెట్‌లో వేరుశనగ కాయకు ధర తగ్గిందని, ఇదెక్కడి న్యాయమని ఆగ్రహించిన అన్నదాతలు ఆందోళన చేయగా పరిస్దితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు రంగప్రవేశం చేసిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. వివరాలలోకి వెళితే...బుదవారం కేసముద్రం వ్యవసాయ మార్కెట్‌కు సుమారు 3వేల బస్తాల వేరుశనగకాయ విక్రయానికి రాగా ధర క్వింటాళుకు రూ.3200 నుండి రూ. 4200లు పలుకింది. దీంతో ధర తక్కువగా ఉందని వ్యాపారులు కావాలనే కొన్ని రాశులకు మాత్రమే దర ఎక్కువగా వేసి ఎక్కువ మొత్తానికి తక్కువ ధర చెల్లిస్తున్నారని , తమకు న్యాయం చేయాలని ఆందోళన చేయడంతో పరిస్దితి ఉద్రిక్తంగా మారింది.దీంతో పోలీసులు రంగప్రవేశం చేసి రైతులను శాంతింపజేశారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ మార్కెట్‌లో ఈ నామ్ విదానం నిలిపివేయాలని, ప్రత్యక్ష పద్దతిలోనే కొనుగోళ్లు చేపట్టాలని డిమాండ్ చేశారు. వెంటనే స్పందించిన మార్కెట్ అదికారులు,టిఆర్ఎస్ రాష్టనాయకులు బీరవెళ్లి భరత్‌కుమార్ రెడ్డి వ్యాపారులు, పాలక వర్గంతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్బంగా పలువురు వ్యాపారులు మాట్లాడుతూ తేమ ఎక్కువగా ఉన్న వేరుశనగకాయకు ధర తక్కువగా పడిందని, నాణ్యమైన సరుకుకు ధర మంచిగానే లభించినట్లు తెలిపారు. దీంతో భరత్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ వ్యాపారులు రైతులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని తెలుపారు. దీంతో రైతులు ధర ఎక్కువగా పలికిన వేరుశనగకాయను వ్యాపారులకు విక్రయించగా,కొంతమంది రైతులు తమ వేరుశనగకాయకు దర తక్కువగా పలికిందని విక్రయించలేదు.

ఫుట్ ఒవర్‌బ్రిడ్జిని నిర్మించాలి

మహబూబాబాద్ నెహ్రూసెంటర్, మనంన్యూస్: జిల్లా కేంద్రంలో రైల్వే ట్రాక్ పట్టణంను రెండుగా విభజిస్తుంది. దాని వల్లన ప్రజలు కొత్త బజారు నుండి పాత బజారుకు వెళ్ళేందుకు రైల్వే స్టేషన్ నుండి పోవాల్సిన పరిస్థితి ఏర్పండింది. రైళ్ళు రాకపోకల సమయంలో ప్రయాణికులు దిగటంతో పాదాచారులకు ఇబ్బందులు కలుగుతున్నాయి. స్టేషన్‌లో నుండి వెళ్తున్న క్రమంలో టీసీలు పట్టుకోవటంతో పాదాచారులకు ఇబ్బందులు తప్పటం లేదు. పాత బజారు నుండి కొత్త బజారుకు వెళ్ళేందుకు రైల్వే స్టేషన్‌పై నుండి ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మిస్తే పాదాచారుకు ఇబ్బందులు తొలుగుతాయి. సంబందిత అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ తీసుకుని సమస్యలను పరిష్కరించాలి

ఎస్సీవర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి

గూడూరు,మనంన్యూస్: ఎస్సీ వర్గీకరణ కోసం పార్లమెంట్ బిల్లు ప్రవేశ పెట్టాలని ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర నాయకులు పాశం సాంబయ్య, మండల అధ్యక్షులు కోటి ఉపేందర్‌మాదిగ అన్నారు. బుధవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కేసీఆర్ నాయకత్వంలో అఖిలపక్షాన్ని ఢిల్లీకి పంపించాలని అన్నారు. హైద్రాబాద్‌లో ఉపవాస దీక్ష చేస్తున్న మంద కృష్ణమాదిగను అరెస్టు చేయటం సరికాదని, ఆయనను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ కోసం ఉద్యమాలు చేపడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో బాషికాల యాకాంబ్రం, వెంకటేష్, వెంకన్న, శివ, కందిక కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలల జిల్లా కార్యదర్శిగా సునీత

కేసముద్రం,జనవరి 3,మనంన్యూస్: ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్ సంఘం జిల్లా మహిళా కార్యదర్శిగా కేసముద్రం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బి.సునీతను ఎన్నుకున్నట్లు బుధవారం తెలిపారు.ఈ సందర్బంగా సునీతను జూనియర్ కళాశాల లెక్చరర్ల సంఘం జిల్లా అద్యక్షులు ఉజ్వల్, అద్యాపకులు పుష్పగుచ్చం అందించడంతో పాటు సన్మానించారు.ఈ కార్యక్రమంలో అద్యాపకులు గిరి,రమేష్‌బాబు,కృషప్రసాద్,వీరన్న, బాలకృష్ణ, జ్యోతి, మధు, రాజు, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నేటి సమాజానికి సావిత్రిబాయిపూలే ఆదర్శం

మహబూబాబాద్ ఎడ్యుకేషన్/ నెహ్రూసెంటర్/రూరల్, మనం న్యూస్ : నేటి సమాజానికి సావిత్రిబాయిపూలే ఆదర్శమని ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్, జిల్లా జాయింట్ కలెక్టర్ దామోదర్‌రెడ్డిలు అన్నారు. బుధవారం స్థానిక గంగపుత్ర భవన్‌లో సావిత్రిబాయిపూలే 187వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ఎస్సీ, ఎస్టీ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంద శ్రీరాములు అధ్యక్షతన జరిగిన జిల్లాలోని ఉత్తమ మహిళా ఉపాధ్యాయుల సన్మాన కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ 18వ శాతాబ్దంలో బ్రిటీషు పాలకుల చేత విద్య కు దూరంగా ఉంటున్న నాటి సమాజంలో 1831 జనవరి 3న మహారాష్ట్రంలోని పూనే జన్మించిన సావిత్రి భాయిపూలే అతిచిన్నవయస్సులోనే జ్యోతిరావుపూలేను వివాహం చేసుకుని స్వయంగా భర్తచే విద్యనభ్యసించి 1948లో భారతదేశంలో మొదటి పాఠశాలను స్థాపించి నాటి బడుగు బలహీన వర్గాల ప్రజలకు విద్యయొక్క ప్రాముఖ్యతను తెలియజేసిందన్నారు. 1850లో రాత్రి బడిని స్థాపించి రైతులకు, కూలీలకు, వితంతులకు అక్షర జ్ఞానాన్ని నేర్పిన మహానీయురాలని కొనియాడారు. 100 సంవత్సరాల క్రితమే భవిష్యత్ తరాలను దృష్టిలో పెట్టుకుని స్త్రీలకు విద్య కోసం కృషి చేసిన మహోన్నత వ్యక్తిని పేర్కొన్నారు. అగ్రవర్ణాలకే పరిమితమైన విద్యను అణగారిన వర్గాల ప్రజలకు చైతన్యం కల్పించి మహిళల సాధికారత కోసం కృషి చేశారని తెలిపారు. సావిత్రి భాయిపూలే జన్మదినోత్సవం సందర్భంగా జిల్లాలోని 16 మండలాలకు చెందిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రభుత్వ మహిళా ఉత్తమ ఉపాధ్యాయురాళ్ళు 50 మందిని ఎంపిక చేసి ఎమ్మెల్యే శంకర్‌నాయక్, జేసీ దామోదర్ రెడ్డిల చేతుల మీదుగా ఘనంగా సన్మాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ బాధ్యులు లచ్చిరాంనాయక్, రజిత, సునీత, కిషన్ నాయక్, జేఏసీ చైర్మెన్ డోలి సత్యనారాయణ, మోహన్ లాల్, చాగంటి ప్రభాకర్, కౌన్సిలర్ గోగుల రాజు తదితరులు పాల్గొన్నారు.

సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో

తెలంగాణ గురుకుల పేరెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో సావిత్రిభాయి పూలే జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్య క్రమంలో మానుకోట ఎమ్మెల్యే శంకర్‌నాయక్ పాల్గొని మాట్లాడుతూ చదువుతోనే మహిళా అభివృద్ధి జరు గుతుందని అన్నారు. విద్యార్థినులు సావిత్రిభాయిపూలే జీవిత చరిత్రు ఆదర్శంగా తీసుకుని ఉన్నత విద్యను అభ్యసించాలని, తమవంతు బాధ్యతగా సమాజ శ్రేయస్సుకోసం పాటుపడాలని విద్యార్థులకు సూచించా



ఉపాధ్యాయురాళ్ళను సన్మానిస్తున్న ఎమ్మెల్యే, జేసీ

రు. ఆమె జీవిత చరిత్రను విద్యార్థినులు స్కిట్‌రూపంలో ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ అమృతయ్య, అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు కామ సంజీవరావు, తప్పెట్ల వీరన్న, మార్నేని వెంకన్న, రవీంద్రచారి తది తరులు పాల్గొన్నారు.

నలంద డిగ్రీ కళాశాలలో...

జిల్లా కేంద్రంలోని నలంద డిగ్రీ కళాశాలలో బుధవారం సావిత్రిభాయి పూలే జయంతిని పురస్క రించుకుని ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ డోలి సత్యనారాయణ మాట్లాడుతూ సావిత్రిభాయి జయంతిని మహిళా జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వై.కృష్ణప్రసాద్, అధ్యాపకులు శ్రీపాల్‌రెడ్డి, గోవర్ధన్, రమేష్, నాగేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో....

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన సావిత్రిభాయి పూలే జయంతి వేడుకలను నిర్వహించి ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. సమాజ శ్రేయస్సు కోసం కృషి చేసిన మహ నీయురాలని కొనియాడారు. స్త్రీవిద్యకు కృషి చేసిన ఆమెను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జి.పోషయ్య, బొడ్డుపల్లి ఉపేందర్, సాధుల శ్రీనివాస్, చుక్కల ఉదయ్ చందర్, రామకృష్ణ, యుగేందర్, సుధాకర్, శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజన సామాజిక చైతన్య వేదిక ఆధ్వర్యంలో....

సావిత్రిభాయి పూలే జయంతిని పురస్కరించుకుని గిరిజన గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో సామాజిక చైతన్య వేదిక వ్యవస్థాపకులుగుగులోత్ కిషన్ నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్డీఓ భాస్కర్‌రావు, సాంఘీకసంక్షేమ శాఖ రావూరి రాజు, మున్సిపల్ చైర్‌పర్సన్ ఉమా మురళీ నాయక్‌లు హాజరయ్యారు. మహిళల కోసం విద్య నందించిన గొప్పత్యాగశీలి, జీవితంలో అనేక కష్ట



మహిళా డిగ్రీ కళాశాల జయంతి వేడుకల్లో మాట్లాడుతున్న ఆర్డీఓ

నష్టాలను ఎదురుకుని సామాజిక విప్లవానికి పునాదులు వేసిన ఆదర్శస్త్రీమూర్తిఅని కొనియాడారు. ప్రతి ఒక్కరు ఆమె ఆశయసాధన కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్య క్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సీహెచ్ సత్య ప్రసాద్, రమేష్, నర్మద, నారాయణ, శంతన్‌రామరాజు, చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో......

సావిత్రిబాయిపూలే జన్మదినాన్ని జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రభుత్వం ప్రకటించాలని టీపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండల వనరుల కేంద్రంలో జయంతి వేడుకలను నిర్వహించి నివాళులర్పించారు. ఈ కార్య క్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్.గోవర్ధన్, మండల అధ్యక్షులు బలాష్టి రమేష్, సదానంతం, బాన్‌సింగ్, విద్యాసాగర్, తదితరులు పాల్గొన్నారు.

మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో...

సావిత్రిభాయి పూలే ఆ శయాలను కొనసాగించాలని మున్నూరుకాపు జిల్లా అధ్యక్షులు నీలం శ్రీనివాస్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని పూలే విగ్రహం వద్ద ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వెనుకబడిన కులాల అభివృద్ధి ఉన్నత విద్య ద్వారానే సాధ్యమని మహిళా కోసం మొదటి పాఠశాలను ఏర్పాటుచేసిన మహిళా అభ్యున్నతి కోసం పాటుపడిన ధీరవనిత అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మూలగుండ్ల వెంకన్న, మాజీ జడ్పీటీసీ జిన్నారెడ్డి వెంకటేశ్వర్లు, చంద గోపి, తుంపిళ్ళ శ్రీనివాస్, మద్దెల రమేష్, పిట్టల శ్రీకాంత్ మదన్‌గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

టీవీవీ ఆధ్వర్యంలో...

తెలంగాణ విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో సావిత్రిభాయిపూలే 187వ జయంతి వేడుకలను తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం టీవీవీ జిల్లా అధ్యక్షులు చుంచు శ్రీశైలం మాట్లాడుతూ దేశంలో దళిత బహుజనులపై రోజు రోజుకు దాడులు తీవ్రమవుతున్న నేపథ్యంలో పూలే అంబేద్కర్ విధానాల పట్ల చైతన్యం పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి ఎస్ విద్యాసాగర్, సత్యనారాయణ, ఉపేందర్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

చైతన్య జూనియర్ కళాశాలలో....

సావిత్రిభాయిపూలే ఆలోచనల విధానాన్ని, ఆశయాలను కొనసాగించాలని చైతన్య జూనియర్ కళాశాల కరస్పాండెంట్ అనుమాండ్ల వెంకట్‌రెడ్డి అన్నారు. బుధవారం కళాశాలలో జయంతి ఉత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుధాకర్‌రెడ్డి, రఘు, సతీష్, రాజు, రమేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

అమనగల్ ఉన్నత పాఠశాలలో...

అమనగల్ ఉన్నత పాఠశాలలో సావిత్రిభాయిపూలే జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కల్లెం వెంకట్‌రెడ్డి, వెంకన్న, రమేష్, యుగేందర్, అరుణ, హైమావతి, విద్యార్థులు పాల్గొన్నారు. టీమాస్ ఆధ్వర్యంలో బేతోలు గ్రామంలో సావిత్రిభాయి జయంతి సందర్భంగా ఆ మె చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్య క్రమంలో తోట బిక్షం, రాంమూర్తి, శ్రీను, వీరయ్య, ఖాదర్‌బాబు, వెంకన్న, సురేష్, నాగన్న తదితరులు పాల్గొన్నారు. మహబూబాబాద్ పట్టణ టీమాస్ కమిటీ ఆధ్వర్యంలో జయంతిని పురస్కరించుకుని ఎన్ఎన్ నగర్ కాలనీలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సూర్నపుసోమయ్య, సమ్మెట రాజమౌళి, ఉపేందర్, వెంకన్న, మల్లయ్య, నాగన్న, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఐద్వా మహిళా సంఘం ఆధ్వర్యంలో

జిల్లా కేంద్రంలోని గుండ్ల కుంట కాలనీలో సావిత్రిభాయిపూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గాడిపెల్లి ప్రమీళా, కందునూరి కవిత, చాగంటి భాగ్యమ్మ, బచ్చలి భద్రమ్మ, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో

సావిత్రిబాయిపూలే జయంతి వేడుకలను కోర్టు సెంటర్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు శంతన్ రామరాజు, గుండోజు దే వేంద్రాచారి, వెంకన్న, మల్లయ్య, ఉపేందర్, పిట్టల శ్రీకాంత్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

కేసముద్రం రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షుడిగా వెంకటేశ్వర్లు



వెంకటేశ్వర్లు



వోలం రమేష్



వోలం మురళి

కేసముద్రం, జనవరి 3, మనం న్యూస్ : కేసముద్రం రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షునిగా వల్లభ వెంకటేశ్వర్లు ఎన్నికయ్యారు.బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన రైస్ మిల్లర్ల సమావేశంలో అధ్యక్షునిగా వల్లభ వెంకటేశ్వర్లుతో పాటు ప్రధానకార్యదర్శిగా వోలం రమేష్, కోశాధికారిగా వోలం మురళిని ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు, రమేష్, మురళి మాట్లాడుతూ మండలంలో రైస్ మిల్లర్ల సమస్యల పరిష్కారం కోసం తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. తమ ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి వారు కృతజ్ఞతలు తెలిపారు.

టీఎస్ ఆర్‌సీ మేనేజర్‌కు వినతిపత్రం

కేసముద్రం, జనవరి 3, మనం న్యూస్ : కేసముద్రం నుండి నర్సంపేటకు వయా గూడూరు మీదుగా బస్సు సర్వీస్‌ను నడుపాలని కోరుతూ బీజేపీ మండల అధ్యక్షులు చిట్యాల వీరన్న ఆధ్వర్యంలో బుధవారం మహ బూబాబాద్ డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సంద ర్భంగా వీరన్న మాట్లాడుతూ పారిశ్రా మికంగా పేరు



మేనేజర్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

గాంచిన కేస ముద్రమునకు వివిధ ప్రాంతాలనుండి ప్రజలు రాక పోకలు సాగిస్తుంటారని, గూడూరు, కొత్తగూడ, ఖానాపురం మండలాల్లో బీముని పాదం, గుంజేడు ముసలమ్మ జాతర, పాకాల ప్రాంతా లకు కేసముద్రం నుండి వందలాది మంది ప్రజలు, భక్తులు వెళుతుంటారన్నారు. బస్సులు లేకపో వడంతో ప్రజలు ప్రైవేటు వాహనాలను ఆశ్రియిస్తున్నారని బస్సు సర్వీసు వేయాలని వీరన్న పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భూక్యబాల నాయక్, శేఖర్, మాలిక్, సంపత్, నరేష్, తదితరులున్నారు.

శనివారం మార్కెట్ వద్దంటూ కార్యదర్శికి వినతిపత్రం

కేసముద్రం, జనవరి 3, మనం న్యూస్: కేసముద్రం వ్యవసాయ మార్కెట్ నందు శనివారం తాము కొనుగోళ్లు చేయ లేమని, తమ పరిస్థితిని అర్థం చేసుకుని గతంలో మాదిరిగానే శనివారం మార్కెట్‌కు సెలవు ప్రకటించాలని కోరుతూ కేసముద్రం చాంబ ర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు వోలం చంద్ర మోహన్, ప్రధానకార్యదర్శి చిదురాల వసంతరావు, కోశాధికారి బిజ్జాల వెంక టేశ్వర్లు ఆధ్వర్యంలో బుదవారం మార్కెట్ కార్యదర్శి అంజిత్‌రావుకు వినతిపత్రం అంద జేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ మీరు ప్రతి శనివారం మార్కెట్‌ను నడి పించాలని తీసుకున్న నిర్ణయాన్ని గౌరవి స్తామని, ప్రతి శనివారం మార్కెట్ ఉండడం వల్ల మిల్లుల వద్ద సరుకులు సర్దుకు నేందుకు, ఈ నామ్ విధానం వల్ల అకౌంట్స్ చూసుకునేందుకు సమయం సరిపోవడం లేదని, మార్కెట్ అధికారులు రైతులు, వ్యాపారులను రెండు కండ్ల వలే చూసు కో వాలని, తాము శనివారం మార్కెట్ లో ఖరీ దులు చేపట్టలేమని, తమ సమస్యను అర్థం చేసుకుని శనివారం మార్కెట్ నందు క్రయ విక్రయాలు నిలిపివేయాలని చంద్ర మో హన్, వసంతరావు, వెంకటేశ్వర్లు కోరారు.

రైస్ మిల్లర్ల ఆధ్వర్యంలో...

కేసముద్రం వ్యవసాయ మార్కెట్ నందు సోమవారం నుండి శుక్రవారం వరకు మాత్రమే క్రయవిక్రయాలు నిర్వహించాలని తాము శనివారం కొనుగోళ్లు చేయలేమని శని వారం మార్కెట్ బంద్ చేయాలని కోరుతూ రైస్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షులు వల్లభ వెంకటేశ్వర్లు, ప్రధానకార్యదర్శి వోలం రమేష్, కోశాధికారి వోలం మురళి ఆధ్వర్యం లో బుదవారం వినతిపత్రం అంద జేశారు. ఈ నామ్ విధానం వల్ల రైతులకు చెల్లింపులు ఇబ్బంది కలుగుతుందని, తమ సమస్యను అర్థం చేసుకోవాలని వారు కోరారు.

జయశంకర్

ఇటీవల మరణించిన వారిని పరామర్శించిన గండ్ర

చిట్యాల, జనవరి 3, మనం న్యూస్ : మండల కేంద్రంలోని పలువురి మృతిపట్ల బుధవారం వారి కుటుంబాలను పరామర్శించిన మాజీ చీఫ్‌విప్ గండ్రవెంకటరమణారెడ్డి. కసిరెడ్డి పురుషోత్తం రెడ్డి,చిదిరాల లక్ష్మీ, కొత్తూరి మోహన్‌రెడ్డి, మైదం మల్లయ్య,గుండా నర్సరాములు, యాంసాని వెంకటనర్సమ్మ, చెన్నమల్ల రమాదేవి, మెలుగూరి గురువయ్య, కుటుంబాలను పరామర్శించి ఓదార్చుతిస్తూ వారికి ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట కాంగ్రెస్ మండల అధ్యక్షులు గొర్రె సాగర్, పర్లపల్లి భద్రయ్య, కొక్కులసారంగం, పెరుమాండ్ల రవిందర్, పెరుమాండ్ల సమ్మయ్య, లాండె సాంబశివరావు, తౌటం సుదర్శన్, గుండా స్వామి, మాదాసు స్వామి, గుర్రం మహేందర్, పుట్టపాక మహేందర్, చాడ ఆనంద్‌రెడ్డి, దామెర రాజు, కట్టెకోల్ల రాజు, క్యాతం అనిల్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

రెండో రోజుకు చేరిన ఎమ్మార్పీఎస్ ఉపవాస దీక్షలు

ములుగు, జనవరి 3, మనం న్యూస్ : శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీల ఎబిసిడి వర్గీకరణ బిల్లును పార్లమెంట్ లో ప్రవేశపెట్టాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు ములుగు మండల కేంద్రంలో జరుగుతున్న ఉప వాస దీక్షలు బుధవారం నాటికి 2 వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షలకు సంఘీభావంగా తెలంగాణ ఏజెన్సీ గౌడ హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బూర లక్ష్మీనారాయణ గౌడ్, జిల్లా అధ్యక్షులు ముంజాల భిక్షపతి గౌడ్ పాల్గొని మాట్లాడారు. స్వాతంత్య్రం వచ్చి 70 సంవత్సరాలు గడుస్తున్నా తెలంగాణ రాష్ట్రంలో మాదిగలకు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందని, ప్రభుత్వాలు గొప్పలు చెప్పు కుంటూ రిజర్వేషన్ కల్పిస్తున్నామని, అన్ని రకాల సౌకర్యాలు కల్పి స్తున్నామని అంటున్నారే తప్పా ఏమి చేయడం లేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మాదిగలు లేని పోరాటం లేదు, మాదిగలు ముందు వరుస లో డబ్బు కొట్టి ముందు నడిచినది మాదిగలే అటువంటి మాదిగలకు రిజర్వేషన్ విషయంలో అన్యాయం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్ర మంలో క్షత్రిజ్ఞ గౌడ్, భాస్కర్ గౌడ్, రమేష్ గౌడ్, సారంగం గౌడ్, ఎమ్మార్పీఎస్ నాయకులు రత్నం మొగిళి మాదిగ, జన్ను రవి మాదిగ, కనకం దేవదాసు మాదిగ, జన్ను జగ్జీవన్ మాదిగ, పసుల శ్రీనివాస్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న గండ్ర జ్యోతి



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

గణపురం, జనవరి 2, మనంన్యూస్ : మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పులుసాని లక్ష్మీ నర్సింహ స్వామి ఆధ్వ ర్యంలో బుధవారం కాంగ్రె స్ పార్టీ పీసిసి ప్రధాన కార్యదర్శి గండ్ర జ్యోతి క్యాలెండర్ ఆవిష్కరించారు. అనంతరం విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు 24 గంటల కరెంటును ఇస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్నారేతప్ప రైతులకు కావల్సింది 24 గంటల కరెంటు కాదు రైతులకు కావాల్సింది రుణమాఫీ రైతుపండించిన పంటకు గిట్టుబాటుధర కల్పించాలని ఆమె డిమాండ్ చేశారు. గణపురం మండల కేంద్రంలో జన్‌కో విద్యుత్ కేంద్రాన్ని కాంగ్రెస్ హయాంలోనే పునాదిలేసి 500 మెగావాట్లు విద్యుత్ రెండవ దశ 600 మెగావాట్ల విద్యుత్‌ను కాంగ్రెస్ పార్టీ అందించడం జరిగిందని అన్నారు. ఇకనైన కాంగ్రెస్ పార్టీపై ఇష్టాను సారంగా మాటలు మాట్లాడడం మానుకోవాలి ఆమె అన్నారు. టీఆర్ఎస్ పార్టీకి రాబోవు రోజుల్లో ప్రజలే బుద్ధి చెప్పుతారని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గండ్ర యువజన నాయకులు పూర్ణచందార్‌రెడ్డి, మండల నాయకులు నారగాని దేవేందర్, గ్రామశాఖ అధ్యక్షులు దుర్గయ్య, మండల యూత్ అధ్యక్షులు రమేష్, పీఏసీఎస్ చైర్మన్ మలహల్‌రావు, ఆకుల శంకర్, సురేష్, రాజ్‌కుమార్, రవి తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ జిల్లాకు కలెక్టర్‌గా ఆకునూరి మురళినే కొనసాగించాలి

మహదేవ్‌పూర్, జనవరి 3, మనం న్యూస్ : జయశంకర్ జిల్లాకు కలెక్టర్‌గా ఆకునూరి మురళినే కొనసాగించాలని నేతకాని మహర్ హక్కుల పరిరక్షణ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు జవ్వాజి తిరుపతి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎస్సి, ఎస్టి, బిసి ,మైనారిటీ ప్రజల కోసం అహర్నిశలు కృషి చేస్తూ ఈ ప్రాంత ప్రజల మన్ననలు పొందిన గొప్ప వ్యక్తిత్వం కల్గిన కలెక్టర్ ఆకునూరి మురళి అని ఆయన తెలిపారు. బడుగు బలహీ న వర్గాల ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ, అన్ని వర్గాల ప్రజల వారికి వెన్నుదన్నుగా ఉంటున్నారనే నేపథ్యంలోనే ఆయనను బదిలీ చేశారని ఆయన ఆరోపించారు. ఇది ప్రభుత్వ కుట్రలో భాగమే అని అన్నారు. నిరంత రం ప్రజల్లో ఉంటూ ప్రజల సమస్యల పరిష్కారానికి తనదైన శైలిలో సమస్యలను పరిష్కార మార్గం చూపి, తన కంటూ ప్రత్యేక మార్క్ సంపాదించు కున్న గొప్ప మనసుకున్న యన ఈ ప్రాంతానికి కలెక్టర్‌గా సేవలందించడం ఈ ప్రాంత వాసుల అదృష్టం అని తెలిపారు.కలెక్టర్ గా తన ప్రాణాలను సైతం ఏ మాత్రం లెక్క చేయకుండా తన చుట్టూ ఏలాంటి భద్రత లేకుండా జిల్లాలో అత్యంత మారుమూల ప్రాంత గ్రామాల్లో, ప్రజల సమస్యలను స్వయంగా పరిశీలించి, ఆయా గిరిజన తండాల్లో, గ్రామాల్లో పల్లె నిద్ర చేసిన కలెక్టర్ మురళి ప్రజల పక్షపాతి అనిపించుకున్నారని పేర్కొ న్నారు. అధికారులపై మొదటిసారిగా ప్రజల్లో నమ్మ కం కల్గించిన ఆఫీసర్ కలెక్టర్ మురళి అని అన్నా రు. అవినీతి అధికారుల గుండెల్లో రైళ్ల పరి గెత్తించి, అధికారులు ప్రజల సమస్యలపై చిత్తశుద్ధి కల్గి ఉండి, సమస్యల పరిష్కారానికి అధి కారులు కృషి చేసేలా ఆయన ప్రత్యేక చొరవ తీసుకున్నారని అన్నారు. మేడారం జాతర అభివృద్ధి పనుల్లో పెద్ద ఎత్తున అవినీతి జరుగుతుండగా,గిరిజనుల పక్షపాతి అయి నాయకులను ప్రశ్నించి నందుకే ఆయనను బదిలీ చేశారని కలెక్టర్ గా పల్లె ప్రజల కష్టాలను తొలగించేందుకు పల్లెనిద్ర చేస్తే ఎమ్మెల్యేలకు, స్పీకర్ కుపేరు రాకుండా కలెక్టర్‌కే దక్కుతుందనే అక్కసుతో అందరూ ప్రజా ప్రతి నిధులు ఏకమై కలెక్టర్‌ను బదిలీ చేయించారని తెలిపారు. మేడిగడ్డ ప్రాజెక్ట్, మేడారం జాతర, సింగరేణి జెన్ కో లో జరిగే అవినీతి, అక్రమాల సజావుగా సాగించు కోవాలనే ఉద్దేశ్యంతో, అధికార పార్టీ జేబులు నింపు కోవడానికే ఈ బదిలీ చేయించారని పేర్కొన్నారు. ఏది ఏమైనా జయశంకర్ జిల్లా కు కలెక్టర్ గా ఆకునూరి మురళినే కొనసాగించే లా అన్ని కుల సంఘాలు, ప్రజా సంఘాలు, ఎస్సి, ఎస్టి ఉద్యోగ సంఘాలు ఏకమై కృషి చేయాలని ఆయన తెలిపా రు. అదేవిధంగా మారుమూల ప్రాంత ఎస్సి,ఎస్టి, బడుగు ,బలహీన వర్గాలు నివసించే నూతన జయశంకర్ జిల్లాకు ఇంచార్జి కలెక్టర్ కా కుండా, ఈ ప్రాంత వాసుల స్థితి గతులపై అనూహ్య అవగాహన కల్గి ఉన్న ఆకునూరి మురళినే కలెక్టర్‌గా కొన సాగించాలని డిమాండ్ చేస్తున్నట్లు పేర్కొన్నారు.

అఖిల పక్షాన్ని ఢిల్లీకి వెంటనే పంపాలి



దీక్షలో కూర్చున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

గోవింద రావుపేట, జనవరి 3, మనం న్యూస్ : మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ఎదుట మండల కమిటీ అధ్యక్షుడు కల్లెపెల్లి రమేష్ ఆధ్వర్యంలో మంద కృష్ణ మాదిగ అమరణ దీక్షకు మద్దతుగా రిలే నిరహార దీక్షలు చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా బుధవారం నాడు కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటి అధ్యక్షులు మడికంటి ఓదెలు దీక్షాదారులకు మాలలు వేసి సంఘీబావం తెలిపారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు మడిపెల్లి శ్యాం మాదిగ హాజరయ్యారు. తదానంతరం ఆయన మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం గద్దె నెక్కే ముందు మా ప్రభుత్వం అధికారం లోకి వస్తే వంద రోజులలో ఎస్సీ (ఎబిసి) వర్గీకరణ చేస్తామని అధికారంలోకి వచ్చి ఇచ్చిన హామిని మరిచిందని ఆయన అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నాటకాలు ఆడుతున్నాయని వెంటనే అఖిల పక్షాన్ని డిల్లీకి పంపా లని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ డివిజన్ నాయకులు నద్దునూరి మధు మాదిగ, అంబేద్కర్ యువజన సంఘం నాయకు లు జన్ను శ్యాం మాదిగ, నెమలి బాలకృష్ణ బొల్లం శివరాజు, బొల్లెల్లి మురళి, మామిడి అబ్బాస్, కోగల అజయ్, శ్రీనివాస్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ క్యాలెండర్ ఆవిష్కరణ

టేకుమట్ల, జనవరి 3, మనం న్యూస్ : మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన క్యాలెండర్ మండల అధ్యక్షుడు రెడ్డి మల్లారెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరిచడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైఎస్‌ఎమ్‌పిపి సట్ల కొంరయ్య, ఓబిసి జిల్లా అధ్యక్షులు సట్ల రవి, సర్పంచ్ తోడేటి రవిందర్ మండల నాయకులు బండెల నరేష్, బీంపెల్లి రామస్వామి, అంబాల పైడి, మ్యాకల తిరుపతి, మహేందర్, రాజవీర్, శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మణ్ ఎమ్‌డి అన్వర్, సంపత్, కోటగిరి సతీష్, యూత్ అధ్యక్షులు ఎమ్‌డి అక్రం, మ్యాకల వెంకటేష్, అశోక్, శ్రావణ్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

గట్టమ్మ వద్ద దుకాణాలకు వేలం

ములుగు రూరల్, జనవరి 3, మనం న్యూస్ : మండలంలోని జాకారం గ్రామ పంచాయతీ పరిధిలో గల గట్టమ్మ దేవాలయం వద్ద జరుగబోయే మేడారం జాతరకు వస్తున్న భక్తుల రద్దీ రిత్యా దుకాణాలు పెట్టుకొనుటకు జిల్లా పంచాయితి రాజ్ అధికారి ఆధ్వర్యంలో మంగళవారం టెండర్లు నిర్వహించారు. 2016 వేలం పాట కంటే ఈ సంవత్సరం రూ.1,75,000 రూపాయల ఆదాయం ఎక్కువ వచ్చిందని సర్పంచ్ చెబుతున్నాడు. కాగా టెండర్ల వివరాలు ఇలా ఉన్నాయి. కొబ్బరికాయల దుకాణానికి రూ. 9,55,000 రూపాయల పాట యాద శ్రీనివాస్ దక్కించుకున్నాడు. పసుపు కుంకుమకు రూ. 1,70,500 రూపాయలకు తోట రాజు దక్కించుకున్నారు. కూల్ డ్రింక్ షాపుకు రూ. 42,500, పాన్ షాప్ -1 కు రూ.20,500 లకు పిట్టల మధుసుధన్ దక్కించుకున్నారు. హోటల్ -2 కు రూ.28,000 గుండా సునిత దక్కించుకున్నారు. పాన్ షాప్-1 రూ. 9,500 రాసమల్ల శివాజీ, పాన్ షాప్ -2 రూ.10,500 యాద శ్రీనివాస్ దక్కించు కున్నారు. అమ్మవారి ప్రసాదం రూ. 53,000 శ్రీరాముల సతీష్ పాట పాడి దక్కించుకున్నారు. కొబ్బరి బొండాల షాపుకు రూ.7,700 రూపాయలు సింగారపు నాగరాజు, పండ్ల షాపుకు రూ.4,500 రూపాయలు సాయిదా పాషా, మొక్కజొన్న కంకులు రూ. 81,000 బయ్య సదయ్య, కాఫీ సెంటర్ కు రూ. 30,500 యాద సంతోష్, బెల్లం దుకాణం రూ. 6,700 యాద శ్రీనివాస్, పల్లిల్ల దుకాణం, రూ. 4,000 గుండా సునిత, బొమ్మల షాపుకు రూ.16,500 గండ్రత్ ప్రవీణ్ వేలంపాట పాడి దక్కించుకున్నారు. ఈ టెండర్లు ఫిబ్రవరి 4 వ తేదీ వరకు మాత్రమే అమలులో ఉంటాయని గ్రామ సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కలువల రవి, వార్డు మెంబర్లు మంచోజు బ్రహ్మచారి, బోటె, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ సాధనకై ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రెండో రోజు ఉపవాస దీక్ష

మహదేవ్‌పూర్, జన వరి 3, మనం న్యూస్: ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఇచ్చిన పిలుపు మేరకు మండల ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో మహదేవ్‌పూర్ మండల కేంద్రంలోని ఐబి విశ్రాంతి భవనం సమీపంలో మంగళవారం చేపట్టిన ఎస్సి వర్గీకరణ సాధనకై ఉపవాస దీక్ష లు బుధవారం రెండో రోజు కు చేరుకున్నాయి.ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ నాయకులు మాట్లాడుతూ దీక్ష ఈ నెల 5వ తారీఖు వరకు కొనసాగి స్తామని, ఎస్సి వర్గీకరణలో భాగంగా తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ ఢిల్లీకి అఖిల పక్షాన్ని తీసుకవెళ్లాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా ఢిల్లీలో జరుగుతున్న ప్రస్తుత పార్లమెంట్ సమావేశాలలో ఎస్సి వర్గీకరణ బిల్లు ప్రవేశ పెట్టె విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. ఉపవాస దీక్షలో ఎంఆర్‌పిఎస్ మండల లాధ్యక్షులు తూటిచర్ల దుర్గయ్య, ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు లింగాల రామయ్య, నల్లభాగ ధర్మయ్య, ఉమ్మడి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి కొయ్యల సత్యం, ఎంఆర్‌పిఎస్ నాయకులు అయిల్ల సమ్మయ్య తో పాటు ఎంఆర్‌పిఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

మంత్రి చందూలాల్ హామీతో విరమించిన దీక్షలు

గోవింద రావుపేట, జనవరి 3, మనం న్యూస్ : మండల కేంద్రంలో గ్రామాన్ని ప్రాతిపదికగా తీసుకుని నిరుపేదలకు డబుల్ బెడ్ రూం ఇళ్లను కేటాయించాలని అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 36 వ రోజుకు చేరుకున్నాయి. బుధవారం నాడు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి ఆజ్మీరా చందూలాల్ హామి మేరకు మునగాల వెంకన్న దీక్షాదారులకు నిమ్మరసం ఇచ్చి దీక్షలను విరమింపచేశారు. ఆయన మాట్లాడుతూ అర్హులైన అతిపేద వారికి డబుల్ బెడ్ రూం ఇళ్లను కేటాయించాలని స్థానిక తహసిల్దార్ ఆఫీసు ముందు గత ముప్పై ఆరు రోజుల నుండి నిరహార దీక్షలు చేస్తుంటే మా గొడలను అర్థం చేసుకున్న గిరిజన సంక్షేమ మంత్రి మీకు అండగా నేనున్నా టిఆర్ఎస్ ప్రభుత్వం ఉందని మీ సమస్యను పరిష్కరించి అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూం ఇళ్లకు లబ్ధిదారులుగా ఎంపిక చేస్తామని అదే విధంగా ఇళ్ల స్థలాలు లేని వారికి స్థలాలు ఇప్పిస్తామంటు హామి ఇచ్చారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు, అఖిల పక్షం నాయకులు, ఎమ్మార్పీఎస్ నాయకులు మంత్రి చందూలాల్ కు తమ కృతజ్ఞతలు తెలిపారు.

జయశంకర్

ఘనంగా సావిత్రి బాయిపూలే జయంతి

చిట్యాల, జనవరి 3, మనం న్యూస్ : మండల కేంద్ర ంలోని ప్రధాన కూడలివద్ద బుధవారం స్వేరోస్ గుర్రం తిరుపతి, మాదాసు విక్రమ్ ఆధ్వ ర్యంలో సావిత్రిబాయిపూలే 187 జయంతి వేడుక లను ఘనంగా జరుపుకున్నారు. కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎస్ఐ యాసిర్ అరాఫత్ హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సావిత్రిబాయిపూలే సాంఘీక దురాచారాలను ఎదురించిన ధీరోదాత్త, అని తెలిపారు. మహిళా విద్యను ప్రారంభించిన మహనీయులు సావిత్రి బాయిపూలే అని కొనాయాడారు.అనంతరం సావిత్రి బాయి, చిత్రపటానికి పూలమాలవేసి కేక్‌కట్ చేశారు. ఈకార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పుల్లూరి రమాదేవి సతీష్,హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు శివరాంభట్ల, ఉపాధ్యాయులు సుదాకర్ రమేష్, జూనియర్ మరియు డిగ్రీ కాళాశాల విద్యార్థినీ విద్యార్థులు, పత్రిక ప్రతినిధులు తదితరులున్నారు.

ములుగు రూరల్‌లో...

మండలంలోని మదనపల్లిలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో సావిత్రి భాయ్ పూలే జన్మదినాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ములుగు సబ్ రిజిస్ట్రార్ తస్లిమా మహ్మద్ మాట్లాడుతూ



ములుగులో మాట్లాడుతున్న సబ్ రిజిస్ట్రార్

అట్టడుగు వర్గం నుంచి అత్యున్నత ఆశయంతో దేశంలోనే మొదటి బాలికల పాఠశాల నెలకొల్పిన సావిత్రి భాయ్ పూలే జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని జీవితంలో ఎన్ని సవాల్ లు ఎదురైన ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని బాలికలకు దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు శానికొమ్ము రవిందర్ రెడ్డి, కోశాధికారి కొండి సాంబశివ, పింగిలి నాగరాజు, సుబ్బారెడ్డి, పాఠశాల అధ్యాపకులు నిర్మళ, శాంతి, రమణి, పార్వతి, మమత, తదితరులు పాల్గొన్నారు.

భూపాలపల్లిలో...

భూపాలపల్లి పట్టణంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ మరియు డిగ్రీ కళాశాలలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో ఘనంగా సావిత్రి



భూపాలపల్లిలో సావిత్రిబాయి చిత్రపటానికి పూల మాలవేస్తున్న ప్రిన్స్‌పాల్

బాయి పూలే జన్మదిన వేడుకలు జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్స్‌పాల్, ఎఐఎస్ఎఫ్ నాయకులు సావిత్రి బాయి పూలే చిత్ర పటానికి పూలమాల వేశారు.ఈ కార్యక్రమంలో బిసి సంఘం నాయకులు సత్యనారాయణ, ఉపాధ్యా యులు శ్రీదేవి, హేమలత, స్పందన ,అనిత, శ్రీనివాసులు, వాద్యార్థి సంఘం నాయకులు మట్టి సరేష్, ఉపాధ్యాయులు భగత్, ఎంజారి, రాజేందర్, విద్యార్థులు లక్ష్మీబాయి, సరిత, స్వప్న, సాయితేజశ్రీ, శిరీష, అనిత , శ్రవంతి, తదితరులు పాల్గొన్నారు.

మేడారం జాతరను జాతీయ పండుగగా గుర్తించాలి

ములుగు, జనవరి 3, మనం న్యూస్ : మేడారం జాతరను జాతీయ పండుగగా గుర్తించాలని ములుగు జిల్లా సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ముంజాల బిక్షపతి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన మహిళా సంఘ సమావేశంలో ఆయన మాట్లాడారు. మేడారం జాతరను జాతీయ పండుగగా గుర్తించాలని కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం వినతి పత్రం ఇచ్చారు కానీ ఎందుకు ములుగును మేడారం స మ్మక్క సారక్క వన దేవతల పేరు మీద జిల్లా చేయడం లేదన్నారు. ఎంపి సీతరాం నాయక్ ఏ ఒక్క రోజు కూడా ములుగు జిల్లా విషయంలో కేసిఆర్ కలువలేదన్నారు. ఈనెల 18 న మేడారంకు మంత్రులు వస్తే అడ్డుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అజ్మీరా రజిని, బిల్ల సరిత, ఎర్ర బెల్లి సరోజన, దిగిని సవిత, ఎలగీటి కమల, వరేందుల మానస, చంటి రజిత, కల్వల సంజీవ, స్వప్న, స్వరూప, తదితరులున్నారు.

మాజీ ప్రజా ప్రతినిధులకు ప్రభుత్వం పెన్షన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్

మహదేవ్‌పూర్, జనవరి 3, మనం న్యూస్ : మాజీ ప్రజా ప్రతినిధులకు ప్రభుత్వం పెన్షన్ సౌకర్యం కల్పించాలని మాజీ ఎంపిటీసి, కౌన్సిలర్స్, కో ఆప్షన్, జడ్పిటిసి యునైటెడ్ ఫోరం డిమాండ్ చేసింది.బుధవారం మహదేవ్‌పూర్ మండల కేంద్రంలోని ఐబి విశ్రాంతి భవనంలో అందె భాస్కరాచారి అధ్యక్షతన ఏర్పాటు చేసిన మాజీ ప్రజాప్రతినిధుల ప్రత్యేక సమావేశంలో పలువురు మాజీ ప్రజా ప్రతి నిధులు మాట్లాడుతూ గతంలో ప్రజా సేవలో గడిపిన మాజీ ప్రజా ప్రతినిధుల పరిస్థితి నేడు అత్యంత దయనీయంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.మాజీ ప్రజా ప్రతినిధులకు ప్రభుత్వం గౌరవ వేతనంగా నెలకు 12 వేల రూపాయలను పెన్షన్ రూపంలో అందించా లని, అదేవిధంగా మాజీ ప్రజా ప్రతినిధులకు హెల్త్ కార్డులు, రైతు, బస్సు ఉచిత పాస్‌లు, డబుల్ బెడ్ రూం ఇండ్లు,అర్హులైనా ప్రతి ఒక్క మాజీ ప్రజా ప్రతినిధులకు 5 ఎకరాల భూమిని ఇవ్వాలని ,10 లక్షల వరకు వడ్డి లేని రుణాలు అందించాలని డిమాండ్ చేశారు. అనంతరం మహదేవ్‌పూర్ ,పలిమెల మండల మాజీ ఎంపిటీసి, కౌన్సిలర్స్, కో ఆప్షన్, జడ్పిటీసి యునైటెడ్ ఫోరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. మహదేవ్‌పూర్ మండల యునైటెడ్ ఫోరం అధ్యక్షులుగా గుర్సింగ బాపు, కో కన్వీనర్‌లుగా కలికోట దేవేందర్,మేడ శ్రీనివాస్, రాజన్న లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో మహదేవ్‌పూర్ సర్పంచ్ కోట రాజబాబు,మాజీ జడ్పిటీసిలు చల్ల తిరుపతిరెడ్డి, రామారావ్, దేవేందర్, మల్లి సారయ్య, మాజీ ఎంపిపి జి.బాపు,మాజీ ఎంపిటీలు కాల్వ గట్టయ్య,జాడి గట్టయ్య, సిరిసెట్టి రాజయ్య, అంగజాల రమేష్ తదితరులున్నారు.

మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే సీతక్క



వెంకటాపూర్, జనవరి 3, మనం న్యూస్ : మండలంలోని అడవీరంగాపూర్ గ్రామానికి చెందిన ఆలయ అర్చకులు సముద్రాల రామ చంద్రాచార్యులు ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని బుధవారం రోజు ములుగు మాజీ ఎమ్మెల్యే సీతక్క పరామర్శించారు. వారి కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. ఆమె వెంట నాయకులు దొంతరబోయిన కుమార్, లోటోపేటలా రాములు, ఈగల రాజు, కట్కూరి స తీష్,వెంకన్న, బాలాజీ , రఘు, గుమ్మడి ఓదెలు, ఉట్నూరి సదానందం, నరసింగ రావు,వేముల బాబురావు, మేకల మహేందర్, అంగజాల వెంకటస్వామి, గుమ్మడి బాబురావు, కుంట్ల అశోక్, మంతెన రవి, గుగులోతు ప్రేమ్ సింగ్, సుధాకర్, నందం తదితరులు పాల్గొన్నారు.

ఏఈసి సెంటర్‌ను తనిఖీ చేసిన వరంగల్ డిప్యూటీ డైరెక్టర్ దేవ్ సింగ్

ములుగు, జనవరి 3, మనం న్యూస్ : సాక్షర భారత్ వరంగల్ డిప్యూటి డైరెక్టర్ దేవ్ సింగ్ ములుగు పట్టణంలోని ఏఈసి సెంటర్ ను బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం సెంటర్ లో ప్రభుత్వం నుండి



వచ్చిన వస్తువులు, పుస్తకాలను , రికార్డులను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ గ్రామస్థాయిలో విసిఓ లు సంపూర్ణ అక్షరాస్యతకు కృషి చేయాలని, ఏఈసి సెంటర్లు ఉదయం, సాయంత్రం ప్రతి రోజు టైం ప్రకారం తీయాలని సూచించారు. ఈ తనిఖీలో ఆయనతోపాటు సాక్షరభారత్ రిటైర్డ్ పిఓ కర న్ సింగ్, సూపర్ వైజర్ మూర్తి, ములుగు మండల కోఆర్డినేటర్ వి. పూలమ్మ, విలేజ్ కో ఆర్డినేటర్ చైతన్య బారతి ఉన్నారు.

పెరల్స్ ఖాతాదారులకు ఊరట

నెల్లికుదురు, జనవరి 3, మనం న్యూస్ : పెరల్స్ నుంచి రూ.2500 వరకు రావలసిన ఖాతాదారులందరు సెబి విడుదల చేసిన నిబందనల మేరకు ఈనెల 28లోపు డబ్యూడబ్యూడబ్యూ.సెబి కమిటి పిఎసిల్ రిఫండ్.కంమ్ సంబందిత వెబ్‌సైడ్‌లో దరఖాస్తు చేసుకోవాలని పిఏసిఎల్ ఇన్‌వెస్టర్ అసోషియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు కొత్త శ్రీనివాసరావు, పాసంగులపాటి వీరభద్రరావు ఖాతాదారులకు సూచించారు. మండలకేంద్రంలో బుధవారం వారు మాట్లాడుతూసెబి సూచనల ప్రకారం ఖాతాదారులకు రావలసిన పెట్టుబడి, సర్టిపికెట్ పై ఉన్న పేరు, ఖాతాదారుని ఆదార్‌నెంబర్, సెల్ నెంబర్, బ్యాంక్ ఎకౌంట్ పాస్‌బుక్ జిరాక్స్, 2500 లోపు ఖాతాదారులందరు త్వరగా మీ వివరాలను నమోదు చేసుకోవాలని,మీకు ఏదైనా సందేహాలు ఉన్నట్లయితే దగ్గరలో ఉన్న పిఏసిల్ ఇన్‌వెస్టర్ అసోసియేషన్ ప్రతినిధులను సంప్రదించ గలరని, నమోదు చేస్తున్న సందర్భంలో ఎటువంటి రుసుము చెల్లించవలసిన అవసరం లేదని గమనించగలరని మిగితా పిఏసిఎల్ ఖాతాదారులందరు కొంత వేచిఉండి సహకరించవలసిందిగా వారు కోరారు.

తల్లిదండ్రుల కలలు సాకారం చేయాలి: ఎస్.ఐ

కేసముద్రం, జనవరి 3, మనం న్యూస్ : విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యనభ్యసించి తల్లిదండ్రుల కలలు సాకారం చేయాలి కేసముద్రం ఎస్ఐ పోల్‌రెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. జిల్లా ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి ఆదేశాను సారము బుధవారం కల్వల గ్రామంలోని టిఎస్ మోడల్ స్కూల్ నందు పదవ తరగతి విద్యార్థులకు ప్రేరణ కార్యక్రమం పాఠశాల ప్రిన్సిపాల్ మస్లీద్దున్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రానున్న 10వ తరగతి వార్షిక ఫలితాలలో జిల్లా స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి బహు మతులు అందజేయనున్నట్లు తెలిపారు.తాను సైతం ప్రభుత్వ పాఠశాలల్లో చదివి ఈ స్థాయికి వచ్చానని, విద్యార్థులు తమ లక్ష్య సాధన కోసం నిరంతరం కృషి చేయాలని అన్నారు. ప్రిన్సిపాల్ మస్లీద్దున్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడకుండా ఇష్టపడి చదివినట్లయితే సుళువుగా లక్ష్యాన్ని సాధించవచ్చునని అన్నారు. 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేస్తున్నామని తెలిపారు.



విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతున్న ఎస్.ఐ. శ్రీనివాస్ రెడ్డి

పదిలో రాణించిన వారికి బహుమతులు

కురవి, మనం న్యూస్ :పదోతరగతిలో మంచి మార్కు లతో రాణించిన విద్యార్థు లకు మహబూబాబాద్ జిల్లా ఎస్పీ కోటి రెడ్డి చే బహుమతులు ఇ వ్వనున్నట్లు కుర వి ఎస్సై నాగభూ



విద్యార్థులతో మాట్లాడుతున్న ఎస్సై నాగభూషణం

షణం తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని జడ్పీఎస్ఎస్ పాఠశాలలోని పదో తరగతి విద్యార్థులకు పరీక్షలంటే భయపడకుండా పట్టుదలతో చదివి ఉత్తీర్ణులు కావాలని తెలిపారు. అదే విధంగా మండలంలోని కాంపెల్లి జడ్పీఎస్ఎస్ పాఠశాలలో సీరోలు ఎస్సై రమేష్‌బాబు పదో తరగతి విద్యార్థులు పరీక్షలపై పలు సహాలు సూచనలు ఇచ్చారు. పరీక్షల సమయంలో విద్యార్థులు భయాందోళనకు గురికావద్దని సూచించారు. విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదవి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, అలాగే మండలంలో టాపర్‌గా నిలిచిన విద్యార్థులకు పోలీస్‌ల ఆధ్వర్యంలో, జిల్లా టాపర్‌గా నిలిచిన వారికి జిల్లా ఎస్పీ గారి ఆధ్వర్యంలో బహుమతులను అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. ఆడపిల్లలకు ఎలాంటి ఇబ్బందులు జరిగితే వెంటనే తమకు

స్వచ్ఛంద సేవా కార్యక్రమాలను నిర్వహించేందుకు కృషి

మహబూబాబాద్ అగ్రికల్చర్ మనం న్యూస్: మానుకోట గోకుల యువసేన అసోసియేషన్ 2018 నూతన సంవత్సర కాలెండర్ను (యం.జి వై.ఎ)జిల్లా అధ్యక్షుడు అడ్డగోడ నరేష్ యాదవ్ మరియు ఆ సంఘం సభ్యులు ఆవిష్కరించారు. అనంతరం విలేకరుల సమావేశంలో నరేష్ యాదవ్ మాట్లాడుతూ యం.జి.వై.ఎ ఏర్పాటు చేసి 14 సంవత్సరములు పూర్తియిందని , ఈ సంస్థ ప్రారంభించినప్పటి నుండి అనేక స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేపట్టిందని, యం.జి.వై.ఎ గాంధి పార్కులో ఏర్పాటు చేసిన బహిరంగాసభలో సిని హిరో డాక్టర్ శ్రీహరిశాంతిని మరియు ఎడ్ల శ్రీరాం యాదవ్ను సన్మానించినము, గాంధి జయంతిని పురస్కరించుకోని ఏరియా ఆసుపత్రిలో పండ్లు,



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న అడ్డగోడ నరేష్ యాదవ్

పాలు, బ్రెడ్ అన్నదానం రక్తదానం పేద విద్యార్థులకు చదువుకోసం ఆర్థిక సహాయం మూడ నమ్మకాలపై చైతన్య సదస్సులు తెలంగాణ ఉద్యమాలలోజోలు డప్పులతో పాదయాత్రలు నిరాహార దీక్షలు చేయడం జరిగినది. అదే విధంగా అనేక సేవా కార్యక్రమాలు చేసి సంస్థను పటిష్టం చేసి ప్రజలోకి తీసుకెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు గుండు శ్రీనివాస్, సమైక్య కాలెజి కరస్పాండెంట్ కల్పాన నరేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి ఎడ్ల వేణుమాదవ్, కముట రమేష్, దేశబోయిన ఉపేందర్యాదవ్, వెంకట్ యాదవ్, వెంకటయ్యయాదవ్, ఎడ్ల రమేష్ యాదవ్, బోట్ల యాకయ్య, వెంకట్, అర్రం రమేష్ చందర్, మల్లేష్, రేఖ వర్మ యాదవ్, ప్రశాంత్, ఉమేష్, అశోక్, మలేష్, సుదాకర్, తదితరులు పాల్గొన్నారు.

పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలి



ప్రదర్శన నిర్వహిస్తున్న భవన నిర్మాణ కార్మికులు

గార్ల, జనవరి 3, మనం న్యూస్ : పెరిగిన ధరలకు అనుగుణంగా రేట్లు పెంచాలని సిఐటియు మండల కార్యదర్శి యం.గిరిప్రసాద్ డిమాండ్ చేశారు. బుధవారం భవన నిర్మాణ కార్మికుల సంఘం సిఐటియు ఆధ్వర్యంలో పెరిగిన ధరలకు అనుగుణంగా రేట్లు పెంచాలని కోరుతూ స్థానిక నేహ్రూసెంటర్ వద్ద ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడు రోజులుగా భవన నిర్మాణ కార్మికులు వారి వేతనాలు పెంచాలని సమ్మె చేస్తున్నారని వెంటనే భవన, యాజమానులు స్పందించి వారి వేతనాలను పెంచాలని కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల పట్ల ఉదాసినంగా వ్యవహరిస్తుదని, కార్మికుల కోసం ఏర్పాటు చేసిన సంక్షేమ బ్యాంకు ఉత్సవ క్షేత్రంగా మారిందని ఆరోపించారు. కార్మికులు ఎన్నో ఎండ్లుగా పెట్టుకున్న ధరఖాస్తులు అధికారుల నిర్లక్ష్యం వల్ల అలాగే మిగిలి ఉన్నాయని వారికి రావాల్సిన పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కార్మికులు నాగరాజు, ఉపేందర్, వెంకన్న, నగేష్, మల్లేష్, రాంబాబు, శంకర్ ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

మూడో రోజుకు చేరిన ఎమ్మార్పీఎస్ దీక్షలు

డోర్నకల్ ,మనం న్యూస్ : ఎస్సీ వర్గీకరణ కోసం ఉద్యమిస్తున్న మంద కృష్ణను అరెస్టు చేయటం ద్వారా బలహీన పర్చాలేరని ఎంఆర్పీఎస్ నాయకులు శ్రీనివాస్, వెంకటేశ్వర్లు అన్నారు. ఎస్సీ వర్గీకరణ కోసం రిలేనిరాహార దీక్షలు బుధవారం 3వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమకు సహకరించాల్సిన ఉప ముఖ్యమంత్రి కడియం తన అధికారం కోసం దళితులకు ద్రోహం చేస్తున్నారని అన్నారు. కేంద్రంలో అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో ఎస్సీ వర్గీకరణ చేస్తామని చెప్పిన బీజేపీ మాటను విస్మరించిందన్నారు. రాజ్యాంగ పరంగా ఎస్సీ వర్గీకరణకు సంబంధి శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో బిల్లు ప్రవేశపెట్టి వర్గీకరణకు మార్గం సుగుమం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, పుట్టల వెంకటేశ్వర్లు, చింతల గుట్టయ్య, గోపి, వెంకట్, నంగారి శ్రీను, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



దీక్ష చేస్తున్న ఎంఆర్పీఎస్ నాయకులు

వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్దే అధికారం

పెద్దవంగర, మనం న్యూస్ : వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ ఇంఛార్జీ జంగా రాఘవరెడ్డి అన్నారు. బుధవారం ఉప్పరగూడెం గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయం సమీపంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు దుంపల ఉప్పలయ్య ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారం కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని, కాంగ్రెస్ హయంలోనే పేదలకు న్యాయం జరిగిందన్నారు. తెరాస ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హమీలను నేరవేర్చడంలో పూర్తిగా విఫలం అయిందని విమర్శించారు. అనంతరం ఉప్పరగూడెం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ముస్కు ఉపేంద్ర (45) కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి కుమారస్వామి, ఎస్టీసెల్ మండల అధ్యక్షుడు ఇస్లావత్ రవినాయక్, రాహుల్ యువసేన మండల అధ్యక్షుడు సీతారాం నాయక్, సతీష్, శ్రీనివాస్గౌడ్, రంగు మురళిగౌడ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినులకు కరాటేలో శిక్షణ

కేసముద్రం, జనవరి 3, మనం న్యూస్ : ప్రభుత్వం ప్రారంభించిన కరాటే శిక్షణలో బాగంగా తమ పాఠశాలలోని 9,10వ తరగతి విద్యార్థునులకు కరాటేలో శిక్షణ కార్యక్రమం బుధవారం ప్రారంభించినట్లు కల్వల గ్రామంలోని టిఎస్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మస్తీద్దున్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినిల ఆత్మరక్షణ కోసం కరాటే శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందని,మూడు నెలల పాటు బాలికలకు శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

కేసముద్రం, జనవరి 3, మనం న్యూస్ : మండలంలోని ఇనుగుర్తి గ్రామ శివారు వీరారెడ్డి పల్లెకు చెందిన కాంగ్రెస్ నాయకుడు బానోత్ సోమ్లానాయక్ (63) మృతి చెందగా జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు గుగులోత్ సుచిత్ర, కార్యదర్శి వాంకుడోత్ సుభద్ర బుధవారం మృతదేహాన్ని సందర్శించి మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించడంతో పాటు మృతుని కుటుంబానికి తమ ప్రగాడ సానుబూతిని వ్యక్తం చేశారు.

అనిల్ను అభినందించిన టిఆర్ఎస్ నాయకులు

కురవి, జనవరి 3, మనం న్యూస్: జాతీయ స్థాయి ఫెలోషిప్(యుజిసి ఎన్ఈటి) సాధించిన నూకల అనిల్ను టిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు అభినందించారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో టిఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ గుగులోతు రవినాయక్ మాటాడుతూ ఉస్మానియా యూనివర్సిటిలో ఎం.ఏ.బిఈడి (తెలుగు)చదివి నెట్లో అత్యంత ప్రతిభ కనపరిచిన వారికి ఫెలోషిప్ ఇస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ కురవి మండల పార్టీ అధ్యక్షులు తోట లాలయ్య దొడ్డ గోవర్ధన్ రెడ్డి, మల్లేపాక మధు, మదూరి యాకయ్య, కాంతయ్య, అక్బర్, నరేష్, సర్పంచ్ జాటోత్ ఈశ్వరీ కొండయ్య, క్రిష్ణారెడ్డి, శ్రీనువాస్ తదితరులున్నారు.

ఆట క్యాలెండర్ను ఆవిష్కరించిన డీఇవో

కొత్తగూడ, మనం న్యూస్ : ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ క్యాలెండర్ను జిల్లా కేంద్రంలో బుధవారం డిఇవో సత్యప్రియ ఆవిష్కరించినట్లు ఆ సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సువర్ణపాక పాపారావు తెలిపారు. బుధవారం ఆయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు ఈ కార్యక్రమంలో ఆట జిల్లా అధ్యక్షుడు మూతి బద్రి, ప్రధాన కార్యదర్శి ధనసరి పాపయ్య, మండల అధ్యక్షుడు భూక్య రాకేష్, ఈసం విజయ్, ఈసం సురేందర్,బిజ్జ సుదర్శన్,గుంట సూర్యనారాయణ, తోలెం సంపత్, సంతోష్లు పాల్గొన్నట్లు ఆయన వివరించారు.

మహబూబాబాద్

సామాజిక న్యాయం కోసం పోరాడుదాం

కురవి, మనం న్యూస్ : సామాజిక న్యాయం కోసం పోరాడుదామని టీమాస్ మండల నాయకులు మాలోత్ కిషన్నాయక్ అన్నారు. బుధవారం మండలంలోని ఉప్పరిగూడెంలో టీమాస్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులందరికి డబుల్ బెడ్రూం ఇండ్లు ఇవ్వాలని, రేషన్దుకాణాల్లో 24 సరుకులను పంపిణి చేయాలని అన్నారు. నిరుద్యోగులకు భృతి నెలకు 5 వేలను ఇవ్వాలని, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల సబ్సిడీ రుణాలను తక్షణమే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. దళిత గిరిజనులపై జరుగుతున్న దాడులను అరికట్టటంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని అన్నారు. గ్రామాల్లో, తండాల్లో మంచినీటి సౌకర్యం, రోడ్డ సౌకర్యం కల్పించాలని ఆయన కోరారు. అనంతరం గ్రామ టీమాస్ కమిటీని ఎన్నుకున్నారు. కన్వీనర్గా చిత్తం రవి, చైర్మెన్గా కొప్పర రామన్న, నాగటి శ్రీను, రాంబాబు, వీరన్న, అయోధ్యయ్య, పాపయ్య ఎన్నికయ్యారు.

లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలి



పోస్టుకార్డులను చూపిస్తున్న ఆదివాసీలు

బయ్యారం, మనం న్యూస్ : లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామంలో ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో బుధవారం పోస్టుకార్డుల ఉద్యమం చేపట్టారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు వట్టం సాంబ శివరావు, ఈసం కృష్ణ, రాజేష్లు మాట్లాడుతూ లంబాడీలు భారత రాజ్యాంగానికి విరుద్ధంగా ఎలాంటి నోటీసులు లేకుండా ఎస్టీ జాబితాలోకి వచ్చి మేము ఎస్టీలమేనని చెప్పుకుంటూ ఆదివాసీల రిజర్వేషన్లు, ఉద్యోగ్, ఉపాధి, రాజకీయ రంగాల్లో అక్రమంగా దోచుకుంటున్నారని లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తక్షణమే తొలగించాలని డిమాండ్ చేశారు. కేసు నెంబర్ 5641/2011లో హైకోర్టు ఆంధ్రప్రదేశ్లో కేసు వేశామని, ఆ కేసు పెండింగ్లో ఉందన్నారు. ఈ కేసును త్వరితగతిన పరిష్కరించాలని కోరుతూ ఛీఫ్జస్టిస్ సుప్రీంకోర్టు ఆఫ్ ఇండియాకు పోస్టుకార్డు ద్వారా వినతులను పంపించారు. తెలగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ సమస్యను పరిష్కరించాల్సింది పోయి లంబాడీలకు వత్తాసు పలుకుతుందని, ఆదివాసీలను అంతం చేసేందుకు కుట్రలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎన్ నాగేశ్వర్రావు, పూనెం మంగయ్య, ఆదిరాజు, ఎర్రయ్య, వట్టం బోసు, ప్రకాశ్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలపై పోరాటాలు

మరిపెడ, మనం న్యూస్ : విద్యారంగంలో పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి భూక్య ప్రవీణ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఆర్అండ్బీ అతిథి గృహంలో జాతీయ సమావేశాల గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యాను నిర్లక్ష్యం చేస్తూ ప్రవేటు, కార్పోరేట్ విద్యకు వత్తాసు పలుకుతున్నారని అన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 40 నెలలు గడుస్తున్న నేటికి ప్రభుత్వ పాఠశాలలో ఖాళీలను భర్తీ చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీను, బానోత్ రవి, సుమన్నాయక్, భూక్య సుభాష్, నగేష్, శ్రీలత, జ్యోతి పాల్గొన్నారు.



వాల్పోస్టర్ను ఆవిష్కరిస్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

మహబూబాబాద్

మందకృష్ణను విడుదల చేయాలని ఎమ్మార్పీఎస్ నిరసన

నెల్లికుదురు, జనవరి 3, మనం న్యూస్ : మందకృష్ణ చేపట్టిన ఉపవాస దీక్షను భగ్నంచేసి అరెస్ట్ చేయడాన్ని నిరసిస్తూ ఎమ్మార్పీస్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. అనంతరం మందకృష్ణను వెంటనే విడుదల చేయా లని కోరుతూ తహసీల్దార్ వేణుగోపాల్‌కు వినతిపత్రం అందచేశారు.ఈ సందర్భంగా సమితి రాష్ట్ర నాయకులు గుండెపాక ఉప్పలయ్య మాట్లా డుతూ శాంతియుతంగా దీక్ష చేపట్టిన మందకృష్ణను అరెస్ట్ చేయడం దారుణమన్నారు. కార్యక్రమంలో సమితి మండల అధ్యక్షులు తూళ్ళ వెంకటేశ్వర్లు బిర్రు యాకయ్య, దర్శనం బిక్షం తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయురాలు లలితకు సన్మానం చేస్తున్న ఎమ్మెల్యే శంకర్ నాయక్



ఎమ్మెల్యే శంకర్ నాయక్‌చే సన్మానం పొందుతున్న ఉపాధ్యాయురాలు లలిత

కొత్తగూడ, మనం న్యూస్ : జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలిగా మండలంలోని లడాయిగడ్డ ప్రాథమికోన్నత పాఠశాలకు చెందిన బయోసైన్స్ ఉపాధ్యాయురాలు లలిత ఎంపికైనారు.ఈమేరకు బుధవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో జరిగిన సావిత్రి భాయి పూలే వేడుకల్లో డిఇవో సత్యప్రియ, ఎమ్మెల్యే శంకర్‌నాయక్ చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును స్వీకరించారు. ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎన్నికై అవార్డు తీసుకొన్న లలితను పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు అభినందించారు.

దళితులపై దాడులను ఖండించండి

మహబూబాబాద్ ఎడ్యుకేషన్, మనం న్యూస్ : మహారాష్ట్ర పూనెజిల్లా బీమాకోరేగావ్ అనే గ్రామంలో దళితులపై బీజేపీ, ఆర్ఎస్ఎస్, హిందూమతోన్మాదులు చేసిన దాడులను ఖండించాలని ఇనుగుర్తి సుధాకర్, దర్శనం రామకృష్ణ, పొన్నాల యుగేందర్, ఆంగోత్ చందులాల్, బానోత్ భాస్కర్‌నాయక్‌లు అన్నారు. దళితులపై దాడులను నిరసిస్తూ జిల్లా కేంద్రంలోని ఘధర్‌ధెరిస్సా సెంటర్‌లో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవ హాక్కులను కాలరాసే విధంగా విచక్షణ రహితంగా దాడులు చేస్తూ యువకుడి మృతికి కారణమయ్యారని, శాంతియుతంగా వెళ్ళిన దళితులపై దాడులు చేయటం హేయమైన చర్యఅని అన్నారు. ఈ కార్యక్రమంలో బోడ లక్ష్మణ్, అంబరీష, భూక్య వీరన్న, అరుణ్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

రైతు బాంధవుడు కేసీఆర్

డోర్నకల్, మనం న్యూస్ : అందరి దృష్టిలో అసాధ్యమనుకున్న 24గంటల విద్యుత్ సరఫర విషయంలో విజయవంతం చేసిన ఘనత కేసీఆర్‌కు మాత్రమే దక్కిందని మయండల ప్రజాపరిషత్ అధ్యక్షురాలు మేకపోతుల రమ్య అన్నారు. బుధవారం ఎంపీపీ చాంబర్‌లో మనంన్యూస్‌తో మాట్లాడారు. జనవరి 1వ తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా 24 గంటల విద్యుత్ సరఫరా చేయటం వల్లన రైతులకు భరోసా ఏర్పడిందని అన్నారు. రైతుల ముఖాల్లో ఆనందచాయలు కనిపిస్తున్నాయని, దీంతో కేసీఆర్ రైతుల బాంధవుడని మరోసారి రుజువైందన్నారు. వ్యవసాయ అభివృద్దికి చెప్పిన మాదిరిగానే కేసీఆర్ చేసిచూపించాడని అన్నారు. నాడు అపహస్యం చేసిన వారు నేడు తలదించుకుంటున్నారని ఎద్దేవచేశారు. ఇప్పటికైన తెరాస ప్రభుత్వం, సీఎం కేసీఆర్‌పై దుష్ప్రచారాలను మానుకుని బంగారు తెలంగాణలో బాగస్వాములు కావాలని కోరారు.

ఘనంగా సావిత్రిబాయి జయంతి వేడుకలు



కురవిలో ఉపాధ్యాయులు, అధికారులను సన్మానిస్తున్న దృశ్యం



కొత్తగూడలో బాలికల ఆశ్రమ పాఠశాలలో మాట్లాడుతున్న హెచ్ ఎం రేవతి



కేసముద్రంలో జ్యోతిబాయి పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయునులు

కురవి, మనం న్యూస్ : మండలంలోని నేరడ కేజీబీవీ పాఠశాలలో బుధవారం ఘనంగా సావిత్రిభాయిపూలే 187వ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల ఫోరం కన్వీనర్ సుశీలవసంత అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎంపీపీ బజ్జూరి ఉమా, ఎంపీడీఓ విజయలక్ష్మి పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ సమాజంలోని అసమానతలను రూపుమాపేందుకు విద్య ఒక్కటే మార్గమని మహిళలకు విద్య అవసరమని భావించి తొలి ఉపాధ్యాయురాలుగా విద్యను ప్రారంభించిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ శ్రీనివాస్, యూటీఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు బాలునాయక్, ఎస్‌కె. యాకుబ్, ప్రవీణ్‌కుమార్, స్వప్న, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

గార్లలో...

మనిషిని మనిషిగా చూడలేని మనువాదానికి మరణ శాసనం రాసిన మొట్టమొదటి మహిళా సావిత్రిబాయి పూలే అని తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్రకార్యదర్శి జంపాల విశ్వ అన్నారు. బుధవారం స్థానిక అమరవీరుల స్థూపంవద్ద బి.సి.సంక్షేమసంఘం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 187వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వ మాటాడుతూ మనువాదం ముసుగులో హిదూ మతోన్మాదం బహుజనులపై బలవంతంగా రుద్దబడుతుందని అన్నారు. సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బి.సి సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు గోళ్ళ శ్రీనివాస్, జాక్ జిల్లా కో చైర్మన్ గిన్నారపు మురళి, వజ్రం నాగేశ్వరావు, దికొండ రవి, వేశమల్ల రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

టిమాస్ ఆధ్వర్యంలో

కుల, మత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించి సంఘసంస్కర్తగా , ఉపాధ్యాయురాలుగా ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి కలుగుతుందని భావించి దైర్యంగా పాఠశాలను నిర్వహించిన ధిశాలి సావిత్రిబాయి పూలే అని టిమాస్ రాష్ట్ర నాయకులు వంగూరి రాములు అన్నారు. మండల పరిధిలోని పినిరెడ్డిగూడెంలో టిమాస్ ఆధ్వర్యంలో పూలే జయంతి వేడుకలను ఘనంగా జరిపారు. సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా అక్షరాస్యత దినోత్సవంగా నిర్వహించాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గోపాపురం సర్పంచ్ భూక్య బుజ్జి, టిమాస్ నాయకులు కందునూరి శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, చింత ఎల్లయ్య, ఎస్ఎఫ్ఐ నాయకులు సాయికుమార్, కొండయ్య, తదితరులున్నారు.

చిన్నగూడూరులో...

సావిత్రిభాయి పూలే 187వ జయంతి పురస్కరించుకొని జేఏసి,తెలంగాణ బీసి సంక్షేమ సంఘాల నాయకులు,కుల సంఘాల నాయకులు సావిత్రిభాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. బుధవారం స్థానిక మండల కేంద్రంలోని బొడ్రాయి సెంటర్‌లో సావిత్రిభాయి పూలే 187వ జయంతి వేడుకల్లో భాగంగా జేఏసి మండల నాయకులు గాడిపెల్లి అనిల్,పసునాది విజయ్‌లు సావిత్రిభాయిపూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘ నాయకులు కోల వీరయ్య, పద్మశాలి సంఘ నాయకులు, చిత్తారి సోమన్న, అనిల్, శ్రీను, రాములు తదితరులున్నారు.

జడ్పీ పాఠశాలలో...

భారతదేశంలోనే మొట్ట మొదటి మహిళా ఉపాద్యాయురాలుగా పని చెసిన సావిత్రిభాయి పూలే 187వ జయంతి పురస్కరించుకొని సావిత్రిభాయి పూలే చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. బుధవారం చిన్నగూడూరు గ్రామంలోని జెడ్‌పిపిఎస్ఎస్ పాఠశాలలో ఇంచార్జి ప్రధానోపాద్యాయులు విజయ్‌రాజ్ సావిత్రిభాయి పూలే వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిపిఎస్ఎస్ పాఠశాల ఉపాద్యాయులు ఉప్పలయ్య, జె.సంపత్, ఏ,తిరుమలయ్య, బి.శ్రీనివాస్ రెడ్డి, జగన్ మోహన్ చారి,ఏ వెంకటేశ్వర్లు, టి.పుష్పలీల,ప్రాధమికోన్నత పాఠశాల ఉపాద్యాయులు సువర్ణ, సునిత, జక్కి రాంబాబు, నాగేశ్వర్ రావు పాల్గొన్నారు.

నర్సింహులపేటలో...

భారతదేశ చరిత్రలో బడుగు, బలహీన వర్గాల తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిభాయి పూలే అని జ్యోతిరావు పూలే జాతీయ అవార్డు గ్రహిత నర్సింహులపేట ఎస్‌బిఐ బ్యాంకు మేనేజర్ దర్శనాల సునిత అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో సావిత్రిభాయి పూలే 187వ జయంతిని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో టిమాస్ ఫోరం కన్వీనర్ గునిగంటి మోహన్, బానోత్ సర్వన్, పసునూరి యాకయ్య, ఎస్‌సి సెల్ ఎల్లయ్య, సుధాకర్, మహేందర్, తదితరులు, పాల్గొన్నారు.

కొత్తగూడలో...

సావిత్రి భాయి పూలే 187 వ జయంతి వేడుకలను కొత్తగూడలో ఘనంగా నిర్వహించారు. స్థానిక గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హెచ్ ఎం రేవతి ఉపాధ్యాయ వృత్తిలో తొలి నాళ్ళలో ఆమె చేసిన సేవలను కొనియాడారు.అంతకు ముందు ఆమె చిత్రపటానికి పూల మాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయునులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కేసముద్రంలో...

జాతీయ ఉపాద్యాయ దినోత్సవం సందర్భంగా మొదటి బారతీయ మహిళా ఉపాద్యాయురాలు, రచయిత్రి సావిత్రిభాయి పూలే జయంతి వేడుకలను బుధవారం మండలంలోని వివిద పాఠశాలలకు చెందిన ఉపాద్యాయ, ఉపాధ్యాయనులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్బంగా మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో సావిత్రిభాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయినీలు అనిత, రజిత, శ్యామలత, రజితతో పాటు పలువురు ఉపాధ్యాయ, ఉపాధ్యాయినీలు పాల్గొన్నారు.

బ్రహ్మంగారి తండాలో...

మండలంలోని బ్రహ్మంగారి తండాలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల యందు పాఠశాల ప్రదానోపాద్యాయులు యన్.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్బంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు వేణుకుమార్, సుమన్‌ను విద్యార్థుల తల్లి దండ్రులు దుశ్శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోసల జవహర్‌లాల్, సిఆర్‌పి మురళి, బాలు, సుమన్, జ్యోతి, లక్ష్మి,రాజు తదితరులు పాల్గొన్నారు.


నెల్లికుదురులో...

దేశంలోనే మహిళా తొలి ఉపాధ్యాయురాలు సావిత్రీబాయి పూలే 187 జయంతి వేడుకలను బుధవారం స్తానిక జిజెసిలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అధ్యాపకులు, కళాశాల విద్యార్థులు కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. ప్రిన్సిపాల్ సదానందం మాట్లాడుతూ స్త్రీ విధ్యకు, చైతన్యానికి సావిత్రీబాయిపూలే చేసిన సేవ మరువలేనిదని ప్రతి ఒక్కరూ ఆమెను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు రమేష్, మణిప్రసాద్, బాబు, రమేష్, సతీష్, యాకన్న తదితరులు పాల్గొన్నారు.

దైనందిన, కాలమానిని ఆవిష్కరణ

నెల్లికుదురు, జనవరి 3, మనం న్యూస్ : పిఆర్టీయు టిఎస్2018దైనందిన,కాలయానిలను బుధవారం స్థానిక ఎమ్మార్సీ భవనంలో పీఆర్‌టియుటిఎస్ శ్రేణులు ఆవిష్కరించి విడుదల చేశారు.ఈ సందర్భంగా ఎంఇఓ రాము మాట్లాడుతూ దైనందినిలో ఉపాధ్యాయులకు కావలసిన సమాచారమంతా పొందు పరచడం అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పదిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి



కొత్తగూడ, మనం న్యూస్ : పదవ తరగతి ఫలితాలలో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఎటిడివో వెంకటేశ్వర్లు అన్నారు.బుధవారం ఆయన మండల కేంద్రంలోని బాలుర ఆశ్రమ పాఠశాలను తనిఖి చేశారు. ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలు సాధించేందుకు తీసుకొంటున్న ప్రత్యేక చర్యలను ప్రదానోపాధ్యాయుడు వాసం పాపాయ్యను అడిగి తెలుపు కొన్నారు. ఉపాధ్యాయులు ప్రత్యేక చొరవ తీసుకొని విద్యార్థులకు ప్రత్యేక తరగతలు తీసుకోవాలని కోరారు. ఉపాధ్యాయులు చేరాలు, బాల్య, .దనసరి పాపయ్య, డిప్యూటి వార్డెన్ నారాయణ పాల్గోన్నారు.

మనం క్యాలెండర్‌ను అవిష్కరించిన ఎమ్మెల్యే దొంతి

నిజాలు నిర్భయంగా రాయాలి : దొంతి మాధవరెడ్డి

నర్సంపేట, జనవరి 3 మనం న్యూస్ : రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా నిజాలు నిర్బయంగా రాసిన నాడే పత్రిక(మనం) ప్రజల మన్ననలను పొందుతుందని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. వరంగల్ రూరల్ జిల్లా నర్సంపేట పట్టణంలోని ఆర్ అండ్ బి అతిది గృహంలో బుదవారం ఉమ్మడి జిల్లా ఉన్న ఏకైక కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే మాధవరెడ్డి మనం పత్రిక రూపొందించిన 2018 క్యాలెండర్‌ను అవిష్కరించారు. ఈసందర్బంగా మాధవరెడ్డి మాట్లాడుతూ పత్రికలు ఎన్ని వచ్చిన ప్రజల మన్ననలను పొందలేని పత్రికలు ఉండలేవని, ఉన్నా అవి కొద్ది కాలమే ఉంటాయన్నారు. నిజాలను నిర్బయంగా రాస్తున్న మనం పత్రిక ప్రజల గుర్తింపును పొంది ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు రాస్తు వాటి పరిష్కారానికి మార్గం చూపించాలన్నారు. పత్రిక వెలువడుతున్న అనతికాలంలోనే ప్రజల మన్ననలను పొందడం మనం పత్రికకే పొంతమైందన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ జిల్లా స్టాపర్ మునిగె ప్రభాకర్, నర్సంపేట డివిజన్ ఇంచార్జీ పాలంచ సత్యనారాయణ, సుదాకర్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ పట్టణ అద్యక్షుడు పెండెంరామానంద్, కౌన్సీలర్ చింతల సాంబరెడ్డి, పుల్లూరి సంధ్యస్వామి,గంటా లక్ష్మారెడ్డి, నూనే పద్మ,బానోతు లక్ష్మన్‌నాయక్, తిరుపతిరెడ్డి, హింగె మురళీ, కోల చరణ్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.



మనం క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

సంచార జాతులకు రాష్ట్ర ప్రభుత్వం

అభయహస్తం ఇచ్చేనా?

- **మాధన్నపేట చెరువుకట్టపై మకాం**
- **బిక్షాటన హస్తజాతకంతో బతుకు**

నర్సంపేట, జనవరి 3 మనం న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సబ్బండజాతిని జాగృతం చేస్తానని చెప్పినప్పటికి కొన్ని సంచార జాతులకు ప్రభుత్వం అభయహస్తం ఇచ్చేనా... అంటూ పలు వురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏడాదిలో 9 నెలలు సంచార జీవనం సాగిస్తామని, 3 నెలలు వర్షాకాంలో ఇంటివద్ద ఉంటూ కలోగంజో తాగుతూ బతుకీడు స్తున్నామని పలువురు సంచార జాతుల పెద్దలు వ్యా ఖ్యానిస్తున్నారు. వరంగల్ రూరల్ జిల్లాలోని నర్సం పేట డివిజన్‌లోని మాధన్నపేట చెరువు సమీ పంలో ప్రతి ఏడాది ఈ సంచార జాతుల (బుడిగజంగాలు)కు చెం దిన 50 కుటుంబాలు మకా ం ఏర్పాటు చేసుకుం టున్నారు. ఇక్కడ నుండి ఈ బుడిగజంగాల పురుష లంతా జాతకం చెప్పుతామంటూ గ్రామాలలో తిరుగు తుండగా మహిళలు మాత్రం వారికి వచ్చిన చాపలను అల్లుతూ వారికి చేదోడువాదోడుగా ఉంటూ కుటుం బాలను పోషించు కుంటున్నట్లు బుడిగ జంగాలకు చెందిన గంగవ్వ, పద్మవ్వలు తెలిపారు. ఈతచెట్లను నుండి సేకరించిన ఈతాకుతో చాపలను అల్లుతున్నట్లు తెలిపారు. వారం రోజులు చాప అల్లి వంద రూపా యలకు అమ్ముతున్నట్లు తెలిపారు. కరీంనగర్ జిల్లాకు చెందిన ఈ బుడిగజంగాల వారు వారు చదువుకునే పిల్లలను, ఇంటిపెద్దలైన వృద్దుల దగ్గర ఉండి వారిని గ్రామీణ ప్రాంతాలలో అక్షరజ్ఞానం నేర్పిస్తామని, వారు చేతికందే వరక చదువులు చెప్పించి వారిని తిరిగి హస్తజాతకం చెప్పడంతో తర్పీదు ఇచ్చించి వారిని కూడా తమతోపాటు తీసుకురావడం జరుగుతుంద న్నారు. వారంతా పంచకట్టుతో పాటు, చంకలో నెమలి ఈకలు, జబ్బకు సంచి తగిలించుకుని ఉద యం 6 గంటలకే గ్రామాలలో పర్యటిస్తు జాతకం చెప్పుతామంటూ తిరుగుతారని, ఒకరోజు తిరిగితే జాతకం చెప్పించుకుంటే డబ్బులు లేకుంటే ఉట్టిచే తులతో ఇళ్లకు చేరుతున్నట్లు వారు తెలిపారు. బుడిగ జంగాలకు చెందిన పిల్లలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక



పాఠశాలలను, గురుకులాలను ఏర్పాటు చేయాలని, వారికి హస్తసాముద్రిక శాస్త్రంలో తర్పీదు ఇప్పించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఇంటివద్ద ఉన్న కుటుంబ పెద్దలకు రేషన్ బియ్యం సక్రంగా ఇవ్వడంలేదని, వేలిముద్రలు వేయాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడంతో వేలిముద్రలు వేయందే బియ్యం ఇవ్వడంలేదన్నారు. ఈ విషయంలో సంచార జాతుల పట్ల దయదలిచి వేలిముద్రలు లేకుండా బియ్యం ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ప్రతి నిత్యం బిక్షాటన చేస్తు జీవించే సంచారజాతులకు చెందిన బుడిగజంగాలకు రాష్ట్ర ప్రభుత్వం డబుల్ బెడ్‌రూమ్‌లతోపాటు, కుటీర పరిశ్రమలు ఏర్పాటు కోసం ఈతాకులను అందించాలని వారు కోరారు. దీంతో బిక్షాటన లేకుండా ఇంటివద్దనే ఉంటూ కుటుం బాలను పోషించుకోవడంతో పాటు, పిల్లల చదువులను కూడా చుసుకుంటామంటున్నారు. 20 నుండి 50 కుటుంబాలకు చెందిన వారంతా సంయుక్తంగా సంచా రం చేస్తున్నామని, ఒకచోట వారం రోజులు ఒక ప్రాంతంలో ఉంటూ వారు పొట్టపోషించుకోవడం జరుగుతుందంటున్నారు. ఏడాదిలో 9 నెలల పాటు అనేక ప్రాంతాలలో తిరుగుతుంటామని తెలిపారు. ఈ ఏడాది మేడారం జాతర వస్తున్న దృష్ట్యా ఇక్కడ నుండి తిరుగుతూ తిరుగుతూ మేడారం జాతర నాటికి గోపిందరావుపేట, పస్రా గ్రామాలకు చేరకుంటామని, మేడారంలో హస్తజాతకం చెపుకుంటూ నాలుగు రాళ్ల సంపాదించుకుని తిరిగి ఇంటికి చేరుకునే సరికి వానకాలం వస్తుందని వారు వివరించారు. తెలిపారు.



'మనం' క్యాలెండర్ ఆవిష్కరణ

- **ఆవిష్కరించిన మాజీ ఉపముఖ్యమంత్రి డాక్టర్ టి.రాజయ్య**
- **'మనం' పత్రిక భేష్ అంటూ కితాబు**

స్టేషన్ ఘన్‌పూర్, జనవరి 3, మనంన్యూస్: 'మ నం' తెలుగు దినపత్రిక 2018 క్యాలెండర్‌ను మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే డాక్టర్ తాటి కొండ రాజయ్య చేతుల మీదుగా 'మనం' పత్రిక సిబ్బంది బుధవారం ఆయన నివాసంలో ఆవిష్కరించా రు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య మాట్లాడుతూ 'మనం' దినపత్రిక బేష్ అంటూ కితాబి చ్చారు. ఎంతో అందంగా అనేక అంశాలతో క్యాలెండ ర్‌ను రూపొందించారని ప్రశంసించారు. 'మనం' తెలుగు దినపత్రిక యాజమాన్యం, సిబ్బందిని అభినందించారు. ఆనతికాలంలోనే ప్రజాధరణ పొందిన పత్రిక 'మనం' దినపత్రికగా ఆయ న పేర్కొన్నారు. కీలకమైనటువంటి వార్తసేకరణలో 'మ నం' సిబ్బంది అంకితభావంతో పనిచేస్తున్నారని కితాబిచ్చారు. రానున్న కాలంలో మరింత అభివృద్ధి దిశగా 'మనం' దిన పత్రిక ముందుకు సాగాలని వారు ఆకాంక్షించారు. ఇప్పటికే అనేక అంశాలను మిళితం చేస్తూ ప్రభావిత వార్తలను 'మనం' దినపత్రిక అంది స్తోందని అభినందించారు. సోషల్‌మీడియా విస్త ృతంగా చలామణిలో ఉందని, నేడు పత్రికలు సైతం విస్తారంగా పెరిగిపోయాయని, వీటన్నింటి పోటీలో 'మనం' దినప త్రిక ఆనతికాలంలోనే గుర్తింపు పొంది రాణించడం పత్రిక యాజమాన్యం, సిబ్బంది కృషికి నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో 'మనం' దినపత్రిక వరంగల్ జిల్లా బ్యూరో చీఫ్ ఎం.రజనీకాంత్, వరంగల్ ఎసిఎం మట్టెవాడ సురేందర్, హన్మకొండ ఆర్‌సి అంకేశ్వరపు కొమ్మాలు తదితరులు పాల్గొన్నారు.

